WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శుక్రవారం, 16 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 137
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేయాల్సిందే

అప్పడే సింధూజలాల గురించి ఆలోచిస్తాం
విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ,మే15(సాక్ష్యం): ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారత్‌కు అంతర్జాతీయ సమాజం నుంచి మంచి మద్దతు లభిస్తుందని భారత విదేశాంగమంత్రి ఎస్ జై శంకర్ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత, భారతదేశం సింధు మిగతా 2 లో..



## అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

ఆ భయంతోనే కులగణనకు మోడీ అంగీకారం
బిహార్ పర్యటనలో రాహుల్ విమర్శలు

పాట్నా,మే15(సాక్ష్యం): దేశంలో అణగారిన వర్గాల నుంచి వ్యతిరేకత ఎదురవుతుందనే భయంతోనే ప్రధాని మోదీ కులగణనకు అంగీకరించారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వెనుకబడిన వర్గాల తరపున పోరాడుతున్న మిగతా 2 లో..

# ఈ అధికారం మీకెవరు ఇచ్చారు?

## రాజ్యాంగంలో అలాంటి ప్రొవిజన్ ఉందా?

- రాష్ట్రపతి, గవర్నర్లను ఎలా ఆదేశిస్తారు
- తమిళనాడు గవర్నర్ కేసులో తీర్పుపై అభ్యంతరం
- సుప్రీం తీర్పుపై ప్రశ్నలు సంధించిన రాష్ట్రపతి
- రాజ్యాంగ ధర్మాసనం సమాధానంపై అన్న ఉత్కంఠ



న్యూఢిల్లీ,మే15(సాక్ష్యం): తమిళనాడు గవర్నర్ విషయంలో తీర్పుసందర్భంగా రాష్ట్రపతిని కూడా ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం తీరుపై రాష్ట్రపతి ముర్ము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో చెప్పాలని స్పష్టం చేశారు. ఈ మేరకు పలు ప్రశ్నలను సంధించారు. శాసనసభలో ఆమోదించిన బిల్లులను పరిశీలన పేరుతో గవర్నర్లు, రాష్ట్రపతి నెలల తరబడి జాప్యం మిగతా 2 లో..

## నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టండి

### కంచెగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్దరించండి

- యధాతథ స్థితి కొనసాగించకుంటే జైలుకెళ్లక తప్పదు
- భూములపై మరోమారు విచారించిన సుప్రీం
- విచారణ జూలై 18కి వాయిదా వేసిన ధర్మాసనం



న్యూఢిల్లీ,మే15(సాక్ష్యం): హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. పర్యావరణ అనుమతులు తీసుకున్నారా? లేదా? అనేది స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. లాంగ్ వీకెండ్ చూసి ఎందుకు చర్యలు మొదలు పెట్టారని ధర్మాసనం మరోసారి ప్రశ్నించింది. నష్టాన్ని పూడ్చేందుకు తీసుకునే చర్యలను స్పష్టంగా చెప్పాలంది. కేంద్ర సాధికార సంస్థ మిగతా 2 లో..

## యాదాద్రిని దర్శించుకున్న సుందరాంగులు

### పోచంపల్లిలోనూ ఇక్కత్ చీరలపై మక్కువ



యాదగిరిగుట్ట,మే15(సాక్ష్యం): మిస్‌వరల్డ్ పోటీ కోసం హైదరాబాద్ చేరుకున్న అందగత్తెలు వివిధ ప్రాంతాలను సందర్శిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ గెస్ట్‌హౌస్ నుంచి బ్యాటరీ వాహనాల్లో చేరుకున్న సుందరీమణులు అఖండ దీపారాధన మండపంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులు, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలయ ఏఈవో భాస్కర్ తదితరులు ఉన్నారు. అక్టోపస్, తెలంగాణ స్పెషల్ పోలీస్, ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది భద్రతను పర్యవేక్షించారు. టూరిజం విలేజ్‌గా గుర్తింపు తెచ్చుకున్న పోచంపల్లిని ఆఫ్రికా ఖండానికి చెందిన 25 దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించారు. వారికి స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఇక్కత్ చీరల ప్రత్యేకత, తయారీ విధానాన్ని విదేశీ అతిథులు పరిశీలించారు. పలువురు భామలు స్వయంగా చీరలను నేసి సంబరపడ్డారు.

## పాక్ అణ్వాయుధాల గుట్టు తేల్చాలి

- వాటి రక్షణపై అనుమానాలు ఉన్నాయి
- అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీస్వాధీనం చేసుకోవాలి
- పాక్ కుట్రలను తిప్పికొట్టిన భారత దళాలకు సెల్యూట్
- కాశ్మీర్ పర్యటనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ,మే15(సాక్ష్యం): బాధ్యతలేని, దుష్ట పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు ఉండడం ఎంత వరకు క్షేమం అని ప్రపంచ దేశాల్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. కాశ్మీర్‌లో పర్యటించిన సందర్భంగా శ్రీనగర్‌లోని బాదామి బాగ్ కంటోన్మెంట్‌లో గురువారం ఆయన మాట్లాడారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్ వద్ద న్యూక్లియర్ ఆయుధాలు ఉండడం ఎంత వరకు సమంజసం అని రాజ్‌నాథ్ అడిగారు. అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీ .. పాకిస్థాన్ అణ్వాయుధాలను తన ఆధీనంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మిగతా 3 లో..



# సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

### కాళేశ్వరం వద్ద సీఎం, మంత్రుల పుణ్యస్నానం

### సరస్వతీమాత విగ్రహాన్ని ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

కాళేశ్వరం,మే15(సాక్ష్యం): కాళేశ్వరం వద్ద సరస్వతీ పుష్కరాలు ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరస్వతీ పుష్కరస్నానం ఆచరించారు. గురువారం సాయంత్రం కాళేశ్వరం చేరుకున్న సిఎం రేవంత్.. సరస్వతీ పుష్కర ఘాట్ ను ప్రారంభించారు. అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి పుష్కరస్నానం ఆచరించారు. మిగతా 3 లో..

## 8వేల కోట్ల ఫీజు బకాయిలు..

- తక్షణమే చెల్లించి ఆదుకోండి
- సీఎం రేవంత్‌కు బండి సంజయ్ లేఖ



హైదరాబాద్,మే15(సాక్ష్యం): తక్షణమే ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రూ. 8వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేటు- కళాశాలలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడ్డాయి. కొన్ని కాలేజీలు ఫీజులు చెల్లించనిదే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని లేఖలో మిగతా 2 లో..

## వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్

- ముంబై, హైదరాబాద్‌లలో ఇడి సోదాలు
- భారీగా నగదు, ఆభరణాలు స్వాధీనం

హైదరాబాద్,మే15(సాక్ష్యం): హైదరాబాద్‌లో మరోసారి ఈడీ సోదాలు కలకలం సృష్టించాయి. ముంబయి వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్‌లో దర్యాప్తును ఈడీ ముమ్మరం చేసింది. ముంబయి వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్‌లో భాగంగా ఈడీ అధికారులు.. ముంబై, హైదరాబాద్‌తో పాటు 12 ప్రాంతాల్లో గురువారం సోదాలు నిర్వహించారు. ముంబైలో టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ- డైరెక్టర్‌గా పనిచేస్తున్న వైఎస్ రెడ్డి నివాసంలో ఈడీ అధికారులు తనిఖీలు చేసి.. భారీగా మిగతా 2 లో..

### స్వల్పంగా మెట్రో ఛార్జీల వడ్డన

### కనిష్ట ధర 12..గరిష్ట ధర 75కు పెంపు

### 17వ తేదీనుంచి అమల్లోకి వస్తున్నట్లు ప్రకటన

హైదరాబాద్,మే15(సాక్ష్యం): అటు ఎల్ బీ నగర్ నుంచి ఇటు మియాపూర్ వరకు.. అలాగే ఇటు నాగోలు నుంచి అటు రాయదుర్గం వరకు ప్రయాణించే ఈ మెట్రో రైలు నగరవాసులను అతి కొద్ది కాలంలోనే ఆకట్టు-కుంది. ప్రతి రోజు ఈ రైళ్లలో లక్షలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. నగరంలో భారీ వర్షం పడినప్పుడు.. ప్రయాణికులు ఈ మెట్రో రైళ్లను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే విశ్వ నగరం వేదికగా క్రికెట్ మ్యాచ్‌లు జరిగినప్పుడు.. మెట్రో ప్రత్యేక సర్వీసులను సైతం నడుపుతోంది. అయితే మెట్రో నష్టాల్లో నడుస్తున్న నేపథ్యంలో ఛార్జీల పెంపు ప్రతిపాదన గతంలోనే వచ్చింది. దీనిపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో నాడు ఛార్జీల పెంపు ప్రతిపాదనపై మెట్రో రైలు సంస్థ వెనకడుగు వేసింది. కానీ మెట్రో రైలు సేవల కారణంగా.. హైదరాబాద్ మెట్రో రైలు సంస్థకు భారీ నష్టం వాటిల్లుతోంది. దీంతో ఛార్జీల పెంపు అనివార్యమైందని తెలుస్తోంది. ఈ అంశంపై ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు- సమాచారం. మరోవైపు మిగతా 3 లో..

# ధరలవాత



మెట్రో రైలు ప్రయాణించే ప్రయాణికులకు ధరలవాత మొదలయ్యింది. ధరలను పెంచుతూ.. నిర్ణయం తీసుకున్నారు. మెట్రో రైలు ఛార్జీలు పెంచుతున్నట్లు- హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం ప్రకటించింది. ఇకపై మెట్రో రైలు టికెట్ ధర కనిష్టంగా రూ.12 కాగా.. గరిష్టంగా రూ.75గా పెరగనుంది. ప్రస్తుతం మెట్రో రైలులో టికెట్ కనిష్ట ధర రూ. 10.. గరిష్టంగా రూ.60గా ఉంది. ఈ పెంచిన ధరలు మే 17వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సులువుగా ప్రయాణికులను ఈ మెట్రో రైలు గమ్యస్థానాలకు చేరుస్తుంది.

# సంపాదకీయం

## శాంతి మంత్రాలకు చింతకాయలు రాలవు!

భారత్‌తో యుద్ధం గెలిచామని తమ సొంత ప్రజలను నమ్మించేందుకు పాక్ చేయని ప్రయత్నం లేదు. చివరకు విజయోత్సవాలను కూడా నిర్వహించుకుంది. ట్రంప్ కూడా తనవల్లనే యుద్ధం ఆగిందని ప్రచారం చేసుకుంటున్నారు. ప్రచార కండూతి ఇద్దరిలోనూ కనిపిస్తోంది. అయితే ఇందులో ఏది నిజమో భారత్‌ను చూస్తే తెలుస్తుంది. పాక్ ఎందుకు కాళ్లబేరానికి వచ్చిందో చెప్పాలి. ప్రపంచాన్ని బెదిరించి పబ్బం గడుపు కునే దుస్థితిలో ట్రంప్ ఉన్నారు. అడుక్కుతినే దుస్థితిలో పాక్ ఉంది. పాక్ ముందు నుంచి నిజాయితీ ఉన్ దేశంగా పేరు సంపాదించుకోలేదు.యుద్ధాన్ని తానే ఆపానని ఓ వైపు డొనాల్డ్ ట్రంప్ ప్రచారం చేసుకుం టుంటే...మరో వైపు పాకిస్తాన్ తామే యుద్ధంలో గెలిచామని ప్రచారం చేసుకుంటోంది. డొనాల్డ్ ట్రంప్, పాకిస్తాన్‌లు చేసుకుంటున్న ప్రచారంపై అమెరికాతో సహా ప్రపంచ దేశాలు నివ్వెరపోయి చూస్తున్నాయి. భారత్ దెబ్బకు దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయిన పాక్..నిజాయితీగా బతకాలన్న ఆలోచన చేయడం లేదు. ఇండియా పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం కాల్పులు మొదలైన మూడు రోజులకే ముగిసిన సంగతి తెలిసిందే. ఎందుకు ముగిసాయన్నది పాక్‌కు బాగా తెలుసు. భారత్ కొట్టిన దెబ్బకు పాక్ కూసాలు కదిలిపోయాయి. మిస్సైల్స్, డ్రోన్ల దాడి కారణంగా భారీ ఆస్తినష్టం సంభవించింది. ఒకరకంగా పాక్‌పై కోలుకోలేని దెబ్బ పడింది. యుద్ధం ఇలాగే కొనసాగితే దేశం సర్వ నాశనం అవుతుందని పాక్ భావించింది. వెంటనే కాళ్ల బేరానికి వచ్చింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సాయంతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీంతో కాల్పుల కొనసాగింపు ఆగిపోయింది. అయితే భారత్ మాత్రం ఆపరేషన్ సింధూర్ నిలిచి పోయిందని, ఎప్ఉడైనా కొనసాగుతుందని గట్టిగా హెచ్చరించింది. మోడీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం తరవాత దేశంతో పాటు, ప్రపంచానికి కూడా భారత్ సత్తా ఏమిటో మరోమారు తెలిసిపోయింది. ఇండియా దెబ్బకు తోకుముడిచిన కుక్కలా పాకిస్తాన్ బిక్కచచ్చిపోయింది. దాడులు, కాల్పుల విరమణ కోసం పరుగులు తీసింది. యుద్ధంలో పాకిస్తాన్ దారుణంగా దెబ్బతింది. ఇండియా డిప్లమేటిక్‌గా.. మిలటరీ పరంగా విజయం సాధించింది. ఇండియా ఎందుకు విజయం సాధించిందనే దానికి పటిష్టమైన నాయకత్వం, మిటిటరీ ఆధునీకరణ అని చెప్పక తప్పదు. గత కొన్ని వేల సంవత్సరాలుగా పరాయి పాలనలో మగ్గిన భారత్ స్వయం సమృద్ధి సాధించి, సైనికంగా బలోపేతం అయ్యింది. ఎదుటి వారు దాడిచేస్తే దెబ్బ కొట్టాల్సిందేనన్న లక్ష్యంతో పనిచేస్తోంది. చెంపకుచెంప కాదు...కాల్లు విరగ్గొడతామన్న ధైర్యాన్ని చూపిస్తోంది. ఈ విషయం పాకిస్తాన్‌కే బాగా తెలుసు. వరుసగా ఉగ్రదాడులతో భారత్‌ను దెబ్బకొట్టాలని చూసిన పాక్ ఇప్పుడు దెబ్బతింది. ఇక జీవితంలో మరువలేని అనుభవాన్ని సంపాదించింది. ఇకనుంచి ఉగ్రదాడులకు దాడులతోనే భారత్ సమాధానం చెబుతుందన్న విషయం ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఇకపోతే ఇప్పుడు అందరి చూపు.. పాకిస్తాన్ టెర్రరిస్టులను పెంచి పోషిస్తున్న విషయం వైపే ఉంది. టెర్రరిస్టులు చనిపోయినపుడు ఆర్మీ అధికారులు యూనిఫామ్‌లో అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంటే దానర్థం.. అక్కడి టెర్రరిస్టులకు.. ఆర్మీ వాళ్లకు తేడా లేదని. పాక్ చరిత్ర గురించి బాగా తెలిసిన వారు..ఈ రెంటికీ విడదీయరాని సంబంధం ఉందని గుర్తించారు. ఇండియాతో యుద్ధం చేసి ఓడిపోయిన ప్రతీసారి తామే గెలిచామని పాకిస్తాన్ జబ్బలు చరుచుకుంటోంది. అందుకే ఉగ్రవాదులకు ఊతమిచ్చే చర్యలను పక్కన పెట్టి పాకిస్తాన్ తన సొంత ఇంటిని శుభ్రం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక బంగ్లా యుద్ధంనాటి 1971తో పోల్చితే మన దేశం ఆర్థికంగా ఎన్నో రెట్లు బలపడింది. మన సైనిక శక్తి పాటవాలు కూడా అనేక రెట్లు పెరిగాయి. అందుకే డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులు చేసినప్పటికీ సమర్థంగా తిప్పి కొట్టాం. అలాగే ప్రతిదాడితో దాని పక్కటెముకలను విరగొట్టాం. మనవైపు చెప్పుకోదగిన నష్టం ఏమీ జరగలేదు. అంతర్జాతీయ సమీకరణాలు... 1971లో పాక్‌కు దన్నుగా అమెరికా, బ్రిటన్, చైనా వంటి దేశాలు నిలవగా... మన దేశానికి సమైక్య రష్యా మాత్రమే అండగా ఉండింది. ఇప్పుడు వాతావరణం మారింది. భారత్ శాస్త్ర సాంకేతికరంగంలో దూసుకు పోతోంది. భారతదేశం కూడా బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. దీంతో భారత్ నుంచి ముప్పు తప్పదని భావించిన చైనా మనతో శత్రుత్వం పెంచుకుంటోంది. చైనాకు సామంత దేశంగా ఉండటానికి భారత్ ఎప్పటికీ అంగీకరించదు. ఈ కారణంగా చైనా వ్యూహాత్మకం గా పాకిస్థాన్‌ను చేరదీస్తోంది. దాయాది దేశానికి వివిధ రూపాల్లో సహాయం చేస్తోంది. మొన్నటికి మొన్న కూడా సైనికి సాయం చేసి భంగపడింది. అందుకే అరుణాల్ విషయంలో పేచీలు పటెట్ఇ కెలక్కుంటోంది. ఇక అమెరికా కూడా చైనా ఎదుగుదలను నిరోధించే క్రమంలో దానితో సై అంటోంది. భవిష్యత్తులో చైనాతో తలపడాల్సి వస్తే భౌగోళికంగా పాక్ భూభాగం అమెరికాకు కావాలి. ఈ కారణంగా ఉగ్రవాదంపై తమది రాజీ లేని పోరు అంటూనే అమెరికా దొడ్డి దారిన పాకిస్థాన్‌కు సహాయం చేస్తోంది. ఈ నేపథ్యంలో సైనికపరంగా అత్యంత శక్తిమంతంగా ఉన్న రష్యా మాత్రమే ఎప్పటికైనా మనకు అంతో ఇంతో అండగా నిలవొచ్చు. పశ్చిమ దేశాలతో ఉన్న వైరం కారణంగా రష్యా కూడా చైనాకు పూర్తి వ్యతిరేకంగా వ్యవహరించే పరిస్థితి లేదు. ఈ కారణంగానే ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం చేయవద్దని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు భారత్ విజ్ఞప్తి చేసినా..డే వంద కోట్ల డాలర్ల సహాయం అందించడానికి అంగీకారం తెలిపింది. యుద్ధాలను భరించే స్థితిలో ప్రపంచ దేశాలు ఇప్పుడు లేవు. ఐదు దశాబ్దాల క్రితం పరిస్థితులు వేరు. అప్పుడు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కూడా లేవు. 1971 యుద్ధ సమయంలో అంతర్జాతీయ పరిణామాలు మన దేశ ప్రజలపై ప్రభావం చూపలేదు. ఇప్పుడు మన దేశం నుంచి ఎగుమతులు, దిగుమ తులు కూడా పెరిగాయి. ఇప్పుడంతా అభివృద్ధి, అర్థిక వృద్ధిపైనే అన్ని దేశాలు దృష్టి సారిస్తున్నాయి. పాక్ ఇందుకు భిన్నంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. ఇలా ఎంతకాలం చేసినా అది మనుగడ సాగించదని గుర్తిస్తే మంచింది. అలా అని పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పకుండా ఉండలేం. మన దేశంతో యుద్ధం చేసి నెగ్గలేని పాకిస్థాన్ ఉగ్రమూకలను పెంచి పోషించి మనపైకి ఉసిగొల్పుతోంది. తృతీయ ఆర్థిక శక్తిగా ఎదగాలను కుంటున్న భారత్‌కు ఈ యుద్ధం ప్రతిబంధకమే అవుతుంది. అలా అని చేతులు ముడుచుకొని కూర్చోలేని స్థితి. కశ్మీర్ అందాలను ఆస్వాదించడానికి వెళ్లిన పర్యాటకులను వారి భార్యల కళ్లెదుటే కాల్చి చంపిన ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం ద్వారా మన దేశాన్ని పాకిస్థానే యుద్ధ రంగంలోకి లాగింది. పాముకు పాలు పోసి పెంచితే అది ఏదో ఒకరోజు మనల్నే కాటేస్తుంది. పాకిస్థాన్‌కు కూడా ఈ పరిస్థితి ఎదురవుతోంది.

## వసాయి విరార్ మున్సిపల్ కార్పొరేషన్ స్కామ్

మొదటిపేజీ తరువాయి..

నగదును గుర్తించినట్లు సమాచారం. మొత్తం రూ.9 కోట్లకు పైగా నగదుతో పాటు రూ.23.25 కోట్లు విలువ చేసే బంగారం, వజ్రాలను ఈడీ అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా గురువారం ముంబయి, హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. రూ.9.04 కోట్ల నగదు, రూ.23.25 కోట్లు విలువ చేసే బంగారం, వజ్రాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ తెలిపింది. ముంబయిలోని మిరా భయాందర్ కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసింది. ప్రభుత్వ, ప్రైవేటు- స్థలాల్లో అక్రమ నిర్మాణాలకు 2009 నుంచి అనుమతులు ఇచ్చారు. ఈ కేసులో సీతారాం గుప్తా, అరుణ్ గుప్తా కీలక నిందితులుగా ఉన్నారు. నిందితులు అధికారులతో కలిసి ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టి ప్రజలకు విక్రయించినట్టు- దర్యాప్తులో తేలింది. ఇందులో భాగంగా వీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ డిప్యూటీ- డైరెక్టర్ వైఎస్ రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించింది. సోదాల్లో నిందితుల ఇళ్లలో నగదు, బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ తెలిపింది.

## సౌదీలో తెలంగాణ వాసి అనుమానాస్పద మృతి

సూర్యాపేట,మే15(సాక్ష్యం): సౌదీ అరేబియాలో కోదాడకు చెందిన వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. షేక్ తాజుద్దీన్ సౌదీలో పదేళ్లుగా కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 8న కాలిన గాయాలతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయాన్ని సౌదీ పోలీసులు ఆలస్యంగా తాజుద్దీన్ కుటు-ంబసభ్యులకు తెలియజేశారు. సౌదీలో కపిల్ అనే వ్యక్తితో తాజుద్దీన్‌కు కొద్ది రోజులుగా గొడవలున్నాయని, అతడే కాల్చి చంపి ఉంటాడని కుటు-ంబసభ్యులు ఆరోపిస్తున్నారు. మృతదేహాన్ని కోదాడకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సాయం చేయాలని కోరుతున్నారు.

# ఈ అధికారం మీకెవరు ఇచ్చారు?



మొదటిపేజీ తరువాయి..

విషయంలో తీర్పుసందర్భంగా రాష్ట్రపతిని కూడా ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం తీరుపై రాష్ట్రపతి ముర్ము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో చెప్పాలని స్పష్టం చేశారు. ఈ మేరకు పలు ప్రశ్నలను సంధించారు. శాసనసభలో ఆమోదించిన బిల్లులను పరిశీలన పేరుతో గవర్నర్లు, రాష్ట్రపతి నెలల తరబడి జాప్యం చేస్తుండటంపై ఇటీవల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న రాష్ట్రపతి, గవర్నర్లు గడువులోగా బిల్లులు ఆమోదించాల్సిదేనని ధర్మాసనం ఆదేశించింది. అయితే, తాజాగా అత్యున్నత న్యాయస్థానం నిర్ణయాన్ని భారత ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తీవ్రంగా ఖండించారు. ఈ ఆదేశాలు రాజ్యాంగం ప్రకారం ఎలా చెల్లుబాటు అవుతాయని సుప్రీంను ప్రశ్నిస్తూ 14 ప్రశ్నలను సంధించారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు రాష్ట్ర బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని తీర్పు వెలువరించింది. గడువులోగా ఆమోదించడమో, వెనక్కి తిప్పిపంపడమో ఏదొకటి చేయాలని స్పష్టం చేసింది. బిల్లులు ఆమోదించకపోతే ఎందుకనే కారణాలు కచ్చితంగా చెప్పాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా ఇలాగే చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని, రాజ్యాంగ అధికరణం 142 ప్రకారం గవర్నర్ల నిష్క్రియాపరత్వాన్ని న్యాయ సమీక్ష చేసేందుకు సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జేబి పార్దివాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం వెల్లడించింది. అయితే, సుప్రీం ఇలా కాలపరిమితి విధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేది లేనప్పుడు ఈ తీర్పు ఎలా ఇవ్వగలరని రాష్ట్రపతి ముర్ము అత్యున్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. జస్టిస్ జేబి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ ఇచ్చిన 415 పేజీల తీర్పును సమీక్షించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద రాష్ట్రపతికి ఉన్న అరుదైన అధికారాలను ఉపయోగించి 14 ప్రశ్నలపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. నూతన సీజేఐగా జస్టిస్ బి.ఆర్.గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రపతి ముర్ము ఈ తీర్పుపై స్పందించడం గమనార్హం. ఆర్టికల్ 200 కింద బిల్లును ప్రవేశపెట్టినప్పుడు గవర్నర్‌కు అందుబాటులో ఉన్న రాజ్యాంగ ఎంపికలు ఏమిటి? ఈ ఎంపికలను అమలు చేయడంలో గవర్నర్ మంత్రి మండలి సలహాకు కట్టుబడి ఉంటారా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ విచక్షణాధికారం వినియోగించడం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 200 కింద గవర్నర్ చర్యలను న్యాయపరంగా పరిశీలించడానికి ఆర్టికల్ 361 పై సంపూర్ణ నిషేధాన్ని విధిస్తారా? రాజ్యాంగం ప్రకారం కాలపరిమితి లేకపోయినప్పటికీ ఆర్టికల్ 200 కింద గవర్నర్లు తమ అధికారాలను వినియోగించు కునేటప్పుడు కోర్టులు గడువులు విధించవచ్చా, విధానాలను సూచించవచ్చా? ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందా? ఆర్టికల్ 201 ప్రకారం రాష్ట్రపతి విచక్షణాధికారం వినియోగించడానికి కోర్టులు కాలపరిమితిని, విధానపరమైన అవసరాలను నిర్ణయించగలవా?గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులపై నిర్ణయం తీసుకునేటప్పుడు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరాలా? ఒక చట్టం అధికారికంగా అమల్లోకి రాకముందు గవర్నర్, రాష్ట్రపతి ఆర్టికల్ 200, 201 ప్రకారం తీసుకునే నిర్ణయాలు న్యాయబద్ధమైనవేనా? ఆర్టికల్ 142 ద్వారా రాష్ట్రపతి లేదా గవర్నర్ వినియోగించే రాజ్యాంగ అధికారాలను న్యాయవ్యవస్థ సవరించగలదా లేదా అధిగమించగలదా?ఆర్టికల్ 200 కింద గవర్నర్ అనుమతి లేకుండా రాష్ట్ర చట్టం అమలులోకి వస్తుందా? సుప్రీంకోర్టులోని ఏదైనా బెంచ్ ముందుగా ఒక కేసుకు గణనీయమైన రాజ్యాంగ వివరణ అవసరమా అని నిర్ణయించి దానిని ఆర్టికల్ 145(3) ప్రకారం ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్‌కు నివేదించాలా? ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు రాజ్యాంగ లేదా చట్టబద్ధమైన నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు జారీ చేయడం సబబేనా? ఆర్టికల్ 131 కింద దావా వేయడం ద్వారా కాకుండా వేరే మార్గాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదాలను పరిష్కరించడానికి సుప్రీంకోర్టును రాజ్యాంగం అనుమతిస్తుందా? అంటూ ప్రశ్నలు సంధించారు.

కాగా, రాజ్యాంగం ప్రకారం కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలకు గల అధికారాల పరిమితిపై రాష్ట్రపతి ముర్ము సంధించిన ప్రశ్నలకు సర్వోన్నత న్యాయస్థానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు.. సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ముర్ము ప్రశ్నించినట్లు సమాచారం.

ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. రాజ్యాంగంలోని 143 ఆర్టికల్ కింద ఉన్న ప్రత్యేక అధికారాలను వినియోగించుకొని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్రపతి పలు ప్రశ్నలు సంధించినట్లు- ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ ప్రశ్నలపై న్యాయస్థానం తమ అభిప్రాయాలను తెలియజేయాలని అడిగినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై స్పందించేందుకు భారత ప్రధాన న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నరు ఆర్.ఎన్.రవి ఆమోదించకుండా తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. దీనికి సంబంధించి 415 పేజీల తీర్పు వెలువరించింది. వర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశిరచింది. బిల్లులను రాష్ట్ర ప్రభుత్వానికి వెనక్కి పంపిస్తున్నట్లయితే అందుకు గల కారణాలనూ జత చేయాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని, గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని స్పష్టంచేసింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం తేల్చి చెప్పింది.

## 8వేల కోట్ల ఫీజు బకాయిలు..

మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. ఈ మేరకు బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రభుత్వమే విస్మరించిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 8,000 కోట్ల ఫీజు బకాయిలు పేరుకుపోయాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. బండి సంజయ్ పేర్కొన్న వివరాల ప్రకారం, ఫీజు



రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అధ్యాపకులకు జీతాలు, సిబ్బందికి భత్యాలు, కాలేజీల నిర్వహణ ఖర్చులు కూడా భరించలేని స్థితిలో ఉన్నాయని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడటం ప్రారంభించాయని బండి సంజయ్ హెచ్చరించారు. విద్యార్థులకు ఫీజులు చెల్లించనిదే సర్టిఫికెట్లు- ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల మధ్య వాగ్వాదాలు తీవ్రమై పోలీస్ స్టేషన్ల దాకా కేసులు వెళ్తున్నాయని అన్నారు.

అసెంబ్లీ సాక్షిగా ఫీజు బకాయిలను వన్ టైం సెటిల్ మెంట్ చేయాలని ఒకసారి, మరోసారి 12 వాయిదాల్లో చెల్లిస్తామని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ మాటలను విస్మరించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఈ విద్యా సంవత్సరం నుండే బకాయిలను నిర్ణీత వ్యవధిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బండి సంజయ్ ప్రభుత్వానికి హితవు పలుకుతూ, విద్యార్థుల భవిష్యత్తును, కళాశాలల మనుగడను దృష్టిలో పెట్టు-కుని తక్షణమే బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యారంగంపై ప్రభుత్వం చూపుతున్న అలసత్వం లక్షలాది మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మానసిక క్షోభ కలిగిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

## నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టండి

మొదటిపేజీ తరువాయి..

దాఖలు చేసిన నివేదికపై కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది సమయం కోరారు. పర్యావరణానికి జరిగే నష్టాన్ని పూడ్చే చర్యలు చేపట్టకపోతే సీఎస్ సహా కార్యదర్శులు జైలుకు పోవాల్సి ఉంటుందని ధర్మాసనం ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా విజిల్ బ్లోయర్స్, విద్యార్థులపై కేసుల విషయాన్ని పలువురు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసులు కొట్టివేయాలని అప్లికేషన్ దాఖలు చేసినట్లు- తెలపగా.. ఈ పిటిషన్‌తో కలిపి విచారించడం కుదరదని సీజేఐ స్పష్టం చేశారు. కావాలనుకుంటే వేరే పిటిషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు. అనంతరం తదుపరి విచారణను



జులై 23కి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సర్వోన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. హెచ్‌సీయూలో 120 ఎకరాల్లో చెట్ల కూల్చివేత విధ్వంసంపై సుప్రీం కోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని మే 15 వరకు పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా కోర్టు విచారణ జరిపింది. హెచ్‌సీయూలో విధ్వంసానికి సంబంధించిన వివరాలన్నింటిని పరిశీలించడానికి ఏప్రిల్ 10న సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ- హెచ్‌సీయూ విధ్వంసాన్ని పరిశీలించింది. అక్కడి విద్యార్థి సంఘాల నాయకుల అభిప్రాయాలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రాజకీయ నాయకుల ఒపీనియన్స్ సైతం సేకరించింది. కాగా, అక్కడ జరిగింది విధ్వంసమే.. చెట్లు-, జంతువులకు తీవ్ర నష్టం వాటిల్లిందని నివేదికను ఏప్రిల్ 15న కమిటీ- సుప్రీం కోర్టుకు సమర్పించింది. అదే రోజు ప్రభుత్వం సైతం నివేదిక ఇవ్వాలని సుప్రీం కోర్టు కోరింది. ఇదే సమయంలో మే 15 వరకు మీరు హెచ్‌సీయూ అడవుల్లో కూల్చిన చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది. గతంలో విచారణ సమయంలోనూ తెలంగాణ ప్రభుత్వం సరైన నివేదిక ఇవ్వాలని.. అలా ఇవ్వకపోతే సీఎస్‌ను జైలుకు పంపాల్సి వస్తుందని హెచ్చరించిన విషయం విధితమే. చెట్లను నాటడానికి ఏ విధమైన పద్ధతులను అనుసరిస్తారో చెప్పాలంటూ సూచించింది. ఈ విషయంలో ప్రభుత్వం, సీఎస్‌ను ఎవరినీ కూడా ఉపేక్షించబోమని హెచ్చరించింది.

## ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేయాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

జల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నిర్ణయంపై మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేసే వరకూ ఈ ఒప్పందం నిలిపివేయబడుతుందన్నారు. ఈ క్రమంలో కశ్మీర్‌పై చర్చించాల్సిన ఒకే ఒక అంశం ఉందన్నారు. అది పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఖాళీ చేయడం. దీని గురించి చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని జైశంకర్ మరోసారి స్పష్టం చేశారు.కశ్మీర్ సమస్యపై ఎస్.జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో మూడో దేశం జోక్యం అవసరం లేదని, ఇది భారత్-పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక అంశమని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు కేంద్రమంత్రి చెప్పారు. పాకిస్థాన్ సైన్యాన్ని కాకుండా,ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నామని ముందే హెచ్చరించినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ, పాకిస్థాన్ ఈ సలహాను పట్టించుకోలేదన్నారు. భారతదేశంపై చేసిన దాడికి మా సైన్యం గట్టి ప్రతీకారం తీర్చుకుందన్నారు. శాటిలైట్ చిత్రాలు ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు జరిగిన భారీ నష్టాన్ని, భారతదేశానికి అతి తక్కువ నష్టాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని జైశంకర్ గుర్తు చేశారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత తీవ్రవాద రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థను నిషేధించాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ డిమాండ్ చేసింది. ఈ సంస్థకు వ్యతిరేకంగా ఆధారాలను సమర్పించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. జైశంకర్ ఈ విషయంపై మాట్లాడుతూ పహల్గామ్ దాడిలో దోషులకు కఠిన శిక్ష విధించాలని ఐక్యరాజ్య సమితి సభ్యులు స్పష్టం చేశారు. ఈ విషయంలో భారత్‌కు అంతర్జాతీయ మద్దతు లభిస్తోందన్నారు. భారత్ దాడి తర్వాత పాకిస్థాన్ కూడా చైనా డ్రోన్‌లను ఉపయోగించినట్లు- జైశంకర్ వ్యాఖ్యానించారు. ప్రపంచం ఈ దాడిని చూసిందని అన్నారు.

## అణగారిన వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత

మొదటిపేజీ తరువాయి..

ప్రతిపక్షానికి ప్రధాని భయపడ్డారని అన్నారు. బిహార్‌లోని దర్భంగాలో నిర్వహించిన సమావేశంలో మిథిలా యూనివర్సిటీ- విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కేవలం 5శాతం మంది ప్రజల ప్రయోజనాల కోసమే మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దళితులు, ఓబీసీలు, ఆదివాసీలకు ఈ ప్రభుత్వంలో స్థానం లేదని, కార్పొరేట్ వ్యక్తులకే మోదీ గవర్నమెంట్ వత్తాసు పలుకుతోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, ప్రైవేటు- కళాశాలలు, యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం కేటాయించిన నిధులను విడుదల చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా వీటిని సాకారం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.తాను ఇక్కడికి రాకుండా అడ్డుకునేందుకు స్థానిక నేతలు, అధికారులు ఎంతో ప్రయత్నించారని అన్నారు. అన్ని అడ్డంకుల్నీ అధిగమించి వచ్చానని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బిహార్ శాసనసభ ఎన్నికలు



జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుంచే ఎన్నికల వ్యూహాలను అమలు చేస్తోంది. అందులో భాగంగానే బిహార్‌లో యువతతో మమేకమయ్యేందుకు తలపెట్టిన 'శిక్షా న్యాయ్ సంవాద్' కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిథిలా యూనివర్సిటీ- ప్రాంగణంలో ఏర్పాటు-చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని అడ్డుకునేందుకు అధికారపార్టీ నాయకులు, అధికారులు ఎంతో ప్రయత్నించారు. యూనివర్సిటీ- గేటు- బయటే నా కారును నిలిపివేశారు. అయినా, నేను వెనకడుగు వేయలేదు. నడుచుకుంటూ సభా వేదిక మీదికి చేరుకున్నాను. బిహార్ ప్రభుత్వం నన్ను ఎందుకు ఆపలేకపోయిందో తెలుసా? మీ అందరి అభిమానమే నన్ను ముందుకు నడిపించింది. ఇదే శక్తి నరేంద్ర మోదీని గద్దె దించుతుంది. ప్రతిపక్షాల డిమాండ్ మేరకే కులగణను మోదీ అంగీకరించారు. ఈ విషయం దేశ ప్రజలందరికీ తెలుసని రాహుల్ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కాకుండా...అంబానీ, అదానీల కోసమే పని చేస్తోందని రాహుల్ విమర్శించారు.

# పాక్ అణ్వాయుధాల గుట్టు తేల్చాలి

మొదటిపేజీ తరువాయి..

"ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగిన దాడిలో.. కిరానా హిల్స్ సమీపంలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌ను భారతీయ వైమానిక దళాలు దాడి చేశాయి. అయితే ఆ ఎయిర్‌బేస్ వద్ద న్యూక్లియర్ వార్‌హెడ్స్‌ను పాకిస్థాన్ దాచిపెట్టినట్లు తెలుస్తోంది. దాడి జరగడం వల్ల ఆ న్యూక్లియర్ వార్‌హెడ్స్ నుంచి అణుధార్మికత రిలీజ్ అవుతున్నట్లు- ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో శ్రీనగర్ పర్యటనలో రక్షణ మంత్రి తన ప్రసంగంలో ఆ అంశాన్ని ప్రస్తావించారు. పెహల్గామ్ దాడి తర్వాత జమ్మూకశ్మీర్ ప్రజల్లో పాకిస్థాన్, ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తం అయ్యిందని, జమ్మూకశ్మీర్ ప్రజలకు సెల్యూట్ చేస్తున్నానని, శత్రువులను నాశనం చేసిన శక్తి ఇక్కడ ఉ



ందని, పాకిస్థానీ చౌకీలు, బంకర్లను ధ్వంసం చేసిన తీరుతో శత్రుదేశం షాక్‌కు గురైందన్నారు. కిష్టమైన పరిస్థితుల్లో ఇక్కడ మీతో ఉండడం గర్వంగా భావిస్తున్నానని, ఆపరేషన్ సింధూర్ సమయంలో మీరు చేసిన పని పట్ల దేశం గర్వంగా ఉందన్నారు. రక్షణ మంత్రి కన్నా ముందు తాను దేశ పౌరుడినని, ఓ మంత్రిగానే కాకుండా, ఓ పౌరుడిగా ధన్యవాదాలు చెబుతున్నట్లు రాజ్‌నాథ్ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో పర్యటిస్తున్న రాజ్‌నాథ్‌కు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది స్వాగతం పలికారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. ఉగ్ర శిబిరాలు ఎక్కడ ఉన్నా నాశనం చేస్తామని చెప్పారు. -టె-ర్రరిస్టులతో పోరాడి ప్రాణత్యాగాలు చేసిన జవాన్లకు శిరస్సు వంచి నివాళు లర్పిస్తున్నట్లు- పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ఒక పేరు మాత్రమే కాదని.. అదొక కమిట్‌మెంట్ అని పేర్కొన్నారు. భారత్‌పై ఉగ్రదాడి జరిగితే.. దానిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామన్నారు. మన దళాలు అద్భుతంగా పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా వారి మధ్య ఉన్నందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి మృతులకు ఆయన నివాళులర్పించారు. ఇక ఈ పర్యటనలో భాగంగా పాకిస్థాన్ షెల్లింగ్‌లో దెబ్బతిన్న ప్రాంతాలను ఆయన సందర్శించారు. ఇక మన దళాల సంసిద్ధతను ఆయన పర్యవేక్షించనున్నారు. దీనిలోభాగంగా చినార్ కోర్ ప్రధాన కార్యాలయాన్ని ఆయన సందర్శించి.. ఆర్మీ, వాయుసేన సిబ్బందితో మాట్లాడనున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ మంత్రి జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. అంతకుముందు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కూడా జమ్మూకశ్మీర్‌లోనే పర్యటించారు. ఆయన నేడు చినార్‌కోర్‌లోని డాగర్స్ డివిజన్‌లోని అన్ని ర్యాంకుల అధికారులతో సమావేశమయ్యారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సరిహద్దుల వద్ద నిర్భయంగా, అప్రమత్తంగా ఉన్నారని అభినందించారు.

# ధరలవాత

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ మెట్రో రైలు భారీ నష్టాలతో నడుస్తుందని ఇప్పటికే ఎల్ అండ్ టీ సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో మెట్రో ఛార్జీలు పెంపు అనివార్యమని స్పష్టం చేసింది. దీంతో మే 10వ తేదీ తర్వాత మెట్రో ఛార్జీలు పెంచుతామని ఇప్పటికే స్పష్టం చేసింది. అందులోభాగంగా మే 17వ తేదీ నుంచి ఈ ఛార్జీల పెంపు వర్తిస్తుందని ఆ సంస్థ వెల్లడించింది. ప్రభుత్వం అందిస్తున్న మహిళలు ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించిన మహాలక్ష్మి పథకం వల్ల మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో మెట్రో రైలు నష్టాల బాటలో నడిచేందుకు ఇది ఒక కారణమని ఎల్ అండ్ టీ- సంస్థ ఇప్పటికే అభిప్రాయపడిన సంగతి తెలిసిందే. అయినా మెట్రోలో ప్రయాణించందుకు నగర వాసులు ఆసక్తి చూపుతున్నారు.



# సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

ఆ తర్వాత సరస్వతీదేవి విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించారు.అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు- చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని, భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది కలిసే ఈ త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు జరగనుంది. బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో సరస్వతి నదికి పుష్కరాలు మొదల య్యాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకే బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కరకాలం ప్రారంభమవుతున్నా.. గురువారం సూర్యోదయం నుంచి పుష్కర స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం ఆలయ అర్చకులు వివరించారు. దీంతో గురువారం వేకువజామున 5.44 గంటలకు సరస్వతి ఘాట్ వద్ద శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. కాగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదులు కలిసి త్రివేణి సంగమంగా ప్రవహిస్తోంది. కాళేశ్వర క్షేత్రం వద్ద త్రివేణి సంగమ తీరంలో ఇవాళ్టి నుంచి ఈనెల 26వ తేదీ వరకు సుమారుగా 12 రోజుల పాటు- సరస్వతీ నది పుష్కరాలు జరుగునున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాళేశ్వరం యాప్, వెబ్ పోర్టల్‌ను ప్రారంభించి, భక్తులు సాంకేతికంగా పొందే సేవలను సైతం అందులో పొందుపరిచారు. సదరు పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సుమారు 50 వేలకు పైగా భక్తులు వచ్చి పుష్కర స్నానం చేయడంతో పాటు- పిండప్రదానం, దంపతీ స్నానం, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్లను దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు- చేశారు.



# అతివల రామప్ప పర్యటనపైనా రాజకీయమా?

## కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్న బిఆర్ఎస్ నేతలు
## సబితమ్మకు ఇప్పుడు తెలంగాణ గుర్తుకు వచ్చిందా
## మండిపడ్డ మంత్రి సీతక్క

ములుగు,మే15(సాక్ష్యం): మిస్ వరల్డ్ కంటేస్టెంట్ల ములుగు, రామప్ప దేవాలయ పర్యటనను వివాదాస్పదం చేస్తున్నారని బిఆర్ఎస్‌పై మంత్రి సీతక్క



ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రతి అంశాన్నీ వక్రీకరించడం బిఆర్ఎస్‌కు పరిపాటిగా మారిందని అంటూ ఫైర్ అయ్యారు. ప్రతి చిన్న విషయానికి తెలంగాణ సెంటిమెంటును రుద్ది తెలంగాణ ప్రతిష్టను దిగజార్చవద్దని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ సందర్భంగా నిన్న మిస్ వరల్డ్ కాంటెస్ట్ వరంగల్ వేయి స్తంభాల గుడి, రామప్ప గుడి వద్ద హెరిటేజ్ వాక్ పర్యటన ఏర్పాట్లు- చేసిన ఉన్నతాధికారులకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. హెరిటేజ్ వాక్ సక్సస్ కావడంతో బిఆర్ఎస్ నేతలు కళ్లలో నిప్పులు పోసుకున్నారని, కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని సె-ట్టైర్లు వేశారు. ఇవంకా ట్రంప్ వచ్చినప్పుడు తోక పట్టుకొని తిరిగిన నాయకుడు.. ఎలాంటి సంస్కృతి సంప్రదాయాలు పాటించారో అందరికీ తెలుసన్నారు. గుళ్లలోకి కాళ్ళు కడుక్కొని వెళ్ళడం గిరిజన సంప్రదాయం.. అదే అక్కడ పాటించారు. అందులో ఒక ఈవెంట్ మేనేజ్మెంట్ అమ్మాయి కాళ్ళకు నీళ్ళు పోసింది. దానిని పట్టు-కొని తెలంగాణ ప్రభుత్వం చేసిందని బద్నాం చేస్తున్నారని, నిస్సిగ్గుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రభుత్వం కాళ్ళు కడిగితే అందరి కాళ్ళు కడిగించాలి కదా..? దానిని ప్రభుత్వానికి అంటగట్టడం సిగ్గు అనిపించడం లేదా? కవితమ్మ కాళ్ళ దగ్గర కలెక్టర్‌ను కూర్చోబెట్టినప్పుడు.. కేసీఆర్ కలెక్టర్లతో కాళ్ళు మొక్కించుకోవడం మీ దురహంకారం కదా.. దానికి వ్యతిరేకంగానే కదా ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టారు. తెలంగాణ ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హత మీకుందా..? అంటూ నిప్పులు చెరిగారు. ఈమధ్య సబితా ఇంద్ర రెడ్డి ములుగు మీద పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, ఆమె మంత్రిగా ఉన్నప్పుడు ఏం మానవత్వం చూపిందో తెలుసని.. అబద్ధాలు కాకుండా వాస్తవాలు మాట్లాడితే బాగుంటు-ందని సూచించారు. అబద్ధాలకు అంబాసిడర్ గా సబితమ్మ మారకూడదన్నారు. అధికారం పోయాక.. ప్రజలు, ఆత్మగౌరవం మీకు గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు.


### నార్తర్న్ ఏఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్

NORTHERN ARC

రిజిస్టర్డ్ ఆఫీస్: 10వ అంతస్తు, ఫేజ్-I, IIT-మద్రాస్ రీసెర్చ్ పార్క్, కనగం విలేజ్, తారామణి, చెన్నై - 600113, తమిళనాడు.

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002 సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీస్**

ఇక్కడ క్రింద ఇవ్వబడిన పట్టికలోని పేరా నంబర్ 1లో పేర్కొన్న మీరు, రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులు మీ స్థిరాస్తిని తనఖా పెట్టడం ద్వారా నార్తర్న్ ARC క్యాపిటల్ లిమిటెడ్ నుండి రుణాలు పొందారు. మీరందరూ చేసిన డిఫాల్ట్‌ల ఫలితంగా, మీ రుణ ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తిగా వర్గీకరించడం జరిగింది మరియు SARFAESI చట్టం ప్రకారం నార్తర్న్ ARC క్యాపిటల్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్‌గా మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. నార్తర్న్ ARC క్యాపిటల్ లిమిటెడ్‌కు మీరు చెల్లించాల్సిన మరియు బకాయి ఉన్న మొత్తాలు ఈ క్రింది పట్టికలో ప్రత్యేకంగా వివరించబడ్డాయి. చెల్లింపు తేదీ వరకు చెప్పబడిన మొత్తంపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు కూడా వర్తిస్తాయని దయచేసి గమనించండి.

**1) దరఖాస్తుదారు / సహ-దరఖాస్తుదారులు / హామీదారులు మరియు తనఖాదారుల పేరు:** **(ఎ) మెస్సర్స్. రాజు డైరీ పాయింట్ (వ్యాపారం పేరు) చిరునామా:** ఇంటి నెం. 3-65 (పాత నెం. 2-24), ప్రభుత్వ పాఠశాల దగ్గర, జైత్వారం, ఖల్సా-గ్రామం, కందుకూర్-మండలం, రంగారెడ్డి, తెలంగాణ - 501359, **(బి) శ్రీ రాజు ఒర్సు S/o నర్సింహ, (రుణగ్రహీత) (సి) శ్రీమతి ఓ జంగమ్మ (సహ-రుణగ్రహీత) (డి) శ్రీ ఓర్సు నర్సింహ (సహ-రుణగ్రహీత) చిరునామా:** 2 24 కందుకూర్, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ 501359లో నివసిస్తున్న వారందరూ, ఇంటి నెం. 3-65 (పాత నెం. 2-24), ప్రభుత్వ పాఠశాల దగ్గర, జైత్వారం, ఖల్సా - గ్రామం, కందుకూర్-మండలం, రంగారెడ్డి, తెలంగాణ - 501359.

**2) రుణ వివరాలు (డిస్‌బర్స్‌మెంట్ / ఎన్‌పిఎ & నోటీసు తేదీ / బకాయి మొత్తం:** (ఎ) లోన్ అకౌంట్ నం. 102026122161 కు అమౌంట్ INR 20,91,605/- (రూపాయలు ఇరవై లక్షల తొంభై ఒక వేల ఆరు వందల ఐదు మాత్రమే) మొత్తానికి చెల్లించాలి (బి) 05 మే 2025న నిరర్థక ఆస్తి, (సి) డిమాండ్ నోటీసు తేదీ 13 మే 2025 ప్రకారం మే 08, 2025 నాటికి చెల్లించాల్సిన బకాయిలు INR 21,85,565/- (రూపాయలు ఇరవై ఒక లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల అరవై ఐదు మాత్రమే) చెల్లించాల్సిన బకాయిలు పైన పేర్కొన్న మొత్తంపై కాంట్రాక్టు రేటు ప్రకారం భవిష్యత్తు వడ్డీతో పాటు యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవి.

**3) స్థిరాస్తుల వివరణ:** ఇంటి నం. 3-65 (పాత 2-24), అసెస్‌మెంట్ నం. 265 ఏరియా 255 చదరపు గజాలు, (ఆర్‌సిసి రూఫింగ్ 810.00 చదరపు అడుగులు 3 గదులతో) ఇంటి మొత్తం భాగం, జైత్వారం ఖల్సా రెవెన్యూ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కందుకూరు మండలం, రంగారెడ్డి జిల్లా వద్ద ఉంది మరియు సరిహద్దులు:- **తూర్పు:-** శంకరయ్య ఇల్లు **పడమర:-** రోడ్డు **ఉత్తరం:-** రోడ్డు **దక్షిణం:-** ఓర్సు అంజయ్య ఇల్లు.

పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న వివరాల ప్రకారం మొత్తాన్ని, ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మరియు యాదృచ్ఛిక ఖర్చులతో సహా ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు తేదీ వరకు చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మిమ్మల్ని కోరుతున్నాము. లేని పక్షంలో, పైన పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తిపై నార్తర్న్ ఏఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని వసూలు చేయడానికి SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 కింద దిగువ సంతకందారు తగిన చర్యలను తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా, ఈ చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం మీరు అమ్మకం/లీజు ద్వారా లేదా ఇతరత్రా సెక్యూర్డ్ ఆస్తిని బదిలీ చేయకుండా నిషేధించబడ్డారు.

తేది : 16 మే 2025
ప్రదేశం: రంగారెడ్డి

సం/-
అధీకృత అధికారి
నార్తర్న్ ఏఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్



**CHANGE OF NAME**

**I, KEYA RAHUL NIGAM D/o. Rahul Ramchandra Nigam,** R/o. Flat No. 302, H.No. 6-3-1216/108, Methodist Colony, Near Life Style, Kundan Nagh Begumpet, Hyderabad, Telangana -500016. I have changed my name from **Keya Nigam to KEYA RAHUL NIGAM** for all purposes



**ICICI Home Finance**

కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా
బ్రాంచి కార్యాలయం: గ్రౌండ్ ఫ్లోర్, ఉషా కిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500003
గ్రౌండ్ ఫ్లోర్ పైన, డి.నం.11-28, షాప్-17, 18, 19, 20, సిద్దప్ప రోడ్, బృందావన్ కాలనీ, శంషాబాద్, హైదరాబాద్, తెలంగాణ-501218

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి]**
**స్థిరాస్తుల విక్రయానికి నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (డి) | (సి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | కె కృష్ణంరాజు (రుణగ్రహీత) ప్యాట హేమలత (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHKNO00001477497/ LHKNO00001477524 | ఇం.నం.13-44/1, దేవరకద్ర గ్రామం మరియు మండలం, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ, పిన్‌కోడ్-509204 | రూ. 29,93, 197.00/- మే 06, 2025 | రూ. 35,08, 272/- / రూ. 3,50, 827/- | జూన్ 12, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 19, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | ఫిజికల్ స్వాధీనం |
| 2 | కీసర సుబ్బారెడ్డి (రుణగ్రహీత) కీసర అనురాధ (సహ-రుణగ్రహీత) లోన్ అకౌంట్ నెం. LHSEC00001460422 | రెసిడెన్షియల్ ఫ్లాట్ నం.8, మొదటి అంతస్తు, ఈశ్వరి అపార్ట్‌మెంట్, హౌజ్ బేరింగ్ నం. 1-8-81/ఎస్8 (పాత నం. 8-81), టెంపుల్ అల్వాల్, అల్వాల్ విలేజ్, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ క్రింద, మల్కాజ్‌గిరి మండలం, ఆర్ఆర్ జిల్లా, తెలంగాణ | రూ. 27,47, 141.00/- మే 06, 2025 | రూ. 24,95, 650/- / రూ. 2,49, 565/- | జూన్ 12, 2025 ఉ॥ 11:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 19, 2025 మ॥ 02:00 గం॥లు మ॥ 03:00 గం॥లు | జూన్ 18, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు జూన్ 18, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో జూన్ 18, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ (ఇ) ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో ఏప్రిల్ 08, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : మే 16, 2025
ప్రదేశం : తెలంగాణ

అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
CIN Number:- U65922MH1999PLC120106



### కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)

బ్రాంచ్: 3-11-114, ప్లాట్ నెం. 2, మొదటి అంతస్తు, శ్రీ నిలయం, ఆర్‌టిసి కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500074. ఫోన్ నెం. 040-49501072/7625079163
ఇ-మెయిల్: lbnagar@canfinhomes.com, CIN No. L85110KA1987PLC008699

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు) (రూల్ 8(1))**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింద సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/హామీదారులను నోటీసులో తెలిపిన బకాయి మొత్తం వసూలయ్యే తేది వరకు ఒప్పంద రేట్ల వంతున తదుపరి వడ్డీతో నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు రుణ బకాయి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు దిగువ తెలిపిన తేదీన స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు | ఆస్తి యొక్క వివరణ | డిమాండ్ నోటీసు తేది | బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ దంతోజు శివ తండ్రి దంతోజు కృష్ణ మరియు శ్రీమతి దంతోజు శోభ భర్త శ్రీ దంతోజు కృష్ణ | ఎస్ఆర్ఓ వనస్థలీపురం క్రింద, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మం॥, తుర్కయాంజల్ గ్రా॥ & మున్సిపాలిటీ వద్ద సర్వే నెం. 269/ఎఎ2ఎలో 20 చ॥గ॥ల అవిభాజ్యవాటా భూమి కలిగిన (439 చ॥గ॥లలోనిది) ప్లాట్ నెం. 2 తూర్పు భాగములోని ఎస్ వి ఎన్‌క్లేవ్, బ్లాక్-ఎలోని ప్లింత్ ఏరియా 845 చ॥అ॥ల (టూ వీలర్ పార్కింగ్ ఏరియాతో కలుపుకొని)తో నిర్మించబడిన 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 302లో గల ఇం.నెం. 3-98/ఎ/ఎఫ్/302 యావదాస్తి. ఫ్లాట్ యొక్క సరిహద్దులు: తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఫ్లాట్ నెం. 301. | 04.03.2025 | రూ. 27,44,538/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల నలభై నాలుగు వేల ఐదు వందల ముప్పై ఎనిమిది మాత్రమే) | 13 మే 2025 |
| 2 | శ్రీమతి యామ సంధ్య భర్త యామ మోహన్ మరియు శ్రీ యామ మోహన్ తండ్రి యామ పెద్ద ఎల్లయ్య | ఎస్ఆర్ఓ నాంపల్లి క్రింద, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, బోడుప్పల్ మున్సిపాలిటీ, మియాపూర్ వద్ద సర్వే నెం. 6లో మొత్తం ఏరియా 882 చ॥గ॥లలో 12 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెంలు. 49, 50, 51, 52 & 53లలో సాన్వి ఎలైట్‌లోని 750 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో (కామన్ ఏరియా మరియు టూ వీలర్ పార్కింగ్ ఏరియాలతో కలుపుకొని) నిర్మించబడిన 2వ అంతస్తులోని ఫ్లాట్‌నెం. 204 గల ఇం.నెం. 8-2/2/2/204/ఎ/1 యావదాస్తి. ఫ్లాట్ యొక్క సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం. 205, పడమర: ఫ్లాట్ నెం. 203, ఉత్తరం: 4 అడుగుల వెడల్పు కారిడార్, దక్షిణం: ఖాళీ ప్రదేశం. | 04.03.2025 | రూ. 25,64,033/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల అరవై నాలుగు వేల ముప్పై మూడు మాత్రమే) | 13 మే 2025 |

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ ఒక్కొక్క ఆస్తికి ఎదురుగా తెలిపిన మొత్తమును మరియు విడిపించుకునే తేదీ వరకు అందుమీది వడ్డీ కొరకు సిఎఫ్‌హెచ్ఎల్ వారి ఛార్జ్‌కి లోబడియుండునని ముఖ్యంగా రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

తేది: 16.05.2025, ప్రదేశం: ఎల్‌బి నగర్ (హైదరాబాద్) సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్



### ఐబిసి, 2016 క్రింద అమ్మకపు నోటీసు

**సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (ఇన్‌లిక్విడేషన్)**
CIN -U27100TG2007PLC056809
లిక్విడేటర్ కార్యాలయం: # 6-3-249/6, "అల్కాజార్ ప్లాజా & టవర్స్", రోడ్ నెం. 1, బంజారా హిల్స్, హైదరాబాద్ 500 034, ఇమెయిల్ - cirp.sbil@gmail.com

లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగమైన CIN-U27100TG2007PLC056809 కలిగిన మెస్సస్ సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (ఇన్‌లిక్విడేషన్) యొక్క ఈ క్రింది ఆస్తులు మరియు అస్తులను లిక్విడేటర్ ద్వారా ఇ-వేలం ద్వారా "ఎక్కడ ఉందో అలాగే", ఉన్నది ఉన్నట్లుగా", ఏదయితో ఉందో అది", నో రీకోర్స్ ఆధారంగా క్రింద ఇవ్వబడిన పట్టికలో పేర్కొన్న వివరాల ప్రకారం అమ్మకానికి ఉంచారు: ఆప్షన్ A లేదా ఆప్షన్ B లేదా ఆప్షన్ C లేదా ఆప్షన్ D
**వేలం తేదీ మరియు సమయం: 09.06.2025 సోమవారం IST ఉ. 11:00 నుండి మ. 01:00 వరకు**

| వివరణ | రిజర్వ్ ధర (రూ.) | ఇఎండి (తిరిగి చెల్లించదగినది) (రూ.) | బిడ్ ఇంక్రిమెంట్ అమౌంట్ (రూ) |
|---|---|---|---|
| **Option A** | | | |
| IBBI (లిక్విడేషన్ ప్రాసెస్) నిబంధనలు, 2016 లోని రెగ్యులేషన్ 32A మరియు 33(1) తో చదవబడిన రెగ్యులేషన్ 32(e) ప్రకారం కంపెనీ అమ్మకం గోయింగ్ కన్సర్న్ ప్రాతిపదికన | 3,64,50,000 | 36,45,000 | 5,00,000 |
| **Option B** | | | |
| IBBI (లిక్విడేషన్ ప్రాసెస్) నిబంధనలు, 2016 లోని రెగ్యులేషన్ 32A మరియు 33(1) తో చదవబడిన రెగ్యులేషన్ 32(f) ప్రకారం కార్పొరేట్ రుణగ్రహీత వ్యాపారాన్ని అమ్మకం గోయింగ్ కన్సర్న్ ప్రాతిపదికన | 3,64,50,000 | 36,45,000 | 5,00,000 |
| **Option C** | | | |
| భూమి: నాగర్జుపల్లి గ్రామంలో 9.67 ఎకరాలు (పారిశ్రామిక భూమి) మార్టూరు మండలం, ప్రకాశం జిల్లా డాక్యుమెంట్ ప్రకారం కానీ ఇప్పుడు అది బాపట్ల జిల్లాలో ఉంది. | 3,07,80,000 | 30,78,000 | 5,00,000 |
| **Option D** | | | |
| భూమి కాకుండా (ఆర్థిక ఆస్తులు మరియు కనిపించని ఆస్తులు) | 56,70,000 | 5,67,000 | 5,00,000 |

1. ఈ-వేలం దిగువ సంతకందారు ద్వారా ఈ-వేలం ప్లాట్‌ఫామ్ https://ibbi.baanknet.com ద్వారా జరుగుతుంది (ఒక్కొక్కటి 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో).
2. వేలం 'ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా, ఉన్నది ఉన్నట్లుగా మరియు ఏదయితే ఉందో అది" "ఎటువంటి రికోర్స్ లేకుండా" ఉంటుంది.
3. ఈఎండీని DD/NEFT/RTGS ద్వారా "సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్ (ఇన్ లిక్విడేషన్) పంజాబ్ నేషనల్ బ్యాంక్, గాంధీనగర్ బ్రాంచ్, C.A. నం. 5266102100000762 IFSC PUNB0526610" ఖాతాకు చెల్లించాలి.
4. బిడ్‌ను సూచించిన ఫార్మాట్‌లో మాత్రమే ఆన్‌లైన్ మోడ్‌లో సమర్పించాలి. బిడ్ ఫారమ్‌ను https://ibbi.baanknet.com వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
5. ఈఎండీ మరియు టెండర్ పత్రాల సమర్పణకు చివరి తేదీ & సమయం 07.06.2025 న సా॥ 05:00 గం॥లు
6. ఆప్షన్ A కోసం మొదటి వేలం నిర్వహించబడుతుంది: ఆప్షన్ A కోసం బిడ్డర్లు లేకుంటే, ఆప్షన్ B కోసం బిడ్‌లు అనుమతించబడతాయి, ఆప్షన్ B కోసం బిడ్డర్లు లేకుంటే, ఆప్షన్ C కోసం బిడ్‌లు అనుమతించబడతాయి, ఆప్షన్ C కోసం బిడ్డర్లు లేకుంటే, ఆప్షన్ D కోసం బిడ్‌లు అనుమతించబడతాయి. ఆప్షన్ A కోసం వేలం విజయవంతమైతే, అప్పుడు ఆప్షన్ B, C & D వేలం రద్దు చేయబడుతుంది, ఆప్షన్ ఎ విఫలమైనా ఆప్షన్ B కోసం వేలం విజయవంతమైతే, ఆప్షన్ C & D వేలం రద్దు చేయబడుతుంది, ఆప్షన్ B విఫలమైనా ఆప్షన్ C కోసం వేలం విజయవంతమైతే, ఆప్షన్ D వేలం రద్దు చేయబడుదు మరియు దీనికి విరుద్ధంగా కూడా జరుగుతుంది.
7. చివరి 5 నిమిషాల్లో ఏదైనా ఆఫర్ అందితే, వేలం స్వయంచాలకంగా మరో 5 నిమిషాలు పొడిగించబడుతుంది
8. ఇఎండిని డిపాజిట్ చేసే లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ సృష్టించడంలో సహాయం కోరిన ఉద్దేశించిన బిడ్డర్ support.baanknet@psballiance.com కు వ్రాయవచ్చు లేదా టోల్ ఫ్రీ నంబర్ 8291 220 220 ను సంప్రదించవచ్చు.
9. విజయవంతం కాని బిడ్డరకు ఇఎండి మొత్తాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుంది.
10. ఆన్‌లైన్ వేలం ముగింపులో అత్యధిక ఆఫర్ (రిజర్వ్ ధర కంటే ఎక్కువ) సమర్పించిన బిడ్డర్‌ను లిక్విడేటర్ ఆమోదానికి లోబడి విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటిస్తారు మరియు SCC మరో తొంభై రోజులు పొడిగించిన డిమాండ్ నుండి తొంభై రోజులలోపు బ్యాలెన్స్ సేల్ పరిగణనను అందించమని ఆహ్వానించబడతారు. ముప్పై రోజుల తర్వాత చేసిన చెల్లింపులపై 12% వడ్డీ రేటు ఉంటుంది. కోడ్ మరియు దాని కింద వర్తించే నియమాలు మరియు నిబంధనల ప్రకారం ఏదైనా లేదా అన్ని ఆఫర్‌లను తిరస్కరించే హక్కు లిక్విడేటర్‌కు ఉంది.
11. అమ్మకాన్ని నిర్ధారించి, లెటర్ ఆఫ్ డిమాండ్ జారీ చేసిన తర్వాత, కొనుగోలుదారు అమ్మకపు ధరలో 25%, EMDతో సహా వెంటనే డిపాజిట్ చేయాలి మరియు మిగిలిన అమ్మకపు పరిహారాన్ని 75% లెటర్ ఆఫ్ డిమాండ్ జారీ చేసిన 90 రోజులలోపు మరియు SCC పొడిగించిన విధంగా చెల్లించాలి. కొనుగోలుదారు సకాలంలో మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, లిక్విడేటర్ ఇప్పటివరకు జమ చేసిన మొత్తాలను జప్తు చేసే హక్కును కలిగి ఉంటారు.
12. ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం www.baanknet.comలో అందుబాటులో ఉన్న పూర్తి ఇ-వేలం ప్రక్రియ పత్రాన్ని చూడండి లేదా support.baanknet@psballiance.comకు వ్రాయండి లేదా టోల్ ఫ్రీ నంబర్ 8291 220 220ని సంప్రదించండి లేదా cirp.sbil@gmail.com ఫోన్ నంబర్ 9959223615 వద్ద లిక్విడేటర్‌కు ఇమెయిల్ పంపడం ద్వారా కూడా పొందవచ్చు.
13. ఆసక్తిగల బిడ్డర్లు పైన పేర్కొన్న వెబ్‌సైట్‌లను సందర్శించి బిడ్‌ను సమర్పించాలని అభ్యర్థించారు.
14. ఇ-వేలం యొక్క ఏవైనా నిబంధనలు మరియు షరతులను అంగీకరించడానికి, రద్దు చేయడానికి లేదా పొడిగించడానికి లేదా సవరించడానికి లిక్విడేటర్‌కు హక్కు ఉంది.
15. కాగోరు బిడ్డర్లు కోడ్ యొక్క సెక్షన్ 29A కింద వర్తించే మేరకు ఎటువంటి అనర్హతకు గురికావడం లేదని మరియు ఏ దశలోనైనా అనర్హులుగా తేలితే, డిపాజిట్ చేసిన డబ్బును జప్తు చేస్తామని హామీ ఇవ్వాలి.
16. ఈ-వేలం నోటీసు లేదా ఈ ఇ-వేలం నోటీసుకు సంబంధించిన ప్రాసెస్ డాక్యుమెంట్‌లో ఏవైనా అనుబంధం/స్పష్టతలు & మార్పులు కార్పొరేట్ రుణగ్రహీత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడతాయి (ఎటువంటి బహిరంగ ప్రకటన లేదా పేపర్ ప్రచురణ లేదా మరే ఇతర పద్ధతి చేయబడదు.

ప్రదేశం: హైదరాబాద్
తేది : 14.05.2025

సం/- డా. కొండపల్లి వెంకట శ్రీనివాస్
Reg.No.IBBI/IPA-001/IP-POO520/2017-18/10945
లిక్విడేటర్, సాయిభాస్కర్ ఐరన్స్ లిమిటెడ్
Emailcirp.sbil@gmail.com



### కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK)

బ్రాంచ్: 3-11-114, ప్లాట్ నెం. 2, మొదటి అంతస్తు, శ్రీ నిలయం, ఆర్‌టిసి కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500074, ఫోన్ నెం.: 040-49501072/7625079163,
ఇ-మెయిల్: lbnagar@canfinhomes.com, CIN No. L85110KA1987PLC008699

**అనుబంధము-4-ఎ (రూల్ 9(1)లోని నిబంధలను చూడుము)**
**స్థిరాస్తి అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) సదుపాయముల క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకంపు ప్రకటన.**
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదవ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, ఎల్‌బి నగర్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనము చేసుకొని **శ్రీమతి మామిడి సంతోష భర్త శ్రీ మామిడి కృష్ణ మరియు శ్రీ మామిడి కృష్ణ తండ్రి మామిడి సత్తయ్య** ల నుండి కెన్ ఫిన్ లిమిటెడ్ వారికి రావలసిన బకాయి మొత్తం తేది: 15.05.2025 నాటికి **రూ. 36,42,764/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల నలభై రెండు వేల ఏడు వందల అరవై నాలుగు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో వసూలు చేసుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలానే", "ఎక్కడ ఏది ఉంటే అదే" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **తేదీ: 04.06.2025**న ఇ-వేలము ద్వారా విక్రయించబడును. **రిజర్వు ధర: రూ. 44,00,000/- (రూపాయలు నలభై నాలుగు లక్షలు మాత్రమే), మరియు బయానా: రూ. 4,40,000/- (రూపాయలు నాలుగు లక్షల నలభై వేలు మాత్రమే)**

**తనఖాపెట్టిన ఆస్తి యొక్క షెడ్యూల్**
రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హయత్‌నగర్ క్రింద, జిహెచ్ఎంసి హయత్‌నగర్ సర్కిల్, బ్లాక్ నెం. 9, వార్డు నెం. 4 క్రింద, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మం॥, బాగ్ హయత్‌నగర్ గ్రా॥ వద్ద త్యాగరాజనగర్ లోని సర్వే నెంలు. 93 & 94లలో 107 చ॥గ॥లు లేదా 89.46 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 134 తూర్పు భాగములో నిర్మించబి (దక్షిణ భాగము)లోని ఆర్‌సిసి రూఫ్‌తో 1000 చ॥అ॥ల ప్లింత్ ఏరియా ((గ్రౌండ్ ఫ్లోర్ 500 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు 500 చ॥అ॥లు) గల గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తులతో కొత్తగా నిర్మించబడిన గృహం యావదాస్తి. **ఆస్తి సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 134 (ఉత్తర భాగము), దక్షిణం: 25 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 148, పడమర: ప్లాట్ నెం. 134 మధ్య భాగము (దక్షిణ భాగము).
**తాకట్టు రుణభారాలు: లేవు**
అమ్మకం యొక్క వివరణాత్మక నియమనిబంధనలు అధికారిక వెబ్‌సైట్ ఎన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ (https://www.canfinhomes.com/SearchAuction.aspx) వద్ద లభించును. www.bankeauctionwizard.com లింకును రెఫర్ చేయండి.

తేది: 16.05.2025, ప్రదేశం: ఎల్‌బి నగర్ (హైదరాబాద్) సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

# కార్యకర్తలే పార్టీకి బలం

## కొడకండ్ల సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి


జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గురువారం కొడకండ్ల మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో వారి అధ్యక్షత నిర్వహించిన మండల సంస్థాగత సన్నాహక సమావేశంలో జనగామ జిల్లా అబ్జార్వర్లు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ , లింగయ్య యాదవ్ , పీసీసీ సభ్యులు డా, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..కార్యకర్తలే మా బలం.



మీరు ఎక్కడ ఉన్నా, ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా పార్టీ కోసం పనిచేస్తున్నారు. గ్రామాల్లో మీ కృషివల్లనే ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయి. పార్టీ విజయానికి మిత్రులు, కార్యకర్తల శ్రమ అమూల్యం. మీకు నా పూర్తి మద్దతు ఉంది, అని పేర్కొన్నారు.. ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రతి కార్యకర్త పార్టీకి ఒక ములస్థంభం, పార్టీ గ్రామ స్థాయిలో బలంగా ఉంది, మీ బలంతోనే నేడు పార్టీ చైతన్యం సాధిస్తోంది. మండల స్థాయిలో ప్రతి గ్రామానికి నాయకత్వం పెంచాలి. క్రమశిక్షణతో, ప్రజల సమస్యలపై స్పందనతో ముందుకు సాగితే పార్టీ మరింత బలోపేతం అవుతుంది, అని కార్యకర్తలకు ఉత్సాహం నింపారు.. ఈ సమావేశంలో బ్లాక్, మండల అధ్యక్షులు, పలువురు మండల నాయకులు మాట్లాడారు. కార్యకర్తలు తమ అభిప్రాయాలను వెల్లడి చేయగా, నాయకత్వం వాటిపై స్పందించి సానుకూలంగా సమాధానాలు ఇచ్చింది. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల అధ్యక్షులు, జిల్లా స్థాయి, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, తమ అభిప్రాయాలను పంచుకున్నారు. సంఘీభావంతో కూడిన ఈ కార్యక్రమం స్థానికంగా మంచి చర్చనీయాంశమైంది.

## సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:
పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం గురువారం రోజున





ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి రూ. 50 కోట్ల నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధుల జారీపై సానుకూల నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఎండలు విపరీతంగా ఉన్న నేపథ్యంలో, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్యమంత్రి ఆప్యాయంగా అడుగుతూ, మీరు బాగా తిరుగుతున్నారు, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,సూచించారు. ప్రతిసారీ సమయం దొరికినప్పుడల్లా ముఖ్యమంత్రిని మరియు మంత్రులను కలిసే యశస్విని రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడంలో చురుకుగా వ్యవహరిస్తున్నారు. ప్రజల అవసరాలను ప్రభుత్వానికి చేరవేసి, పాలకుర్తికి మెరుగైన మౌలిక సదుపాయాలు తీసుకురావడంలో వారి కృషి అభినందనీయం అని సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.

# జర్నలిజం విలువలు దిగజార్చింది ఎవరు..?

**చెప్పుడు మాటలు విని, పిఏలుగా పెట్టుకుని దళార్లుగా మార్చింది ఎవరు?**

**సీనియర్ పాత్రికేయులను విస్మరించిన ఎమ్మెల్యే యెన్నం**

**ప్రజా ప్రతినిధుల వైఖరి పై టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ ఆగ్రహం**

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మే 15:
సమాజంలో ఎంతో గౌరవప్రదమైన వృత్తి అయిన జర్నలిజంలో విలువలు పడిపోవడానికి ప్రజాప్రతినిధులే కారణం కాదా అని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక శాసనసభ్యులు ఒక అధికారిక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆనాడు మహబూబ్ నగర్ జర్నలిజం కు విలువలు ఉ ండేవి అని సీనియర్ పాత్రికేయులు సలహాలు సూచనలు ఇచ్చేవారని ఎమ్మెల్యే పేర్కొనడం సంతోషించదగ్గ విషయం. ఇదే విషయంపై వాకిట అశోక్ కుమార్ స్పందిస్తూ ఆనాటి జర్నలిజం విలువలు నేడు దిగజారి పోవడానికి జర్నలిజాన్ని తొక్కేసింది ఎవరు ఒక్కసారి గుండె మీద చెయ్యి వేసుకొని ఆలోచించాలని హితవ్ పలికారు. కొంతమంది రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు తమ స్వార్థం కోసం మీడియాలోని కొంతమందిని పిఏలు గా పెట్టుకొని , చెప్పుడు మాటలు వినడానికి మరికొంతమందిని నియమించుకొని న్నప్పటికీ సోషల్ మీడియాను సాకుగా చూపి కొంతమంది ప్రజాప్రతినిధులు తనకు అనుకూలమైన వ్యక్తులను దళారులుగా మార్చి విలేకరి వృత్తికే కళంకం తెస్తున్నది ఎవరో ప్రజలు గుర్తిస్తున్నారని ఆయన ఎద్దేవా విలేకరులను మాత్రం ఓటర్లుగా కాకుండా ఒక దళారీ వ్యవస్థగా చూడడం మీకే చెల్లిందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై గౌరవప్రదంగా ఎమ్మెల్యే గారికి వినతి పత్రం ఇచ్చేందుకు సీనియర్ పాత్రికేయులతో ఫెడరేషన్




జర్నలిజం విలువలను సమాజంలో దిగజారేలా చేసింది ప్రజాప్రతినిధులు నాయకులు కాదా అని ప్రశ్నించారు. సీనియర్ జర్నలిస్టు రఘురామయ్య గారిని గుర్తించిన ఎమ్మెల్యే గారు అప్పట్లో ఆయనతో కలసి పనిచేసిన తోటి సీనియర్ జర్నలిస్టులు ఏ పరిస్థితుల్లో ఉన్నారో ఒక్కసారైనా ఆలోచన చేశారా వారి సలహాలు సూచనలు ఎప్పుడైనా అడిగారా అని వాకిట అశోక్ కుమార్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు జర్నలిజానికి ఎంతో విలువ ఉండేదని ఇప్పుడు కూడా అదే విలువ ఉ చేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పత్రికా రంగానికి చెందిన ప్రముఖుల వివరాలు తెలుసుకునే సమయం ఉ ందా, సలహాలు పాటించే పరిస్థితి ఉ ందా అని సూటిగా ప్రశ్నించారు. జర్నలిజం నైతిక విలువలు దిగజారడానికి కారణమైన ప్రజా ప్రతినిధుల వైఖరి వల్లే మహబూబ్ నగర్ జిల్లాలో ఎంతోమంది వృత్తికి కట్టుబడిన సీనియర్ పాత్రికేయులు దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నది వాస్తవం కాదా, జర్నలిస్టులు ఓటర్లు కారా, ప్రతి ఒక్కరిని ఓటు బ్యాంకుగా చూస్తున్న ప్రజాప్రతినిధులు నాయకులు వెళ్లగా ఆ వినతిపత్రం తీసుకుంటూ అసహనం వ్యక్తం చేసిన మీ పనితీరు ను చూస్తేనే జర్నలిజానికి మీరు ఏ పాటి విలువ ఇస్తున్నారో తెలుస్తూనే ఉంది. జర్నలిస్టుల కోసం గత పాలకులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించగా కొంతమందికి రాలేవు. అప్పటి పాలకులు పెద్ద పేపర్లు పెద్ద చానళ్లు అంటూ జర్నలిస్టుల మధ్యల చిచ్చు పెట్టారు. ఆ వివాదం ఇప్పటికీ రాజుకుంటూనే ఉంది. అయితే సమస్య పరిష్కారానికై మీ దగ్గరికి వస్తే గత తప్పులను సరిదిద్దలేను మీ మీ సమస్యల పరిష్కారం ఎప్పుడు జరుగుతుందో కాలమే నిర్ణయించాలి, మీ మీ మధ్యల కొట్లాట ఉంటే మీరు మీరు చూసుకోండి నన్ను ఇన్వాల్వ్ చేయవద్దు అంటూ చెప్పింది మీరు కాదా అన్నారు. ఇదిలా ఉండగా ఎస్వీఎస్ గుట్ట వద్ద దారిద్రరేఖ దిగువన లైన్ కంటే ధనవంతులే ఎక్కువ సంఖ్యలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించుకొని అధిక ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఇండ్లలో నివసిస్తుంటే వాటిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి వాళ్లు మన మిత్రులే వారిని కాపాడుతున్నది నేనే



అంటూ చెప్పడం వెనక మీ మతలబ్ ఏమిటో అంతుపట్టడం లేదు అని అశోక్ కుమార్ మండిపడ్డారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేతో పాటు ఆయన అనుచర వర్గమైన ప్రజా ప్రతినిధులు ఇక్కడ పనిచేస్తున్న జర్నలిస్టులను గుర్తించి విలువ ఇస్తే మీకు కూడా విలువ ఇచ్చినట్లే అవుతుంది అని అశోక్ కుమార్ అన్నారు.

# ఎమ్మెల్యేగా గెలుపు కన్నా.. విద్యార్థుల గెలుపే నాకు సంతోషం

**భావితరాలకు మీరే దిక్సూచి..**

**విద్యార్థులు తల్లిదండ్రుల గుండెల్లో సంతోషం నింపారు**

**చిన్న ప్రోత్సాహంతో విస్మయం కలిగించేలా ఫలితాలు**

**కార్పోరేట్ స్థాయిలో ర్యాంకులు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు సన్మానాలు**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**ఘనంగా విద్యా ఉత్సవాలు**

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మే 15:
చిన్న ప్రోత్సహంతో విస్మయం కలిగించే ఫలితాలు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు విజయం నేను ఎమ్మెల్యేగా గెలిచిన గెలుపు కన్నా సంతోషం కలిగిందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఏప్సెట్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం పయోనీర్ పేరుతో ఉచిత ప్రత్యేక కోచింగ్ అందించారు. ఉచిత కోచింగ్ తీసుకుని 114 మంది విద్యార్థులు ఉ త్తమ ర్యాంకులు సాధించారు.ఆ విద్యార్థులకు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎమ్మెల్యే కలిసి మెమోంటోలను అందించి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంవత్సర కాలం పాటు కన్న కలలు ఫలించాయని, ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు కార్పోరేట్ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులతో పోటీ పడి మంచి ర్యాంకులు సాధించారని, ఇంతకుమించిన ఆనందం ఏమి ఉ ంటుందన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఈ ర్యాంకులు సాధించడంలో సహకరించిన ప్రతి







ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని ఆయన చెప్పారు.తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన సంతోషం కంటే 114 మంది విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించినందుకు తనకు కలిగిన సంతోషం ఎక్కువగా ఉందన్నారు. ఉ చిత కోచింగ్ తీసుకుని ఈ రోజు ఉ త్తమ ర్యాంకులు సాధించిన ఘనత విద్యార్థులతో పాటు అందరి సమిష్టి కృషి అని ఆయన తెలిపారు. విద్యార్థులు సాధించిన ఈ ర్యాంకులు తో వారి తల్లిదండ్రుల గుండెల్లో సంతోషం నింపినారని, వారికి మరింత ప్రోత్సాహం ఇస్తే, ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ లో మంచి మార్పు మొదలైందని, ఈ మార్పు ఇలాగే కొనసాగించాలన్నారు. మన పాలమూరు యూనివర్సిటీ లో ప్రారంభం కానున్న నూతన ఇంజనీరింగ్ కాలేజీలో మన మహబూబ్ నగర్ బిడ్డలు చదువాలన్నది తన ఆశయం అని ఆయన చెప్పారు. అంతకుముందు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ. విద్య ఒక్కటే శాశ్వతమైనది అని తెలిసిన వ్యక్తి మన మహబూబ్ నగర్ ఎమ్మెల్యే , అందుకే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న నిరుపేద పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలనే సంకల్పం తోటి ఉ చితంగా ఇఏపిసెట్ లో కోచింగ్ ఇప్పించారని ఎమ్మెల్యే అందించిన ప్రోత్సాహం తో విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని, ఇది మన మహబూబ్ నగర్ విద్యా వ్యవస్థకు ఎంతో శుభపరిణామం అని అన్నారు. ఎమ్మెల్యే కృషి తో మనకు ఐఐటి కళాశాల కూడా రాబోతుందని కలెక్టర్ చెప్పారు. ఇలాంటి ఎమ్మెల్యే మనకు ఉండడం మన అదృష్టం అని ఆమె అన్నారు. అనంతరం విశిష్ట అతిథిగా హాజరైన పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ. ఎమ్మెల్యే విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని, ఈ ఫలితాలు ఎమ్మెల్యేకి మరింత బలాన్ని ఇస్తాయని అన్నారు. విద్యార్థులు సాధించిన ర్యాంకు లతో రాష్ట్రంలోని టాప్ టెన్ ఇంజనీరింగ్







కళాశాలలో సీటు వస్తుందని, మంచి కోర్సులు ఎంచుకొని మీరు జీవితంలో స్థిరపడాలని విద్యార్థులకు ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే విద్యార్థులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి,టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కౌసర్ జహాన్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతా చారి, జేపిఎన్సీఈ రవికుమార్, రిషి జూనియర్ కళాశాల డైరెక్టర్ వెంకటయ్య, ప్రతిభ జూనియర్ కళాశాల డైరెక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరుకు రానున్న 22 మంది ప్రపంచ అందాల భామలు

## 72వ మిస్ ప్రపంచ అందగత్తెల పోటీలో పిల్లలమర్రి మహావృక్షం సందర్శన
## సుందరీమణుల రక్షణకు మూడంచల బందోబస్తు : జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం మే 15:
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పిల్లల మర్రిని శుక్రవారం ప్రపంచ అందాల భామలు సందర్శించనున్న నేపథ్యంలో జిల్లా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. 72వ మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో ఈ నెల 10వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం 5:00 గంటల నుండి 7:00 గంటల వరకు వివిధ దేశాలకు చెందిన 22 మంది మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పిల్లలమర్రి మహావృక్షాన్ని సందర్శించనున్నారు. ఈ సందర్శన సందర్భంగా అందాల భామలు మొదటగా పిల్లలమర్రి ప్రాంగణంలోని శ్రీ రాజా రాజేశ్వరి ఆలయాన్ని, అనంతరం జిల్లా మ్యూజియం, చివరిగా పిల్లలమర్రి మహావృక్షాన్ని దర్శించనున్నారు. కంటెస్టెంట్లు సందర్శించే ప్రదేశాలను ముందుగానే జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించి, భద్రతా పరంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అనంతరం బృందావన్ గార్డెన్ నందు బందోబస్త్ నిమిత్తం వచ్చిన 980 పోలీసు సిబ్బందికి బ్రీఫింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బంది అందరూ అప్రమత్తంగా వ్యవహరించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సామరస్యంతో బందోబస్తు నిర్వహించాలన్నారు. అలాగే, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా, రాకపోకలకి ఆటంకం లేకుండా జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే కార్యక్రమం జిల్లాలో జరగడం గర్వకారణం. సుందరీమణుల భద్రతకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తూ, శాంతియుతంగా, ఆహ్లాదకరంగా కార్యక్రమం జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నాం. ప్రజలు సహకరించాలి," అని తెలిపారు. ఈ సందర్శన ద్వారా పిల్లలమర్రి ప్రాంతానికి అంతర్జాతీయ గుర్తింపు లభించనుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, సుదర్శన్, శ్రీనివాసులు, మహబూబ్‌నగర్ రూరల్ ఇన్స్పెక్టర్ గాంధీ, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ అజాజుద్దీన్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ వెంకటేష్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురి అరెస్ట్

**-12.2 తులాల బంగారం స్వాధీనం**
**-రెండు ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్ స్వాధీనం**

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్:
వరుస దొంగతనాలకు పాల్పడుతున్న మహారాష్ట్ర మూటను ఆర్మూర్ పోలీసులు చకచక్యంగా పట్టకొని గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నిజాంబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర నుంచి బతుకుతెరువు కోసం కులిపండ్లు చేసుకుంటూ వివిధ చోట్ల జీవనం గడుపుతున్న నిందితులు









దొంగతనాలకు పాల్పడ్డట్టు ఆయన వివరించారు. నిందితుల వద్ద నుండి 12.2 తులాల బంగారు గొలుసులు, రెండు ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్ను స్వాధీన పరుచుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులు శ్రీనివాస్ సాహెబ్ రావు పాటేవాడ్, గోరె కేశవ్ సురేష్, పుర్బాజి బాలాజీ, ఎలిశెట్టి శ్రీనివాస్, రాజు అప్పారావు పీకేవాడ్, విజయ్, దండేవాడ్ బాబు లు దొంగతనానికి పాల్పడ్డారని, కాగా విజయ్, పరారీలో ఉన్నారని తొందరలో వారిని కూడా పట్టుకుంటామని సిపి. సాయి చైతన్య వెల్లడించారు. కొత్తవారు, అనుమానితులుగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఫంక్షన్లో సమయాలలో లేదా మహిళలు ఉన్నచోట అనుమానితులుగా కనిపించే వ్యక్తుల పై నిగా ఉంచి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిపి తెలిపారు. దొంగతనాలకు పాల్పడే వారు బంధువులుగా చనువును పెంచుకొని అణువు చూసి దొంగతనాలకు పాల్పడుతున్నారని కావున అటువంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని సిపి సాయి చైతన్య ప్రజలకు తెలిపారు. ముఖ్యంగా ప్రయాణ సమయంలో మహిళలు తమ ఆభరణాల పట్ల అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు జాగ్రత్తలు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రయాణ సమయంలో హడావిడి చేస్తే అలాంటి సమయాలను అనువుగా చూసుకొని నిందితులు దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఒంటరి ప్రయాణాలు చేసేటప్పుడు తమ ఆభరణాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, తాము వేసుకున్న ఆభరణాలను కప్పే విధంగా ఒక వస్త్రాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఆర్మూర్ ఏసిపి. వెంకటేశ్వర్ రెడ్డి, స్టేషన్ హౌస్ ఇన్చార్జ్ సత్యనారాయణ గౌడ్, ఆర్మూర్ రూరల్ సీఐ. శ్రీధర్ రెడ్డి, ముప్కల్ ఎస్ ఐ. రజినీకాంత్, ఆర్మూర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ సిబ్బందిని ఆయన అభినందించారు.

## దేవరుప్పుల మండలంలో ఘనంగా నిర్వహించిన సంస్థాగత సన్నాహక సమావేశం

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :
జనగామ జిల్లా: దేవరుప్పుల మండలంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి దేవరుప్పుల మండల కేంద్రంలోని గురువారం రోజున తిరుమల గార్డెన్లో నిర్వహించిన సంస్థాగత సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు.. ఈ





కార్యక్రమానికి ముందుగా, దేవరుప్పుల మండలంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారికి మరియు ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి గారికి ఘనస్వాగతం పలికారు. ర్యాలీలో మహిళలు, యువత, పెద్ద ఎత్తున, పాల్గొని నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా తీర్చిదిద్దారు. ఈ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.బూతు స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ జెండా పట్టి పార్టీని గెలిపించే వారే నిజమైన కాంగ్రెస్ వాది, ప్రజలే మా బలం. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములుగా ముందుకు రావాలి. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పెంచడమే మా లక్ష్యం. దేవరుప్పుల మండల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తాం. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తే, వచ్చే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించగలం.. అంతేగాక, ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.ప్రజల రుణం కార్యకర్తల కష్టాన్ని ఎన్నటికీ మర్చిపోము. కష్టపడ్డ ప్రతి కార్యకర్తని కంటికి రెప్పలా కప్పుడుకుంటాం. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలి. దేవరుప్పుల మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అన్నివిధాలా కృషి చేస్తాం. ప్రభుత్వం ద్వారా లభిస్తున్న అవకాశాలను ప్రతి గ్రామానికి చేర్చడం మా లక్ష్యం. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల, జిల్లా స్థాయి, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినెటర్లు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, తమ అభిప్రాయాలను పంచుకున్నారు. సంఘీభావంతో కూడిన ఈ కార్యక్రమం స్థానికంగా మంచి చర్చనీయాంశమైంది.

# "యర్రగొండపాలెంలో " అమాయకుల ఆశలే వారి పెట్టుబడిగా..?

**ఓ తండ్రి,కొడుకుల మనీ యాఫ్ గ్యాంబ్లింగ్ ..?**

**ఫిర్యాదు చేసినప్పటికీ విచారణ అడ్డుకున్న కలెక్షన్ బాబు వర్గం..?**

**ఆటో మీరు అనుకున్న గమ్యాన్ని చేరుస్తుందో..?లేదో..?**

**వీరి మాటలే డబ్బు మూటలుగా..?**

**ఓ అజ్ఞాత జడ్జి అండదండలతో " ఏటో మూన్ " వ్యాపారం..?**

**ఎర్రగొండపాలెం కేంద్రంగా "మల్టీలెవెల్ మార్కెటింగ్ "..?**

**రాత్రికి రాత్రే దుకాణం సర్దేసి పారిపోయే అవకాశం ఉంది..?**

**నిన్నటిదాకా ఉన్న నేమ్ బోర్డు..ఇప్పుడేందుకు లేదు..?**

**దేశద్రోహులకు వత్తాసు పలుకుతున్న అవినీతి పోలీసుల వాటా ఏంత..?**

ప్రకాశంజిల్లా బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం:
ఎదుటి వారిని బురిడీ కొట్టించడంలో ఆరితేరిన నైపుణ్యం..పోలీసుల చేతికి చిక్కన తొణకని నిజం.. ఇంత చాకచక్యంగా వ్యవహరించే వారు ఏ దోపిడీ దొంగలో..సుపారి ముఠా లాంటి కరుడుగట్టిన నేరస్థులో కాదు..తమ మాటలే డబ్బు మూటలుగా.. అమాయకుల ఆశలే వారి పెట్టుబడిగా ఈ దందా కొనసాగిస్తున్నారు.ఉపాధి కల్పన పేరుతో తీయటి మాటలు..ఎదుటివారిని ఇట్టే బోల్తా కొట్టించే టంత నేర్పరితనం వారి సొంతం.ఇంతకీ వాళ్లు ఎవరని అనుకుంటున్నారా..? వారేనండీ..?అమాయక ప్రజలను తమ మాయ మాటలతో బుట్టలో వేసుకుంటూ మల్టీలెవెల్ మార్కెటింగ్ (ఎంఎల్ఎం) గొలుసుకట్టు వ్యాపారాలు చేసే ప్రతినిధులు.అధిక వడ్డీలు ఆశ పెట్టి అమాయక ప్రజల నుంచి కోట్లు కొల్లగొట్టే ఘనులు.గొలుసుకట్టు దందాలు జోరుగా సాగిస్తూ..తాము అనుకున్నంత సొమ్ము చేతికి చిక్కగానే బోర్డు తిప్పేసి సామాన్య ప్రజల ఆశలను వమ్ము చేసే దుర్మార్గులు. గొలుసుకట్టు వ్యాపారాలతో సామాన్య ప్రజలను బురిడీ కొట్టించి ఎవరికీ చిక్కకుండా తప్పించుకుని తిరిగే వారు కొందరైతే..ఒకవేళ తమ గుట్టు బయటపడి పోలీసుల చేతికి చిక్కినా..ఏమాత్రం జంకు లేకుండా జైలుకెళ్లడానికైనా వెనుకాడడం లేదు. చట్టంలో ఉన్న లొసుగులను ఆసరా చేసుకుని సులభంగా జైలు నుంచి బయటపడుతూ సామాన్య ప్రజల సొమ్ముతో జల్సాలు చేస్తూ దర్జాగా తిరుగుతున్నారు ఈ కేటుగాళ్లు.. పల్లె.. పట్నం అనే తేడా లేకుండా ప్రకాశం జిల్లాలో అనేక ప్రాంతాల్లో గొలుసుకట్టు దందాలు జోరుగా సాగుతున్నాయి.అధిక వడ్డీలు ఆశ జూపి అనేక మంది అమాయక ప్రజల నుంచి కోట్ల రూపాయలు దండుకుంటూ మల్టీ లెవెల్ మార్కెటింగ్ దందాలు యథేచ్ఛగా నడుపుతున్నారు.రూపాయి పెట్టుబడి పెడితే రెండు రూపాయలు లాభం వస్తుందని ఆశతో ఆస్తులు తాకట్టు పెట్టి సదరు సంస్థల్లో పెట్టుబడులు పెడితే..ఆరు నెలలు గడిచే లోపే బోర్డు తిప్పేసిన సంస్థలు కోకొల్లలుగా దర్శనమిస్తున్నాయి. దీంతో తమ ఆశలే పెట్టుబడిగా ఉన్నదంతా ఊడ్చి పెట్టిన అమాయకులు ఈ మోసగాళ్ల బారిన పడి సర్వం కోల్పోయిన సంఘటనలు అనేకం వెలుగు చూస్తున్నాయి.అత్యాశకు పోయి చాలా మంది సామాన్య ప్రజలు మల్టీ లెవెల్ మార్కెటింగ్ సంస్థలను గుడ్డిగా నమ్ముతున్నారు.తమ లక్ష్యం మేర సొమ్ము సమకూరగానే ఆయా సంస్థలు బోర్డు తిప్పేయడంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయిస్తున్నారు.కొత్త కొత్త ఎత్తులతో ప్రకాశంజిల్లా వ్యాప్తంగా ఇటీవల వెలసిన అనేక మల్టీ లెవెల్ మార్కెటింగ్ సంస్థలు గుట్టుగా తమ వ్యాపారాన్ని చేస్తూ బోర్డులు తిప్పేసి కోట్ల రూపాయల డబ్బు కొల్లగొట్టాయి. మోసం చేసిన సంస్థలు మచ్చుకు కొన్ని....? ప్రకాశంజిల్లా వ్యాప్తంగా మల్టీ లెవెల్ మార్కెటింగ్ దందా పేరుతో జనాలను మోసం చేసిన సంస్థలు అనేకం ఉన్నాయి.గత పదేళ్ల క్రితం వెలసిన ఏజీయస్ అనే ఆన్లైన్ మల్టీ లెవెల్ మార్కెటింగ్ సంస్థలో పెట్టుబడులు పెట్టి కోట్లాది రూపాయల డబ్బు పోగొట్టుకున్న బాధితులు వేల సంఖ్యలోనే ఉన్నారు. బాధితులంతా పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినా నేటి వరకు ఏ ఒక్క నిందితుడూ పోలీసులకు చిక్కలేదు.అదేవిధంగా మరో తెలుగు రాష్ట్రమైన హైదరాబాదులో గత మూడేళ్ల క్రితం హైదరాబాద్ కేంద్రంగా పుట్టుకొచ్చిన 'పుడమి ఇన్ఫ్రా ప్రాజెక్ట్' అనే రియల్ ఎస్టేట్ సంస్థ బై - బ్యాక్ వ్యాపారం పేరుతో అమాయక ప్రజల నుంచి సుమారు రూ.205 కోట్లు వసూలు చేసింది.ఏడాదిలోపే నిర్వాహకులు బోర్డు తిప్పేశారు.ఇందులో పెట్టుబడులు పెట్టిన వారు సుమారుగా 3200 మంది ఉన్నట్టు తెలుస్తోంది. ఆయా సంస్థల్లో డబ్బులు చెల్లించి మోసపోయిన బాధితులు ఏం చేయాలో..తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలియక..దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.సంస్థ ఇచ్చే లాభాలు దేవుడెరుగు.. తాము పెట్టుబడిగా పెట్టిన డబ్బులైనా తిరిగి ఇస్తే చాలు అంటూ బాధితులంతా సంస్థ నిర్వాహకుల జాడ కోసం వెతుకుతున్నే ఉన్నారు ఇంకానూ..! ఇలాంటి సంస్థల్లో పెట్టుబడులు పెట్టి మోసపోతున్న వారిలో గ్రామీణ ప్రాంత మధ్యతరగతి,నిరుపేదలే అధికంగా ఉండటం గమనార్హం.ఇప్పటికైనా ఇలాంటి మల్టీ లెవెల్ మార్కెటింగ్ సంస్థలు నిర్వహించే దందాల పై పోలీసులు గట్టి నిఘా వేసి ప్రారంభ దశలోనే చర్యలు



తీసుకుంటే తప్ప ఇలాంటి గొలుసు కట్టు మోసాలకు అడ్డుకట్ట పడే అవకాశం లేదని సామాజిక మేధావులు వాపోతున్నారు. ప్రైవేటు చిట్టీలు వేస్తున్నారా...? చిట్ ఫండ్ కంపెనీలలో డబ్బులు కడుతున్నారా..? అయితే జాగ్రత్తగా ఉండాల్సిందే.ఎందుకంటే,సదరు వ్యక్తులు లేదా సంస్థలు లక్షలు,కోట్లు వసూలు చేసి రాత్రికి రాత్రే దుకాణం సర్దేసి పారిపోయే అవకాశం ఉంది.పిల్లల చదువులకో,పెళ్లిళ్ల కోసమో డబ్బులు జమ చేసేందుకు చిట్టీలు వేయడం,చిట్ ఫండ్ కంపెనీల్లో ఫిక్స్డ్ డిపాజిట్లు చేయడం మధ్యతరగతి కుటుంబాల్లో సాధారణమే.ఏ ఊళ్లో చూసినా అనధికారికంగా చిట్టీల లావాదేవీలు నడిపేవాళ్లు ఇబ్బడి ముబ్బడిగా కనిపిస్తుంటారు.ఇంకా చెప్పాలంటే,దాదాపు అన్ని ఊర్లలోనూ ఈ అనధికారికంగా చిట్టీల వ్యాపారం చేస్తూ జీవిస్తున్న వారు పదుల సంఖ్యలోనే ఉంటారు.సమాజంలో ఈ చిట్టీల వ్యవస్థ అంతలా పాతుకుపోయింది.నిజానికి ఆర్‌బీఐ లేదా సెబీ అనుమతితోనే చిట్ ఫండ్ కంపెనీలు ఫిక్స్డ్ డిపాజిట్లు,రోజువారీ వసూళ్లు చేయాలి.కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే ఆకర్షించే పథకాలతో డబ్బులు వసూలు చేస్తున్న కంపెనీలు చాలానే ఉన్నాయి.సాధారణంగా ఈ అనధికారిక చిట్టీల కంపెనీలన్నీ ఒకేరకంగా చెబుతాయి.500 రోజులలో మీరు ఇన్వెస్ట్ చేసిన దానికంటే 10 రెట్లు డబ్బులు ఇస్తామని నమ్మిస్తాయి.వీరు భారీ కమిషన్లు ఇస్తామంటూ ఏజెంట్లను నియమించుకుంటారు.ఈ వ్యాపారం అంతా తెలిసిన వారిచుట్టూ జరుగుతుంది.ఈ ఏజెంట్లు ఊళ్ళన్నీ తిరిగేసి మరీ వసూళ్లు చేస్తారు. ఏజెంట్లు తమకు తెలిసినవారే కాబట్టి జనం నమ్మేస్తారు.పెట్టుబడి పెడతారు.ఆ తర్వాత వివిధ కారణాలను చూపించి ఏజెంట్లు ఉద్యోగాలు మానేస్తారు లేదా ఆ అనధికారిక చిట్టీ కంపెనీలు వారిని మానేసేలా చేస్తాయి. తెలుసుకోవడం ఎలా....? ప్రస్తుతం బ్యాంకులు,పోస్ట్ ఆఫీసులు ఫిక్స్డ్ డిపాజిట్ల పై 7-9 శాతం వరకు వడ్డీ ఇస్తున్నాయి. దీనికంటే ఎక్కువ వడ్డీ ఇస్తామన్నా,కొద్ది కాలానికే రెట్టింపు డబ్బు ఇస్తామన్నా వారిని అనుమానించాల్సిందే.అసలు ఆ కంపెనీ రిజిస్టర్ అయి ఉందో లేదో ముందుగా తెలుసుకోవాలి.మీ దగ్గర ఫిక్స్డ్ డిపాజిట్లు తీసుకొని ఆ కంపెనీ మీ చేతులకి ఏ బాండ్ ఇస్తుందో మీరే గమనించుకోవాలి. .ఏజెంట్లు చెప్పే మాయమాటల్ని నమ్మకూడదు.మోసం జరుగుతున్నట్టు అనుమానం ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయొచ్చు. వినియోగదారుల కోర్టును కూడా ఆశ్రయించ వచ్చును.మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ అంచనా ప్రకారం%ౌ %అక్టోబర్ 2014 నాటికి,దేశంలో సుమారు 5000 లిస్టెడ్ చిట్ ఫండ్ కంపెనీలు ఉన్నాయి.అయితే,అధికారికంగా నమోదు కాని చిట్ ఫండ్ సంస్థలు ఎన్నో తమ కార్యకలాపాలు యధేచ్ఛగా సాగిస్తున్నాయి.అసలు ఈ సంస్థలతో సంబంధం లేకుండా గ్రామాల్లో పట్టణాలలో వీధికి ఒక్కరు ఇద్దరు చొప్పున చిట్టీ వ్యాపారాలు నడుపుతున్నవారు ఎంతో మంది ఉన్నారు.అనామక సంస్థలు,వ్యక్తులు డిపాజిట్ దారుల నుండి కొల్లగొడుతున్న డబ్బులు కనీసం ప్రభుత్వ రికార్డ్లకు కూడా దొరకని పరిస్థితి ఉంది.సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (%జదీ×%) ఏప్రిల్ 2016 నాటి అంచనా ప్రకారం చిట్ ఫండ్ సంస్థలు ప్రజల నుండి సుమారు 80,000 వేల కోట్ల రూపాయలను కొల్లగొట్టాయి.2014లో దేశంలో పెద్ద చిట్ ఫండ్ సంస్థలలో ఒకటయిన పెరల్ ఇండియా ప్రయివేట్ లిమిటేడ్ చిట్ ఫండ్ సంస్థ చాలా రాష్ట్రాలలోసుమారు 5.5 కోట్ల మంది డిపాజిట్ దారులను మోసగించి,51,000 కోట్ల రూపాయలను కొల్లగొట్టింది. మన తెలుగు రాష్ట్రాలలో లక్షలాది ప్రజలను మోసం చేసిన సంస్థగా సుపరిచితమైన అగ్రిగోల్డ్ 23 లక్షల మందిని,శారదా చిట్ ఫండ్ సంస్థ 17 లక్షల మంది డిపాజిట్ దారులను మోసగించాయి. మీ ఒక్క ఫిర్యాదుతో..డొంక కదిలే వైనం..మీ చేతుల్లోని...! లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం చేస్తున్న వారికి వ్యతిరేకంగా ఫిర్యాదు చేయడానికి మీరు కొన్ని అధికారిక విధానాలను అనుసరించవచ్చును. పోలీస్ స్టేషన్ : లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం చేయడం ఒక నేరం కావచ్చు,ముఖ్యంగా రేట్లు అధికంగా ఉంటే (అవర్ రేటింగ్) మరియు అవి కన్ఫ్లిక్ట్ సృష్టిస్తే.మీరు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చు.ఈ కేసులను డిపార్ట్మెంట్ ఆఫ్ కమర్షియల్ టాక్స్ లేదా పోలీస్ విభాగం పరిగణనలోకి తీసుకోగలదు. భద్రతా శాఖ లేదా ఆర్థిక నిబంధనల విభాగం: ఆర్థిక వడ్డీ వ్యవహారాలు,ముఖ్యంగా వారు లైసెన్స్ లేకుండా కార్యకలాపాలు చేస్తే,రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ లేదా ఆర్థిక నిబంధనల విభాగానికి ఫిర్యాదు చేయవచ్చు. సాంఘిక న్యాయ కమిషన్ : మీరు మీ రాష్ట్రంలోని సాంఘిక న్యాయ కమిషన్ లేదా రక్షణా కమిషన్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు,ఈ సంస్థలు అశౌచం,అప్రతిష్టా లేదా సామాజిక న్యాయ ఉల్లంఘనలకు సంబంధించి పని చేస్తాయి. గ్రామ పంచాయతీ లేదా మున్సిపల్ కార్యాలయం : మీరు గ్రామ పంచాయతీ లేదా మున్సిపల్ కార్యాలయానికి కూడా ఫిర్యాదు చేసేందుకు సలహా పొందవచ్చు,కాబట్టి వారు మీ ప్రాంతంలో జరిగే న్యాయవిరుద్ధ కార్యకలాపాలను పరిశీలించగలరు.

(మరిన్ని పూర్తి వివరాలతో సోమవారం నాడు పక్క ఆధారాలతో సహా సాక్ష్యం దినపత్రికలో ప్రత్యేక సంచికలో ప్రచురణకు సిద్ధం)

# కలెక్షన్ బాబు అక్రమాల పై పెన్ను పెడితే అట్రాసిటీ కేసుల బనాయింపు..?

**"ఖద్దారు " కసాయితనంకు నలిగిపోతున్న గ్రామసింహం..?**

**కలెక్షన్ బాబు కలెక్షన్ కోసం దళితుల స్మశానల పై వ్యాపారం..?**

**గిరిజనులను అడ్డూపెట్టుకొని బ్యాటారీల దొంగతనం..?**

**ప్రతిపక్షంతో కలిసి మహిళ మార్ట్ స్థలం కబ్జా చేసిన " కలెక్షన్ బాబు "**

**అఖరికీ కలెక్షన్ బాబు కన్ను పశువుల బీడుల పై పడితే..కాకులతో కాపల..?**

**రేషన్ బియ్యం అక్రమ రవాణా దందాకు కాకులతో కుయుత్తులు..?**

**పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం వద్దన్న కాకి..షీలా స్కూల్ లో రాజకీయ సభ ఎలా..?**

**క్రీడా మైదానంలో వసతిగృహ నిర్మాణం ఎలా..? వార్తలు రాస్తే విలేఖరి పై..?**

**దళితుల ఇళ్ళకు..అగ్రవర్ణాలతో తాళాలు వేయించడం కలెక్షన్ బాబు కుట్రేనా..?**

**ఫిర్యాదులు చేస్తే చేసిన వారి పై అక్రమ కేసులు బనాయింపులా..?**

**దళితులకు రూ.10 వడ్డీలకు ఇచ్చిన వారి పై కాకులు జాలీ..?**

**అగ్రవర్ణాలు పెడితేన్నే " ఐ.పి." దళితులకు ఐ.పి.లు పెట్టె హక్కు లేదనా కాకులు..?**

**విద్యార్థుల పై బైండోవరో కేసులు..?అగ్రవర్ణాలు యాక్సిడెంట్ల పై నో కేసు..?**

**కాపలవనంలో ఓ అగ్రవర్ణ కాకి కనుసైగల్లో పేకాట,గంజాయి రోజు వారి వాటాలు..?**

**కలెక్షన్ బాబు అండ ఉండగా..నన్ను జిల్లా కాకి కూడా ఏమి పీక్కలేదంటున్న పీకే కాక్కి..?**

**ఫిర్యాదు దారులను భయపెట్టిస్తూన్న కలెక్షన్ బాబు కాకులకు కనికరం కరువు..?**

**నిద్రావస్థలో,లంచాల మత్తులో జిల్లా కాకుల యంత్రాంగం..?**


**కాకుల అండదండలతో యర్రగొండపాలెంలో దోపిడిలే..దోపిడిలు..?**

**సివిల్ దుస్తుల్లోనే విధులు నిర్వహిస్తున్న కొందరు " ఇన్స్పెక్టర్లు "**

ప్రకాశంజిల్లా బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం:
కొన్ని సందర్భాల్లో నాయకుల నుంచి వస్తున్న ఒత్తిళ్ల కారణంగా నాలుగో సింహం నలిగిపోతుంది.కొందరు పోలీసు ఆఫీసర్లు అయితే జిల్లా నుండి మరో చోటుకి ఎప్పుడు బదిలీ అవుతామో అని ఎదురు చూస్తున్నారంటే పరిస్థితి తీవ్రత ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు..గత ప్రభుత్వ హయాంలో కొందరు ఆఫీసర్లకు అన్నీ తామై వ్యవహరించిన కొందరు కిందిస్థాయి సిబ్బంది ప్రవర్తన ఆఫీసర్లకు చిక్కులు తెచ్చే విధంగా ఉంది. ప్రస్తుతం పనిచేస్తున్న చాలామంది డైనమిక్ ఆఫీసర్ల పోలీసింగ్ కారణంగా కిందిస్థాయి సిబ్బంది పాచికలు పారడం లేదు.దీంతో ఏకంగా ఆఫీసర్ల పై అలిగేషన్స్ తీసుకొచ్చిసాగనంపాలని చూస్తున్నారు.డ్యూటీలో నిక్కచ్చిగా వ్యవహరిస్తున్న ఆఫీసర్ల పై ఆయా పార్టీలకు చెందిన నాయకులకు డిపార్ట్మెంట్ పరంగా గోప్యంగా ఉంచాల్సిన కొన్ని విషయాలను లీకులు ఇస్తూ ఇబ్బందులు తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నట్లు తెలుస్తుంది.ఆఫీసర్లను కలవడానికి వచ్చిపోయే నాయకుల వివరాలను ప్రత్యర్థి పార్టీల వారికి చేరవేస్తున్నట్లు సమాచారం.గతంలో కొందరు ఆఫీసర్లకు అనునయులుగా వ్యవహరించిన కిందిస్థాయి సిబ్బంది ఏళ్లుగా స్థానికంగా ఉండే పీఎస్ లకు మారుతున్నారే తప్ప మరో చోటికి బదిలీ అవ్వడం లేదంటే పొలిటికల్ లీడర్ల సాయంతో డిపార్ట్మెంట్ లో ఏ స్థాయిలో చక్రం తిప్పుతున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.పనితీరు,సాంకేతికత వినియోగంలో రాష్ట్ర పోలీసులకు దేశవ్యాప్తంగా ఎనలేని కీర్తి వచ్చింది. కొందరు పోలీసులు మాత్రం శాఖకు అవినీతి మరక అంటిస్తున్నారు.లంచం తీసుకోవడం,ఆదాయానికి మించి ఆస్తుల కేసులో అరెస్ట్ అవ్వడమే ఇందుకు నిదర్శనం.ప్రకాశంజిల్లా పరిధిలో అవినీతి ఆరోపణల పై వచ్చిన ఫిర్యాదుల పై స్పందించి సిబ్బంది పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నాప్పటికీ ఇంకా పలు పోలీస్‌స్టేషన్ల సిబ్బంది తీరు మారడం

**శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుశాఖ పాత్ర ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.లాఠీ పట్టి " లా అండ్ ఆర్డర్ "ను సరిచేస్తున్న పోలీసులనూ పలు సమస్యలు చుట్టేస్తున్నాయి.మల్టీపర్పస్ పొలిటికల్ డ్యూటీలతో సిబ్బంది నలిగిపోతున్నారు.పోలీసు అధికారులకు పోస్టింగ్ కావాలంటే పైరవీలు, సిఫారసు లేఖలు ఒకప్పటి మాట.కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక డ్యూటీలో సిన్సియారిటీ పని తీరు ప్రామాణికంగా పోస్టింగులు ఇస్తూ వస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే పోస్టింగ్ లలో రాజకీయ జోక్యం చాలా వరకు తగ్గింది.దీంతో చాలా చోట్ల పోలీస్ ఆఫీసర్లు స్వేచ్ఛగా పని చేస్తున్నారు.ప్రకాశంజిల్లాలో మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి.పోస్టింగుల విషయం అటుంచితే ఎర్రగొండపాలెం,మార్కాపురం నియోజకవర్గాలలో పనిచేస్తున్న అధికారుల పై కొంతమేర పొలిటికల్ ప్రెజర్ ఉన్నట్టు డిపార్ట్మెంట్ వర్గాలే చర్చించుకుంటున్నాయి.దీంతో ఈ రెండు నియోజకవర్గాల్లో పనిచేస్తున్న పోలీస్ ఆఫీసర్ల పరిస్థితి వడకత్తెరలో పోక చెక్కలా మారింది.**

లేదు.కళ్లెదుట సహచరులు సస్పెన్షన్ వేటుకు గురై ఛార్జి మెమోలు అందుకుంటున్నా కొందరు సి.ఐ.లు,ఎస్సైలు దర్జాగా చేతివాటం చూపిస్తున్నారు. కొన్ని స్టేషన్లో సి.ఐ.లు,ఎస్సైలు స్టేషనులకు సమయపాలనలో ఎప్పుడొస్తారో కూడా స్టేషన్ సిబ్బందికే అర్థం కాని నిత్యం ప్రశ్నగా మిగిలిపోతుంది..!మరికొందరు సి.ఐ.లు,ఎస్సైలు పోలీసు స్టేషలను సెటిల్‌మెంట్లకు అడ్డాగా మార్చి అందినంత దండుకుంటున్నారనే ఆరోపణలున్నాయి.జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటం అవినీతి అధికారులకు వరంగా మారింది.కొందరు ఇన్స్పెక్టర్లు సివిల్ దుస్తుల్లోనే విధులు నిర్వహిస్తున్నట్టు ఉన్నతాధికారులు గుర్తించారు.రాత్రి విధులకు డుమ్మా కొడుతూ బార్లలో,ప్రైవేటు భవనాలలో యథేచ్ఛగా విలాసవంతమైనా జీవితాన్ని గడుపుతున్నారని ప్రకాశంజిల్లా పరిధిలో కొందరు సి.ఐ.లు,ఎస్సైలు గోప్యత రహస్యాలను పోలీస్ శాఖలోని నిఘా విభాగపు పోలీస్ శాఖ అధికారులే కొందరు వారితో లాలూచీపడి గోప్యంగా సమాచారాన్ని వారి మనస్సులలోని దాచుకుంటున్నట్లుగా విశ్వసనీయ సమాచారం.



(పైన పేర్కొన్న వార్తల్లోని లీడ్,సబ్ లీడ్ ల పై విరివిరిగా రానున్న రోజుల్లో మరింత సమాచారంతో కూడిన వార్తలను మీ సాక్ష్యం దినపత్రికలో ప్రత్యేక కథనాలతో ప్రచురించబడును)..

## రెండోరోజూ సిట్ ముందుకు ధనుంజయ్ రెడ్డి

విజయవాడ,మే15(సాక్ష్యం): ఏపీ లిక్కర్ స్కాం కేసులో ధనుంజయ్ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి రెండో రోజు గురువారం సిట్ ముందు విచారణకు హాజరయ్యారు. లిక్కర్ స్కాంకు సంబంధించి ఇరువురిని సిట్ అధికారులు ప్రశ్నించారు. విచారణలో ఇద్దరిని వివిధ రూపాలలో సిట్ ప్రశ్నించింది. అయితే బుదవారం సరైన సమాధానాలు చెప్పకపోవడంతో గురువారం మరోసారి విచారణకు రావాల్సిందిగా సిట్ అధికారులు నోటీ-సులు ఇచ్చారు. ఈ క్రమంలోనే ఉదయం 10 గంటలకు ధనుంజయ్, కృష్ణ మోహన్ రెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. కృష్ణ మోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డిలను వేరు వేరుగా విచారించారు. అయితే మద్యం కుంభకోణంలో తమ పాత్ర లేదని వారు చెబుతుండగా.. ప్రమేయం ఉన్నట్లు- ఆధారాలు ఉన్నాయని సిట్ అధికారుల మాటగా ఉంది..మద్యం కుంభకోణం కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. ఇప్పటికే ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి సహా ఐదుగురిని అరెస్ట్ చేశారు. ముఖ్యంగా రెండు రోజుల క్రితం ఈ కేసులో ఏ33గా ఉన్న గోవిందప్ప బాలాజీని మైసూర్‌లో సిట్ అధికారులు అదుపులోకి తీసుకుని విజయవాడకు తరలించి విచారించారు. గోవిందప్పకు ఈనెల 20 వరకు రిమాండ్ విధించడంతో వెంటనే జైలుకు తరలించారు. అంతేకాకుండా గోవిందప్ప రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెల్లడించింది సిట్. గత ప్రభుత్వంలో జరిగిన లిక్కర్ కుంభకోణంలో బాలాజీ గోవిందప్ప కీలక పాత్ర పోషించారని, జగన్ కుటు-ంబానికి సన్నిహితంగా ఉండే వ్యక్తి కాబట్టే ఈ స్కాంలో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు- రిమాండ్ రిపోర్టులో తెలిపారు. మద్యం కంపెనీల నుంచి వచ్చిన ముడుపులతో బాలాజీ వ్యక్తిగతంగా లబ్ధి పొందారని.. భారీగా స్థిరాస్తులు సంపాదించినట్లు సిట్ వెల్లడించింది. ఈ కేసులో మరింత సమాచారం తెలుసుకోవాల్సి ఉన్నందున బాలాజీ గోవిందప్పను కస్టడీకి ఇవ్వాలని కోర్టును సిట్ అభ్యర్థించింది. నిన్న గోవిందప్పను కోర్టులో హాజరుపరిచిన సమయంలోనే అనూహ్యంగా ధనుంజయ్ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి.. సిట్ విచారణకు హాజరయ్యారు.

### అభ్యంతరకరంగా శ్రీవారి గోవింద నామాలు

డీడీ నెక్స్ట్ లెవెల్ చిత్రంపై భాను ప్రకాశ్ అభ్యంతరం

తిరుమల,మే15(సాక్ష్యం): డీడీ నెక్స్ట్ లెవెల్ చిత్రంలో శ్రీవారి గోవింద నామాలను అభ్యంతరకరంగా వాడారని టీటీడీ సభ్యులు, అధికారుల దృష్టికి రావడంతో వారు సీరియస్ అయ్యారు. శ్రీవారి గోవింద నామాలను అభ్యంతరకరంగా వాడుకున్న ఆ చిత్ర బృందంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే టీటీడీ పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి డీడీ నెక్స్ట్ లెవెల్ చిత్ర బృందానికి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. శ్రీవారి గోవింద నామాలకు పెటేంట్ హక్కులు తీసుకునే విధంగా రాబోవు బోర్డు సమావేశంలో తీర్మానం చేస్తామని భానుప్రకాష్ రెడ్డి తెలిపారు. స్వామి వారి గోవింద నామాలతో ర్యాప్ సాంగ్ చేయడం దారుణమని భానుప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం తిరుమలలో భానుప్రకాష్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. హిందూ భక్తుడిగా, బోర్డు సభ్యుడిగా ఆ చిత్ర బృందాన్ని తాను ప్రశ్నిస్తున్నానని చెప్పారు. దమ్ముంటే ఇప్పుడు తిరుమలకు రండి.. అలిపిరి వద్దే స్వామి వారి భక్తులంటే ఏంటో గా ఆ చిత్ర బృందానికి చూపిస్తామని హెచ్చరించారు. తమిళనాడులోని భక్తులంతా ఆ చిత్ర బృందంపై దాడి చేయాలని అన్నారు. చిత్ర బృందం వెంటనే భక్తులకు క్షమాపణ చెప్పి..పాటను తొలగించాలని డిమాండ్ చేశారు. భక్తులకు క్షమాపణ చెప్పకుండా చిత్ర బృందంలోని ఎవరైనా తిరుమలకు వస్తే.. అలిపిరి వద్దే వారికి తగ్గిన బుద్ధి చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. సెన్సార్ బోర్డుపై కూడా క్రిమినల్ కేసు పెడతానని భానుప్రకాష్ రెడ్డి హెచ్చరించారు.

### రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన తప్ప ఏమీ లేదు

చట్టాన్ని అతిక్రమించే పోలీసులపై చర్యలు తప్పవు
మాజీమంత్రి అంబటి రాంబాబు హెచ్చరిక

గుంటూరు,మే15(సాక్ష్యం): కొంతమంది పోలీస్ అధికారులు చట్టాన్ని అతిక్రమిస్తున్నారు.. వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదు.. నిబంధనలు



అతిక్రమించిన పోలీసు అధికారులను ఎవర్ని వదలం.. కచ్చితంగా చట్టం ముందు దోషులుగా నిలబెడతామని మాజీ మంత్రి అంబటి రాంబాబు హెచ్చరించారు.. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి కొద్ది రోజుల్లో సంవత్సరం కావస్తుంది.. వైసీపీ గత 5 ఏళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి, విశ్వసనీయత, ప్రజల కొనుగోళ్లు అన్ని బాగున్నాయి.. రాష్ట్రం అభివృద్ధి చెందింది.. కూటమి ఏడాది పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రం తిరోగమనం దిశగా అడుగులు వేస్తుందని విమర్శించారు.. వైఎస్ జగన్ ను ఏ విధంగా ఇబ్బంది పెడదాం అనే ధ్యాస తప్ప ప్రభుత్వానికి ఏమీ లేదు.. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన తప్ప ఏమీ లేదు.. ప్రజలు సూపర్ సిక్స్ హామీలు ఎక్కడ అని ప్రశ్నిస్తున్నారని అంబటి అన్నారు.. వైఎస్ జగన్ మొదట బిజినెస్‌లో భాగంగా భారతి సిమెంట్ ను ప్రారంభించారు. లేని పోనీ కారణాలు చూపించి భారతి సిమెంట్ సంస్థ సెక్రెటరీ బాలాజీ గోవిందప్పను విజయవాడ జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు అంబటి రాంబాబు.. దేశంలో ఎక్కడ లేని విధంగా ఐజీ స్థాయి వ్యక్తిని అరెస్ట్ చేస్తున్నారు. ఈ విధంగా ఇండస్ట్రీ ప్రతినిధులను భయపెడితే ఏ విధంగా ఏపీకి పరిశ్రమలు వస్తాయి.? అని ప్రశ్నించారు.. రౌడీ మాములు ఇవ్వకపోతే పరిశ్రమలకు అనుమతులు ఇవ్వమని కూటమి ప్రజా ప్రతినిధులు తెగేసి చెప్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రజా ప్రతినిధులు బరితెగించి మరి దోచుకుంటు-న్నారు. కప్పం కట్టలేదని పల్నాడు జిల్లాలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రెండు సిమెంట్ కంపెనీలు మూసేయించాడు అని ఫైర్ అయ్యారు.. జాతీయ రహదారి కాంట్రాక్ట్ ల కోసం సీఎం రమేష్ , నారాయణరెడ్డి లాంటి పెద్ద పెద్ద నాయకులు కొట్టుకుంటున్నారు. దౌర్జన్యాలు, దుర్మార్గాలు చేసి, ఏడాది పాలన పూర్తి చేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఎందుకు ఓటు-వేశామని బాధ పడుతున్నారు.. గత ఐదేళ్ల వైసీపీనే బాగుంది అని ప్రజలు చెప్పుకుంటు-న్నారని వ్యాఖ్యానించారు.. ఇక, రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధి రెవిన్యూ తగ్గిపోయిందన్న రాంబాబు.. మోసానికి మారుపేరు చంద్రబాబు. అసలు ఒక పథకం అమలు చేయడానికి ఎంత బడ్జెట్ కావాలి, మీరు కేటాయిస్తుంది ఎంత..? అని ప్రశ్నించారు.. ప్రజలు మిమ్మల్ని ఎందుకు నమ్మాలని మాజీ మంత్రి అంబటి రాంబాబు నిలదీశారు..

# రెడ్ బుక్‌ను వదిలేది లేదు

- వైసిపి చేయని అనేక పనులు చేస్తున్నాం
- జన్ నిర్వాకం వల్లనే ట్రూ అప్ ఛార్జీల వసూలు
- చంద్రబాబు చొరవతో పెద్ద కంపెనీల రాక
- నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు
- ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- కార్యకర్తలకు నారా లోకేశ్ పిలుపు

అనంతపురం,మే15 ): రెడ్ బుక్ మరువను... కేడర్‌ను ఇబ్బంది పెట్టిన వారిని వదలనని అంటూ మంత్రి నారా లోకేష్ మరోసారి స్పష్టం చేశారు..ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేయలేనిది 11నెలలో చేసి చూపించాం అని లోకేష్ అన్నారు.. కరెంటు చార్జీలు పెంచమని చెప్పాం. జగన్ నిర్వాకం వల్లే ట్రూ అప్ చార్జీలు వేయాల్సి వస్తోంది. దీనిపై మనం మాట్లాడకపోతే దెబ్బతింటాం. 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ఇచ్చాం. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రానికి పెద్దఎత్తున కంపెనీలు వస్తున్నాయి. అనంతపురానికి రూ. 22వేల కోట్ల విలువైన భారీ సోలార్ విండ్ ప్రాజెక్టు వస్తోంది. విశాఖకు టీసీఎస్ డెవలప్ మెంట్ సెంటర్ వస్తోంది. రాబోయే ఐదేళ్లలో మనపిల్లలకు ఉద్యోగాలు వస్తాయన్నారు.. ప్రతి కార్యకర్త మన ప్రభుత్వం చేసింది చెప్పుకోవాలి, భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా 4వేల పెన్షన్ ఇవ్వడం లేదు. అవ్వతాతలకు అండగా నిలిచేందుకే పెన్షన్ పెంచాం, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం. వాటిగురించి పార్టీ కార్యకర్తలంతా ప్రజల్లోకి వెళ్లి మాట్లాడాలని పిలుపునిచ్చారు.. గుంతకల్లు నియోజకవర్గం గుత్తి సమీపంలోని రామరాజుపల్లిలో ఉత్తమ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న లోకేష్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే కసితో పనిచేయాలి. బాబు సూపర్ - 6, బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ-లో పార్టీ



తరపున పలు హామీలు ఇచ్చాం. ఒక్కొక్కటిగా వాటిని అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటు-న్నాం. 11 నెలల ప్రజాప్రభుత్వంలో వృద్ధాప్య పెన్షన్ 4వేలకు, వికలాంగ పెన్షన్ 6వేలకు పెంచాం. రాష్ట్రవ్యాప్తంగా పేదల ఆకలితీర్చే అన్నక్యాంటీ-న్లు ప్రారంభించాం. ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేస్తున్నాం. ఈ పథకంలో నిబంధనలు సడలించి లబ్ధిదారుల ఎకౌంట్ లో నేరుగా డబ్బులు చేయాలని నిర్ణయించాం. మత్స్యకారులకు ఆర్థికసాయం అందించాం, చేనేతలకు 200 యూనిట్ల విద్యుత్ ఇచ్చాం. రోడ్లపై గుంతలన్నీ పూడ్చుకుంటూ వస్తున్నాం. జూన్ మాసంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు ఇస్తాం. ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ ముందుకెళు_న్నాం అని తెలిపారు.. అయితే, మన ప్రభుత్వం స్కూళ్లు మూసివేస్తుందని వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు నారా లోకేష్. ఒక్క పాఠశాలను కూడా మూయడం లేదు. అది మన లక్ష్యం కాదు. ఒక క్లాస్ కు ఒక టీచర్ ఉండాలన్నదే మన ధ్యేయం. మన ప్రభుత్వంలో వచ్చేనాటికి కేవలం 1200 స్కూళ్లలో క్లాసుకో టీచర్ ఉంటే, ఇప్పుడు 9800 మోడల్ ప్రైమరీ స్కూళ్లు ఉన్నాయి. గతంలో ప్రభుత్వ స్కూళ్లలో 45లక్షల మంది విద్యార్థులు ఉండగా, ఇప్పుడు 33లక్షలకు పడిపోయారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతాం. మంత్రి నారాయణ సహకారంతో ప్రభుత్వ జూనియర్ కాలేజిల్లో మంచి ఫలితాలు వచ్చాయి. మన ప్రభుత్వం జూన్ మాసానికి సంవత్సరం అవుతుంది. జూన్ నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇస్తాం. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా అన్నీచేస్తాం. బీజేపీ, జనసేన పార్టీతో కలిసి పొత్తుతో పోటీ-చేశాం. నామినేటెడ్ పదవుల విషయంలో వారితో మాట్లాడి పదవులు ఇస్తున్నాం. కొందరు వైసీపీ వాళ్లు అపోహలు సృష్టిస్తున్నారు, వక్ఫ్ సవరణలు ప్రతిపాదించి ముస్లిం సోదరులకు అండగా నిలిచాం. ఎవరికీ ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత టీడీపీ చూసుకుంటుంది. జనసేనతో కలిసి పోటీ- చేశాం, భవిష్యత్తులో కలిసే ప్రయాణం చేస్తాం, మా మధ్య ఎలాంటి అరమరికలు లేవు అని స్పష్టం చేశారు..దేశవ్యాప్తంగా విశాఖ స్టీల్ తప్ప అన్ని ప్రైవేటీకరిస్తున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సాయం చేస్తున్నారు. వైసీపీ వాళ్లు చిచ్చుపెట్టాలని చూస్తారు, సమర్థవంతంగా తిప్పికొట్టండి అని లోకేష్ పిలుపునిచ్చారు.. పార్టీ ఆవిర్భావం తర్వాత ఎప్పుడూ లేనివిధంగా ప్రజలు కూటమికి 94శాతం సీట్లు- ఇచ్చారు. సునామీ మాదిరి ప్రజలు ఇచ్చిన తీర్పుతో చరిత్ర తిరగరాశాం, దీనివెనుక కార్యకర్తల కష్టం, త్యాగాలు ఉన్నాయి. నాలుగున్నర దశాబ్ధాల్లో అధికారం, ప్రతిపక్షం రెండూ చూశాం. అయితే గత అయిదేళ్ల లాంటి అరాచక పాలన ఇదివరకెన్నడూ చూడలేదన్నారు.. ఇక, టీడీపీ రెండేళ్లకోసారి చేపట్టే సభ్యత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా చేసి చూపించారు. భారత్ లో ఏ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలు టీ-డీపీకే సొంతం. దానికి కార్యకర్తల కష్టమే కారణం. కార్యకర్తల బీమాను అయిదులక్షలకు పెంచాం, పేదపిల్లలకు నిరంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత విద్య అందిస్తున్నాం. కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటాం అన్నారు...ఇక, పార్టీ కేడర్ ఎర్ర బుక్ గురించి అడుగుతున్నారు. మన కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన వారిని వదలను.. నా అంతట నేనుగా ఎవరితో గొడవపెట్టు-కోను, మన జోలికి వస్తే మాత్రం వదలను అంటూ హెచ్చరించారు నారా లోకేష్. గత ప్రభుత్వంలో మద్యంలో ఎంత కుంభకోణం జరిగిందో రాష్ట్రమంతా చూస్తున్నారు. ప్రజలను చైతన్య వంతులను చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కొంచెం సమయం ప-÷-టటొ-చ్చు. కార్యకర్తలు అహంకారం లేకుండా ప్రజల్లోకి వెళ్లి వారి చుట్టూ తిరగాలన్నారు.. పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కేడర్




కు చేరవేసేందుకు మహానాడు తర్వాత కొత్త యాప్ పై టీడీపీ పేరుతో కొత్త యాప్ విడుదల చేస్తాం. కెఎస్ఎస్, బూత్, క్లస్టర్, అందరికీ ఒకే యాప్ ద్వారా కార్యక్రమాలపై సందేశాలు పంపిస్తాం. ఈనెల 18,19,20 నియోజకవర్గ స్థాయిలో మినీ మహానాడు జరుగుతుంది. 27,28, 29 కడపలో మన పెద్దపండుగ మహానాడు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలంతా ఉత్సాహంగా పాల్గొనాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు..

# అహల్యా భాయి హోల్కర్ త్రిశత జయంతి వేడుకలు

## ఆమె ముందుచూపుతో అనేక సంస్కరణలు చేపట్టారు
## నివాళి అర్పించిన దగ్గుబాటి పురంధేశ్వరి

విజయవాడ,మే15(సాక్ష్యం): ఆర్థిక శక్తిగా భారతదేశాన్ని తీసుకెళ్లాలంటే మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవాలని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. అలాంటి ఆలోచనలు ఆనాడు అహల్య భాయి హోల్కర్ ఆలోచించి వాటిని అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేశారని చెప్పారు. పరిశ్రమలకు పెట్టుబడులు రావాలంటే ఇలాంటి మౌలిక సదుపాయాలు ఎంత అవసరమో గమనించి వాటిపై ఆనాడే దృష్టి పెట్టారని అన్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అహల్యా భాయి హోల్కర్ త్రిశత జయంతి వేడుకల ఏర్పాటు-కు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు మీనాక్షి లేఖీ, బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ ..మహిళల అభివృద్ధి, వారి సంక్షేమం కోసం అహల్య భాయి హోల్కర్ చట్టసవరణలు చేశారని గుర్తుచేశారు. భర్తలు చనిపోయిన మహిళలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో భర్త ఆస్తిలో.. ఆ భార్యకు హక్కు ఉంటుందని చట్టసవరణ చేసి మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. దళితులకు భూములు కేటాయించటం వారికీ సంక్షేమం అందించటంలో అహల్య భాయి ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. 1795వ సంవత్సరం ముందే ఇవన్నీ చేశారంటే అహల్య భాయికు ఎంత ముందు చూపు ఉందో అర్థమవుతుందని తెలిపారు. చేనేత రంగం వెనుకబడుతున్న పరిస్థితుల్లో మహేశ్వర్ అనే ప్రదేశంలో వారి ఉనికిని కాపాడారని అన్నారు. మహిళల్లో ధైర్యాన్ని అహల్య భాయి నింపారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. అహల్య భాయి సేవా కార్యక్రమాల కోసం రాష్ట్ర ఖజానా నుంచి ఎప్పుడు ఒక్క రూపాయి తీసుకోలేదని దగ్గుబాటి పురందేశ్వరి గుర్తుచేశారు. పాశ్చాత్య దేశాలు మన దేశంలోని గుడులు గోపురాలపై దాడులు చేశాయని చెప్పారు. ఆలయాలను పరిరక్షించటానికి గర్భగుడి ఉండాలనే ఆలోచనలతో అహల్య భాయి నిర్మించారని అన్నారు. ఉత్తర భారతదేశం నుంచి దక్షిణ భారతదేశం



వరకు ఎన్నో ఆలయాలను అహల్యభాయి నిర్మించారని చెప్పారు. మణికర్ణిక ఘాట్లు- వ్యాపారానికి ఉపయోగపడేలా ఒక ఆలోచనతో పరిపాలన ఉండేదని అన్నారు. ఇలాంటి చాలా గొప్ప నిర్ణయాలు ఆలోచనలతో అహల్య భాయి పాలన ఉండేదని చెప్పారు. ఇలాంటి వ్యక్తుల ఆలోచన ఆదర్శంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళు_న్నారని ఉద్ఘాటించారు. 11వ ఆర్థిక శక్తిగా ఉండే భారత్.. మోదీ హయాంలో 4వ ఆర్థిక శక్తిగా ఎదిగిందని గుర్తుచేశారు. జపాన్ దేశం కంటే ఆర్థిక శక్తిగా ముందుండే రోజులు రాబోతున్నాయని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. అహల్య భాయి ఒక మహిళగా సమాజం కోసం ఎంతగానో కృషి చేశారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు, కేంద్ర మాజీ మంత్రి మీనాక్షి లేఖీ తెలిపారు. ఈ సందర్భంగా మీనాక్షి లేఖీ మాట్లాడారు. 30సంవత్సరాల పరిపాలనలో అహల్య భాయి వినూత్న ఆలోచనలతో మహారాష్ట్రను వికసిత్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు. పీశ్వాలకు ఉత్తర ప్రత్యుత్తరాలతో అహల్య భాయి చాతుర్యతను ప్రదర్శించారని చెప్పారు. మహిళ పీశ్వాలకు సైతం సమాధానం చెప్పి సమాజం కోసం అహల్య భాయి నిలబడ్డారని ఉద్ఘాటించారు. -ట్రైబల్ మహిళల అభ్యున్నతి కోసం అహల్య భాయి ఆలోచనలు చేశారని తెలిపారు. కాశీ, రామేశ్వరం, శ్రీశైలం లాంటి దేవాలయాల నిర్మాణాలను అహల్య భాయి చేపట్టారని గుర్తుచేశారు. అహల్య భాయి దూర దృష్టితోనే మందిరాల పున:నిర్మాణాలు చేపట్టారని మీనాక్షి లేఖీ పేర్కొన్నారు.



## వీరయ్య చౌదరి హంతకులకు కఠిన శిక్ష

కుటుంబ సభ్యులను పరామర్శించిన లోకేశ్

ఒంగోలు,మే15(సాక్ష్యం): ఇటీవల ఒంగోలులో దారుణ హత్యకు గురైన తెదేపా నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. యువగళం పాదయాత్ర సమయంలో తనతో పాటు-అడుగులు వేశారని, పార్టీ పటిష్టత కోసం కృషిచేసిన వీరయ్య చౌదరి దారుణహత్య బాధాకరమని అన్నారు. హత్య నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు. వీరయ్య చౌదరి కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలులోని మాజీ ఎంపీపీ నివాసానికి మంత్రి వెళ్లారు. వీరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీరయ్య చౌదరి సతీమణి, కుమారుడు, ఇతర కుటు-ంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మాజీ ఎంపీపీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా లోకేశ్ గుర్తు చేసుకున్నారు. యువగళం పాదయాత్ర సమయంలో వీరయ్య చౌదరి తనతో పాటు- అడుగులు వేశారని లోకేశ్ తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన ఆయన దారుణహత్యకు గురవడం బాధాకరమని తెలిపారు. హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్ష పడేలా చేస్తామని అన్నారు. వీరయ్య చౌదరి కుటు-ంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటు-ందని భరోసా ఇచ్చారు. కుటు-ంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లోకేశ్ వెంట మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ఉగ్ర నరసింహా రెడ్డి, బీఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు ఉన్నారు

## పర్యాటక కేంద్రంగా కొండపల్లి అభివృద్ధి

**కొండపల్లి బొమ్మలకు మరింత ఖ్యాతికి కృషి**
**ఎక్స్‌పీరియన్స్‌సెంటర్ ఏర్పాటుకు కృషి**
**అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**

విజయవాడ,మే15(సాక్ష్యం): పర్యాటకులకు మధురానుభూతిని కల్పించేలా కొండపల్లి ఖిల్లా, కొండపల్లి బొమ్మల తయారి కేంద్రాలను అభివృద్ధి చేయడంతో పాటు ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సంబంధిత అధికారులకు తెలిపారు. కొండపల్లి బొమ్మల తయారీ కాలనీ వద్ద ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు, కొండపల్లి ఖిల్లా అభివృద్ధి పై గురువారం కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పర్యాటకుల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మక కొండపల్లి బొమ్మల తయారీ కేంద్రం, కొండపల్లి ఖిల్లాలను పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందేందుకు అపార అవకాశాలున్నాయన్నారు. కొండపల్లిలో సుమారు 400 సంవత్సరాలకు పైగా రాజస్థాన్‌కు చెందిన హస్త కళాకారులు అత్యంత కళానైపుణ్యంతో తయారు చేసిన బొమ్మలకు జాతీయ అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభించిందన్నారు. కొండపల్లి పరిసర ప్రాంతాలలో లభ్యమయ్యే తెల్ల పొణికి చెక్కతో రూపొందించే కొండపల్లి బొమ్మలకు మరింత ప్రాచుర్యం కల్పించి కళాకారులను ప్రోత్సహించడం ద్వారా జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా శతాబ్దాల చారిత్రక వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మల విశిష్టతను పర్యాటకులకు చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. భవనంలో మౌలిక వసతులను అభివృద్ధి చేసి, సుందరీకరణ పనులు చేపట్టి ఆకర్షణీయంగా తీర్చిదిదేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొండపల్లి బొమ్మ చారిత్రక వైభవం, బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్ల పొణికి చెక్క గురించి అత్యంత ప్రాచుర్యం పొందిన బొమ్మల గురించిన విశేషాలను పర్యాటకులకు కళ్లకు కట్టినట్లుగా తెలియజేసి ప్రత్యక్ష అనుభూతి పొందేలా పర్యాటకులకు వివరించేందుకు ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఎంతో దోహదగపడుతుందన్నారు. కొండపల్లి బొమ్మల కాలనీ నుండి ఖిల్లా వరకు ఉన్న మెట్ల మార్గాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులకు అనువుగా తీర్చిదిద్దాలన్నారు. కొండపల్లి వద్ద పర్యాటకులు ట్రెక్కింగ్ నిర్వహించుకునేలా తగ్గిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం ఆథారిటీ ఛీఫ్ మార్కెంటింగ్ ఆఫీసర్ ఎస్. పద్మారాణి, టూరిజం కన్సల్‌టెంట్ సాహితి, జిల్లా పర్యాటక అధికారి ఏ. శిల్ప, ఏపి టూరిజం డవలప్‌మెంట్ కార్పోరేషన్ డిఇ శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లభ్యం కాని మాజీమంత్రి కాకాణి ఆచూకీ

రెండు నెలలుగా ముమ్మరంగా గాలింపు

నెల్లూరు,మే15(సాక్ష్యం): మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కోసం పోలీసులు గాలింపు కొనసాగిస్తున్నారు. క్వార్జ్ కేసులో రెండు నెలలుగా కాకాణి తప్పించుకుని తిరుగుతున్నారు. దీంతో హైదరాబాద్, బెంగళూర్‌లో నెల్లూరు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కాకాణి బంధువుల ఇళ్లు, ఫాంహౌజ్‌లలో గాలిస్తున్నారు. మరోవైపు క్వార్జ్ కేసులో మరో 12 మందికి పోలీసులు నోటీ-సులు ఇచ్చారు. క్వార్జ్ కేసులో మాజీ మంత్రి కాకాణి ఏ4గా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి గతంలో హైకోర్టును ఆశ్రయించి బెయిల్ పొందే ప్రయత్నాలు చేశారు. అయితే ఆ ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు. దాంతో రెండు నెలలుగా మాజీ మంత్రి పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్నారు. హైదరాబాద్‌లో కొద్దిరోజులు, బెంగళూర్‌లో కొన్నాళు ఉంటూ పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్నట్లు- తెలుస్తోంది. కనీసం ఇంట్లో వాళ్లకు కూడా వాట్సప్ కాల్ మాట్లాడనట్లు- సమాచారం. నెల్లూరు రూరల్ డీఎస్పీ శ్రీనివాస్ నేతృత్వంలో రెండు పోలీసు బృందాలు బెంగళూరులో పెద్ద ఎత్తున్న విస్తృతంగా జల్లెడపడుతున్నాయి. రి-టైర్డ్ ఐఆర్ఎస్ అధికారికి సంబంధించిన ఇళ్లల్లోనే కొంతకాలం వరకు తలదాచుకున్నట్లు- సమాచారం. దీంతో పోలీసులు అక్కడ కూడా తనిఖీలు చేపట్టారు. బెంగళూరులోని కాకాణి స్నేహితులు, బంధువులకు సంబంధించిన ఇళ్లు, ఫాంహౌజ్‌లు, గెస్ట్‌హౌజ్‌లలో కూడా పోలీసులు జల్లెపడుతున్నారు. కాకాణి కోసం గాలింపు ముమ్మరం చేశారు. మరోవైపు హైదరాబాద్‌లో కూడా రెండు పోలీసు బృందాలు కాకాణి కోసం ముమ్మరంగా గాలిస్తున్నాయి. అంతేకాకుండా ఈ కేసుకు సంబంధించి పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ సాగిస్తున్నారు. ఈ క్రమంలో సుప్రజ అనే మహిళ అకౌంట్‌లోకి భారీ ఎత్తున కోట్లాది రూపాయలు ట్రాన్సాక్షన్స్ జరిగినట్లు- గుర్తించారు. ఆమె ఇంటికి కూడా పోలీసులు వెళ్లి నోటీ-సులు ఇచ్చేందుకు ప్రయత్నించారు. అయితే ఆమె నోటీ-సులు తీసుకోకపోవడంతో ఇంటి గోడకు నోటీ-సులు అంటించారు. అలాగే ఈ కేసులో 12 మందిని పోలీసులు గుర్తించారు. అందులో కాకాణి అల్లుడు కూడా ఉన్నారు. వీరందరికీ నోటీ-సులు ఇచ్చేందుకు వెళ్లగా.. వారు లేకపోవడంతో ఇంటి గోడలకు నోటీ-సులు అంటించి వస్తున్నారు. రెండు మూడు సార్లు నోటీ-సులు ఇచ్చాక వారు స్పందించకపోతే వారందరినీ కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రస్తుతం క్వార్జ్ కేసు విచారణ చాలా వేగవంతంగా సాగుతోంది. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాలతో పోలీసులు బృందాలు యాక్టివ్‌గా పనిచేస్తూ గతంలో కంటే కూడా గాలింపును ముమ్మరం చేశాయి. ఏ క్షణమైనా కాకాణి గోవర్ధన్‌ను అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నట్లు- ప్రచారం జరుగుతోంది.

## విజయవాడ శ్మశానవాటిక కేసు

విజయవాడ,మే15(సాక్ష్యం): విజయవాడ అజిత్ సింగ్ నగర్ పోలీసులు... స్మశాన వాటిక అభివృద్ధికై- శాంతియుతంగా ఆందోళన చేస్తున్న సిపిఎం, తెలుగుదేశం కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసును విచారించి ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ కోర్టు, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గురువారం కేసును కొట్టివేస్తూ, 13 మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పునిచ్చారు. విజయవాడ అజిత్ సింగ్ నగర్‌లోని హిందూ స్మశాన వాటిక అభివృద్ధి చేయాలని, దెబ్బతిన్న రేకుల షెడ్డు పునర్ నిర్మించాలని, దహన సంస్కారాలైనా సక్రమంగా జరుపుకునే అవకాశం కల్పించాలని కోరుతూ ... 2022 సంవత్సరం అక్టోబర్ 7వ తేదీన సిపిఎం ఆధ్వర్యంలో శాంతియుతంగా ధర్నా నిర్వహించారు. దహన సంస్కారాలు నిర్వహించే రేకుల షెడ్డు దెబ్బతిని రేకులన్నీ పోయాయి. వర్షంలోనే దహన సంస్కారాలు చేసుకోవలసిన దుస్థితి ఏర్పడింది. దహన సంస్కారాలకు అటంకం కలుగుతున్నది. అనేక నెలలుగా విజ్ఞప్తులు, ఆందోళనలు చేసినా ఆనాటి వైసిపి ప్రభుత్వం, నగరపాలక సంస్థ ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదు. గత్యంతరం లేక స్మశాన వాటిక వద్ద సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు, రాష్ట్ర కమిటీ- సభ్యుడు కాశీనాథ్, సెంట్రల్ సిటీ- నాయకులు రమణారావు, దుర్గారావు తదితరుల నేతృత్వంలో ఆందోళన నిర్వహించారు. నాటి వైసిపి ప్రభుత్వం స్మశాన వాటిక అభివృద్ధి చేయకపోగా, శాంతియుతంగా నిరసన తెలిపిన సిపిఎం, కార్యకర్తలపై అక్రమ కేసులు మోపింది. గత మూడు సంవత్సరాల నుండి 13 మంది నేతలు, కార్యకర్తలు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. తెలుగుదేశం నేతలు ప్రత్యేకంగా ఆందోళన చేయగా వారిపై కూడా కేసు నమోదు చేశారు.

# రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు

**76 ప్రాజెక్టుల ద్వారా రూ.4,95,796 కోట్ల పెట్టుబడులు**
**4,50,934 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు**
**ఎస్‌పిబి సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి**

అమరావతి,మే15(సాక్ష్యం): రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి వేగంగా అడుగులు పడుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం పాలసీలతో పెట్టు-బడులకు దేశ, విదేశీ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. ఇప్పటి వరకు ఆరు ఎస్ఐపీబీల్లో 76 ప్రాజెక్టుల ద్వారా రూ.4,95,796 కోట్ల పెట్టు-బడులకు ఆమోదం తెలిపామని వీటి ద్వారా 4,50,934 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఒప్పందాలు చేసుకున్న సంస్థల పనుల పురోగతిపై డాష్ బోర్డు ద్వారా పర్యవేక్షణ జరగాలన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 6వ ఎస్ఐపీబీ సమావేశం ముగిసింది.

19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.33వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. దాదాపు 35 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పెట్టుబడులకు సమావేశంలో ఆమోదం



లభించింది. ఎనర్జీ, టూరిజం, ఐటీ-, ఎలక్ట్రానిక్స్ శాఖలకు సంబంధించి పెట్టుబడులు పెట్టేందుకు వివిధ సంస్థలు ముందుకువచ్చాయి.రాష్ట్రంలో పెట్టుబడుల కోసం ముందుకొచ్చి ఒప్పందాలు చేసుకున్న సంస్థలకు సంబంధించి... ప్రాజెక్టుల శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు అధికారులు నిరంతర పర్యవేక్షణ జరపాలని సూచించారు. ప్రతి ప్రాజెక్టు పురోగతిని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. ఆయా సంస్థల పెట్టు-బడులు, క్షేత్రస్థాయి పనుల స్థితిగతులను తెలుసుకునేందుకు డాష్ బోర్డు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. టూరిజం సెక్టార్‌లో హోటళ్లు, గదుల కొరత ఉందన్న ముఖ్యమంత్రి.. పెద్దఎత్తున హోటల్ రూమ్‌లు వస్తే పర్యాటకానికి ఊపు వస్తుందని వ్యాఖ్యానించారు. 50 వేల రూమ్‌లు అందుబాటు-లోకి తేవాలి అనేది తమ ముందున్న లక్ష్యమని తెలిపారు. హోటల్ రూమ్‌ల ధరలు అందుబాటు-లో ఉంటే పర్యాటకులు ఆయా ప్రాంతాల్లో బస చేస్తారని వెల్లడించారు. ఈ సమావేశానికి మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అచ్చెన్నాయుడు, కందుల దుర్గేశ్, వాసంశెట్టి సుభాష్, సీఎస్ కె. విజయానంద్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఆపరేషన్ సిందూర్ విజయం

**5వేల మందితో నేడు తిరంగా ర్యాలీ.. ర్యాలీలో పాల్గొననున్న సిఎం చంద్రబాబు**
**ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్**

అమరావతి,మే15(సాక్ష్యం): పహల్గామ్‌లో భారతీయులపై పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడికి ప్రతికారంగా భారత సైన్యం పాకిస్థాన్‌పై చేసిన ఆపరేషన్ సిందూర్ విజయం కావాడాన్ని కీర్తిస్తూ విజయవాడ నగరంలో ఐదు వేల మందితో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ర్యాలీకి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా హాజరుకానున్నారని ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని కీర్తిస్తూ 16వ తేదీ శుక్రవారం విజయవాడలో నిర్వహించనున్న తిరంగా ర్యాలీ నిర్వహణపై గురువారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పహల్గామ్‌లో భారతీయులపై పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడికి ప్రతికారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 16వ తేదీ సాయంత్రం ఐదు వేల మందితో భారత్ మాతాకు జై అంటూ నగరం మారుమ్రోగేలా తిరంగా ర్యాలీని నిర్వహించడం జరుగుతుందన్నారు. ర్యాలీకి రాష్ట్ర



ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ఉన్నతాధికారులు హాజరవుతారన్నారు. 16వ తేదీ సాయంత్రం 5 గంటలకు స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి తిరంగ ర్యాలీ బయలు దేరి బెంజ్‌సర్కిల్‌కు చేరుకుంటుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు 500 మీటర్ల జాతీయ పతాకాన్ని చేతబూని ర్యాలీలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలన్నారు. డిజె సౌండ్ సిస్టమ్ ద్వారా జాతీయ సమైఖ్యత సమగ్రతను చాటే విధంగా జాతీయ గీతాలను వినిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ర్యాలీతో పాటు ముఖ్య కూడలి లో తప్పెటగుళ్ళు, గరగర నృత్యాలు, డప్పు వాయిద్యాలు, నృత్య ప్రదర్శనలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ర్యాలీలో పాల్గొనే ప్రతి ఒక్కరికి జాతీయ జెండాను అందజేసేలా చూడాలన్నారు. ర్యాలీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చల్లని త్రాగునీటి సౌకర్యం, తాత్కాలిక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అద్భుత పోరాట పటిమ చూపిన భారత త్రివిద దళాల సైన్యాధికారులు, సైనికులను కీర్తిస్తూ నిర్వహించే తిరంగా ర్యాలీ విజయవంతం చేసేందుకు నగర పౌరులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం, ఆర్‌డివో కానూరి చైతన్య, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల్లో చైతన్యంతోనే దోమల నివారణ

విజయవాడ,మే15(సాక్ష్యం): దోమల నియంత్రణ ద్వారానే డెంగ్యూ వ్యాధిని ఆరికట్టగలుగుతామని అధికారులు, ప్రజల భాగస్వామ్యంతోనే దోమల నివారణ చర్యలు చేపట్టి ప్రాణాంతక డెంగ్యూ వ్యాధి ప్రబల కుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ఈనెల 16 తేదీ జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డెంగ్యూ వ్యాధి నివారణకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నగర పాలక సంస్థ, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ అధికారులతో గురువారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుండి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి అనంతరం అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు.

కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దోమల నియంత్రణ ద్వారానే డెంగ్యూ వ్యాధిని ఆరికట్టగలుగుతామన్నారు. దోమల నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా సంబంధిత అధికారులు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు దోమల ద్వారా సంక్రమిస్తాయని, డెంగ్యూ వ్యాధి ఈడిస్ ఈజిప్ట్ దోమ కాటు ద్వారా సంక్రమిస్తుందని దోమలు వ్యాప్తిచెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోనేలా ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు.



ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువైన దోమల ద్వారా మలెరీయా ఫైలేరియా డెంగీ, చికున్ గున్యా, మెదడు వాపు, వంటి వ్యాధులు వ్యాప్తిస్థాయన్నారు. నివాస పరిసరాల ప్రాంతాలలో సాధారణంగా ఆనాఫిలస్, క్యూలెక్స్, ఏడిస్, మాన్సోనియా, ఆర్మిజరిస్ దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. డెంగ్యూ వ్యాధిని వ్యాప్తిచేసే ఆడ దోమ ఉదయం, సాయంత్ర వేళల్లో చెమట పట్టే శరీర భాగాలపై కుట్టి రక్తాన్ని పీల్చుకొని నిల్వ ఉన్న నీటి పై గుడ్లను పెట్టి సంతానోత్పత్తి చేసుకొంటాయన్నారు. ప్రజలు ఉదయం సాయంత్రం వేళల్లో కిటికీలను మూసి ఉంచుకోవడం ద్వారా దోమలు ఇంట్లోకి రాకుండా చూసుకోవాలనన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో మాత్రమే డెంగ్యూ దోమలు సంతానోత్పత్తి చేసేందుకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ ఇంటిలో, ఆరుబయట నీటి నిల్వలు లేకుండా పొడిగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా డెంగ్యూ వ్యాధిని అరికట్టేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అధిక జ్వరం, తలనొప్పి. కంటి వెనుక భాగంలో నొప్పి, కండరాల నొప్పి, చర్మంపై గుండ్రటి మచ్చలు వంటి లక్షణాలు ఉన్న వారికి వెంటనే డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలన్నారు. డెంగ్యూ పరీక్షలను ప్రైవేట్ ఆసుపత్రులలో కాకుండా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గల ప్రత్యేక ల్యాబ్ ద్వారా పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో కాలువలు కొండల కారణం వలన దోమల బెడద ఎక్కువగా ఉంటుందని నగర పాలక సంస్థ, జలవనరుల శాఖ అధికారుల సమన్వయంతో ఎప్పటికప్పుడు కాలువులను శుభ్రపరచి మురుగు నీటి నిల్వలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. యాంటీ లార్వా ఆపరేషన్ ప్రక్రియను ప్రతి సచివాయాలనికి అనుసంధానించాలని అన్నారు. అధికారులు ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులు బాగస్వామ్యంతో నగరాన్ని దోమల రహిత నగరంగా తీర్చిదిద్ది డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జూన్, జూలై మాసాలలో వర్షాలు పడే సమయంలో వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పూల కుండీలు, ఖాళీడబ్బాలు, టైర్లు, ప్లాస్టిక్ సీసాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమల నివారణకు అధికారులు తీసుకుంటున్న చర్యలకు ప్రజల సహకారం అవసరమని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మలేరియ అధికారి వి. మోతిబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. యం సుహాసిని, వైద్య ఆరోగ్య శాఖ, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అల్వాల్ - పల్లవి మోడల్ స్కూల్ విజయ కేతనం





**సికింద్రాబాద్, సాక్ష్యం మే 15....** 2024-2025 విద్యా సంవత్సరానికి %జదీూజు% బోర్డు పరీక్షలో 10, 12వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించింది పల్లవి మోడల్ స్కూల్ - అల్వాల్-10, 12వ తరగతి %జదీూజు% బోర్డు పరీక్షలో 100 శాతం ఉత్తీర్ణత శాతం సాధించడం ద్వారా విద్యా రంగంలో తనదైన ప్రత్యేకతను చాటుకుంది. ఈ అత్యుత్తమ ఫలితాలు విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్యం యొక్క అంకితభావం, కృషికి నిదర్శనం. ప్రిన్సిపాల్ విద్యాధరి సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో పాఠశాల నాణ్యమైన విద్యను మరియు అద్భుతమైన ఫలితాలను అందించే ప్రతిభను నిరూపించింది. సైన్స్ స్ట్రీమ్కు చెందిన సంహిత పొల్లాడి మరియు కునాల్ మంధాన...97.2 శాతం మార్కులతో టాపర్స్ నిలిచారు, కామర్స్ విభాగానికి చెందిన అర్చిత 95.4 శాతం మార్కులతో టాపర్ గా నిలిచారు. అదేవిధంగా హ్యూమానిటీ విభాగానికి చెందిన హర్ట్ ప్రీత్ సంధు 92.4 శాతం మార్కులతో టాపర్ గా నిలిచారు. 10వతరగతిలో 100 శాతం ఉత్తీర్ణత శాతంతో పాటు విద్యార్థులు పమేర.శ్రీహిత రావు 98.6 శాతం, రాచభట్టుని వైష్ణవ్ 98 శాతం,మహంకాళి ఉమాంగ్ 98 శాతం, మార్కులతో తమ బోర్డు పరీక్షలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. అత్యధిక శాతం విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో 90 శాతం మార్కుల కంటే ఎక్కువ శాతం సాధించి, పల్లవి మోడల్ స్కూల్ అల్వాల్ విజయ పరంపరను కొనసాగించి విజయకేతనం ఎగరేశారు. ఛైర్పర్సన్, ఎం. కొమరయ్య విద్యార్థులను,ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందించారు.సిఇఒ, ఎం. యశస్వి యువ విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల అద్భుతమైన విజయానికి పాఠశాల వాతావరణం ఆనందోత్సాహాలతో నిండిపోయింది.పల్లవి మోడల్ స్కూల్ అల్వాల్లో అందించిన నాణ్యమైన విద్యకు మరియు నిరంతరం విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వడం వలననే ఈ విజయం సాధించారని విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల ప్రిన్సపాల్ ను, ఉపాధ్యాయులను అభినందించారు.ప్రిన్సిపాల్ విద్యాధరిగారు పాఠశాల విద్యార్థులందరూ వారి భవిష్యత్ ప్రయత్నాలలో విజయం సాధించాలని ఆశిస్తూ, అద్భుతమైన ఫలితాలు సాధించినందుకు గ్రేడ్ 10 మరియు 12వ తరగతి విద్యార్థులందరికీ అభినందనలు తెలియచేశారు.

## శివయ్య ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి

వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకున్న నీలం మధు దంపతులు
వేదాశీర్వచనం అందించిన ఆలయ అర్చకులు



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 15 మే** ఆ శివయ్య కృపా కటాక్షలతో ప్రజలంతా సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం తమ 21వ సంవత్సర పెళ్ళి రోజును పురస్కరించుకొని నీలం మధు దంపతులు శ్రీశైలంలోని శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అర్చకులచే వేదఆశీర్వచనం అందుకున్నారు, ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ శివుని ఆరాధనతో ఆ శివుడి కృపాకటక్షలు లభిస్తాయన్నారు. ఆ పరమశివుడి ఆశీస్సులు భక్తులందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

# అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు ఇండ్లు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

- సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యుడు...మహమ్మద్ యాకూబ్

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి...మార్క సాంబయ్య



**సాక్ష్యం న్యూస్ మే 15 తొర్రూరు ప్రతినిధి** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక గోపాలగిరి రోడ్డుకు వెళ్లే మార్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన 240 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని సిపిఎమ్ ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలతో కలిసి ధర్నాను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం తొర్రూర్ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యుడు మహమ్మద్ యాకూబ్,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మార్క సాంబయ్యలు సంయుక్తంగా మాట్లాడుతూ..పట్టణ కేంద్రంలోని స్థానిక గోపలగిరి మార్గానికి వెళ్లే రోడ్డులో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదల కోసం 240 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వకుండా పేదలను పూర్తిగా విస్మరించిందని తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తన మేనిఫెస్టో టిఆర్ఎస్ ప్రభుత్వం పేదల కోసం నిర్వహించినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను తక్షణమే పేదలకు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి 18 నెలలు అవుతున్నప్పటికీ నిరుపేదలకు పంచకుండా చోద్యం చూడడం ఎంతవరకు సమంజసమని పేర్కొంటూ ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అర్హులైన నిరుపేదలను గుర్తించి తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని కోరుతూ నిరుపయోగంగా ఉన్నటువంటి ఈ ఇళ్లలో అసాంఘిక కార్యక్రమాలు, మందుబాబులకు అడ్డగా మారిందని ఆరోపిస్తూ సంబంధిత అధికారులు వెంటనే డబుల్ బెడ్ రూములను అర్హులైన నిరుపేదలకు పంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇళ్లను పంచని లేనియెడల దశలవారీగా సిపిఎం ఆధ్వర్యంలో నిరుపేదలను ఐక్యం చేసి ధర్నాలను,రాస్తారోకోలను చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు దోనక దర్గయ్య,సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యుడు రవి,నిరుపేద అర్హులు శ్రీలత,శోభ,వరలక్ష్మి, షమీనా, శ్రీరామ్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గునిగంటి బుచ్చాలు చిత్రపటం ఎదుట నివాళులు అర్పించిన పిఎసిఎస్ చైర్మన్



**.సాక్ష్యం న్యూస్ మే 15 దంతాలపల్లి ప్రతినిధి** మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం గుండంరాజుపల్లి గ్రామంలో నిన్న మరణించిన గునిగంటి బుచ్చాలు చిత్రపటం ఎదుట నివాళులు అర్పించి వారి కుమారులు సిపిఎం జిల్లానాయకులు గునిగంటి రాజన్న, జగన్, మోహన్, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ లకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము వారితో పాటు టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

- బాలల పరిరక్షణ అధికారి ఎం రాంబాబు



**వనపర్తి టౌన్, సాక్ష్యం న్యూస్ మే 15** వనపర్తి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చే లక్ష్యం దిశగా అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం జరిపించాలని బాలల పరిరక్షణ అధికారి ఎం రాంబాబు విజ్ఞప్తి చేశారు. మహిళాఅభివృద్ధి శాఖ జిల్లా బాలల పరిరక్షణా విభాగం ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఉపాధి హామీ కార్మికులకు బాల్య వివాహాలు, లైంగిక వేధింపుల నిర్మూలన కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎం రాంబాబు హాజరై మాట్లాడుతూ వనపర్తి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చే లక్ష్యం దిశగా అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఎవరైనా అలా కాకుండా తక్కువ వయస్సు ఉన్న బాలికకు బాలురులకు పెళ్లి చేయాలని చూస్తే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయబడుననీ హెచ్చరించారు. పిల్లలకు మంచి స్పర్శ, చెడుస్పర్శ వాటిపైన తల్లిదండ్రులకు అవగాహన కలిగించి ఎవరైనా సరే పిల్లలతో దురుద్దేశం గా ప్రవర్తించినట్లు తెలిస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వాలని పేర్కొన్నారు. అదే విధంగా అనాథ పిల్లలకు దుర్గాబాయి దేశముక్ కు కళాశాలలో పాలిటెక్ పాలిటెక్నిక్ ఎగ్జామ్ రాయకుండా నేరుగా ప్రవేశాలు కల్పించబడునని చెప్పారు. ఎవరైనా బాలలు ఆపదలో రక్షణ, సంరక్షణ అవసరం ఉంటే వెంటనే జిల్లా బలాల పరిరక్షణా విభాగం 1098 టోల్ ఫ్రీ నంబర్ కి సంప్రదించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సాయి ఈశ్వరి, బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది, ఉపాధి హామీ పథకం కార్మికులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్



**గద్వాల సాక్ష్యం న్యూస్ మే 15** జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటూ అధికారులు పూర్తి నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,వివిధ శాఖల అధికారులతో కలసి పాల్గొని రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. బీచుపల్లి నుంచి పుల్లూర్ జంక్షన్ వరకు ప్రమాద ప్రాంతాలను బ్లాక్ స్పాట్ గుర్తించి,వాటిపై సోమవారం నాటికి పోలీసు,జాతీయ రహదారుల అధికారులతో సంయుక్త పరిశీలన జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎర్రవల్లి నుండి గద్వాల వరకు ప్రమాద సూచిక బోర్డులు,హెచ్చరికల గుర్తులు,కల్వర్టుల మరమ్మతులు చేయాలని ఆర్ అండ్ బి శాఖను ఆదేశించారు.గద్వాల నుంచి రాయచూర్ మార్గంలో ఉన్న స్పీడ్ బ్రేకర్లు ఎత్తుగా ఉండటంతో ప్రమాదాలకు అవకాశమున్నదని,వాటిని ప్రమాణాలతో అనుగుణంగా సవరించాలని, వాహనదారులకు భద్రతతో పాటు సౌలభ్యం కలిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద రాత్రి వేళల్లో సరైన వెలుతురు,స్పష్టమైన సైన్‌బోర్డులు,బారికేడింగ్ ఉండేలా చూడాలని ఆదేశించారు. చెక్ పోస్ట్ ల వద్ద వాహనదారులకు ఇబ్బంది కలగకుండా రోడ్డు సమతలంగా ఉండేలా, పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ మంచి వాతావరణం కల్పించాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. అవసరం మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలను మరమ్మతులు చేపట్టాలని అన్నారు.రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు పోలీసు అధికారులే కాకుండా సంఘటన స్థలానికి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కూడా హాజరయ్యేలా చూడాలని, దీనివల్ల ప్రమాదానికి గల కారణాలు విశ్లేషించుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన నివారణ చర్యలు తీసుకొనుటకు వీలు కలుగుతుందన్నారు. తాత్కాలిక మరమ్మతుల కొరకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. హైవే పక్కన, జములమ్మ రోడ్డులో ఉన్న మద్యం దుకాణాలు,ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ఎక్సైజ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ప్రమాదాల ప్రాంతాలలో వెంటనే అంబులెన్సులు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. పోలీస్, ఆర్ %డ% బీ,ఆర్ %డ% బి,పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల వంటి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పీ మొగలయ్య, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి,పంచాయతీరాజ్ పి.ఆర్ దామోదర్ రావు,జిల్లా రవాణా అధికారి వెంకట్ రమణ రావు,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సిద్దప్ప, జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్ హిమాన్షు గుప్త ,ఎక్సైస్,పోలీస్, పంచాయతీ రాజ్,ఆర్ అండ్ బి డి.ఈ లు, ఎ.ఈలు,తదితరులు, పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

- గుర్తుతెలియని వాహనం ఢీ
ఒకరు మృతి మరో ఇద్దరికి తీవ్రగాయాలు







**అలంపూర్ డివిజన్ .సాక్ష్యం న్యూస్ మే 15** ఇటిక్యాల ఎస్ ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఐజ మండలం గురుదొడ్డి గ్రామానికి చెందిన హుస్సేన్ రెడ్డి తన భార్య తిమ్మమ్మ పిల్లలతో కలిసి హుస్సేన్ రెడ్డీ చెల్లెలి ఊరు వనపర్తి జిల్లా గంగారం గ్రామానికి వెళుతుండగా ఉదయం 5 గంటల సమయములో టి ఎస్ 33 8715 బైక్ మీద వెళుతుండగా మార్గమధ్యలో ఎన్ హెచ్ 44 హైవే జింకలపల్లి స్టేజి రోడ్డు మీద వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో పొద్దునే ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.దీనిలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. హుస్సేన్ రెడ్డికి,తన కుమారునికి తీవ్ర గాయాలు కాగా ఎమర్జెన్సీ ట్రీట్మెంట్ కొరకు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.భార్య తిమ్మమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. హుటాహుటిన హైవే అంబులెన్స్ లో గద్వాల ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి ఒక కొడుకు కూతురు ఉన్నారు. మృతురాలు అన్న దేవేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు దర్యాప్తు చేయడం జరిగిందని ఎస్ ఐ,వెంకటేష్ తెలపడం జరిగింది.

## కాళేశ్వరం ప్యాకేజీ 22 కెనాల్ పనులకు ప్రభుత్వం 23.15 కోట్ల నిధులు మంజూరు

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి సాక్ష్యం న్యూస్ మే 15** గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ సీఈఓ శ్రీనివాస్, ఎల్లారెడ్డి ఈ ఈ మల్లేష్ లు కలిసి భూసేకరణ పనులపై కలెక్టర్ తో చర్చించారు. కెనాల్ పనులకు 316 ఎకరాలకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకా 97 ఎకరాలు అవార్డ్ స్టేజీ లో ఉన్నందున రైతులకు చెల్లింపులు చేయుటకు కలెక్టర్ ను ఇంజనీరింగ్ అధికారులు కోరారు. సబ్ డివిజన్ రికార్డు స్టేజిలో 203 ఎకరాలు ఉన్నందున అట్టి దానిని అవార్డు స్టేజీ కి తీసుకువెళ్ళడానికి ఆర్డీఓ కు సూచిస్తూ భూ సేకరణ పనులు త్వరగా చేసే విధంగా కలెక్టర్ ఆదేశించారు.

## రైతుల నుండి ధాన్యాన్ని తొందరగా సేకరించాలని కలెక్టర్ ఆదేశం

**కామారెడ్డి టౌన్ సాక్ష్యం న్యూస్ మే 15** 2024-25 రబీ సీజన్లో కామారెడ్డి జిల్లాలో 3.17 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుంచి సేకరించామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మొత్తం రూ.735 కోట్ల విలువైన ధాన్యాన్ని 58,655 మంది రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో కామారెడ్డి జిల్లా తృతీయ స్థానంలో ఉందన్నారు. ఇప్పటికే 90 శాతం ధాన్యం కొనుగోలు పూర్తయిందన్నారు. గతేడాది కంటే ఈసారి కొనుగోలు 40 శాతం అధికమైందని వివరించారు.



## అల్వాల్‌లోని చిన్న రాయుని చెరువును సందర్శించిన ఎమ్మెల్యే



**అల్వాల్ సర్కిల్ మే 15 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, నంది కంటి శ్రీధర్, జిహెచ్ఎంసి, ఇరిగేషన్, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బి, రెవెన్యూ అధికారులు లతో కలిసి అల్వాల్ లోని చిన్నరాయుని చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు చెరువుకు సుందరీకరణ, అలుగు మళ్లింపు, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువును సుందరంగా తీర్చిదిద్దుతామని, నాలా, వరద, మురుగు నీరు మళ్లింపు పనులు, తదితర సమస్యలను సంబంధించిన అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్ఎఫ్ మెదక్ ప్లాంట్‌లో కార్మిక సంఘం మే 28ఎన్నికలు



**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఎంఆర్ఎఫ్ మే 28 కార్మిక సంఘం ఎన్నికల కెపిఎస్ యూనియన్ అధ్యక్షులు కొత్త గొల్ల చంద్రశేఖర్: కెపిఎస్ యూనియన్ అధ్యక్షుడు కొత్తగొల్ల చంద్రశేఖర్ : ఏంఆర్ఎఫ్ కంపెనీ మెదక్ ప్లాంట్ లో కార్మిక సంఘం ఎన్నికలు ఈ నెల 28న నిర్వహించడానికి కార్మిక శాఖ సిద్ధంగా ఉందని కేపీ ఎస్ కార్మిక సంఘం అధ్యక్షుడు కొత్త గొల్ల చంద్ర శేఖర్ తెలిపారు. గురువారం సంగారెడ్డిలో డిప్యూటీ లేబర్ కమిషనర్ రవీందర్ రెడ్డి ని కలిసిన అనంతరం కేపీ ఎస్ యూనియన్ అధ్యక్షుడు కొత్తగొల్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ మెదక్ ప్లాంట్లో ఈనెల 28న జరిగే ఎన్నికల్లో కేపీఎస్ ను గెలిపించాలని కార్మికుల హక్కుల కోసం కెపిఎస్ యూనియన్ పనిచేస్తుందని చెప్పారు. ఈ నెల 27వ తేదీన ఏం ఆర్ ఆఫ్ మెదక్ ప్లాంట్ కార్మికుల తో ఎన్నికల ప్రచారం కోసం కంపెనీ ముందు గేట్ మీటింగ్ ఉంటుందని కార్మికులు సమావేశానికి పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. కార్మికులు టైగర్ గుర్తు పై ఓటేసి కే పి ఎస్ యూనియన్ ను గెలిపించాలని కోరారు. కెపిఎస్ కు ఏఐటీయుసీ మద్దతు తెలపాలని అన్నారు.

## చిలిపిచేడ్ మండలంలోని ఇందిరమ్మ గృహ నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 15 మే** చిలిపిచేడ్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు గతంలో మంజూరు చేసి వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న వాటిని క్షేత్రస్థాయిలో లబ్ధిదారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల సొంతింటి కల సాకారం చేసేందుకు గాను ఇందిరమ్మ ఇళ్లను అందిస్తోందని త్వరితగతిన ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సహదేవ్, ఎంపీడీవో సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా బస్తీలలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే



**కంటోన్మెంట్ మే 15 (సాక్ష్యం న్యూస్)** నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న బస్తీల పర్యటనలో భాగంగా కంటోన్మెంట్ వార్డ్ 3, మడ్ ఫోర్ట్, చర్చ్ లైన్ రోడ్, శ్రీరామ్ నగర్, అంబేద్కర్ నగర్, గాంధీ నగర్ లలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పర్యటించారు. బస్తీలలో కలియ తిరుగుతూ స్థానికులతో మాట్లాడుతూ సమస్యల గురించి ఆరా తీశారు. ఎమ్మెల్యే. ముఖ్యంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో పై అంతస్తు వాళ్లకి మంచి నీళ్లు అందడం లేదని, కరెంట్ బిల్లులు మోయలేని భారంగా ఉన్నాయని, వాటిని మాఫీ చేయాలని 2బి.యచ్.కె. లో ఉండే పేదలు కోరడం జరిగింది. అలాగే పేదలకు అందుబాటులో ఉండేలా కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని బస్తివాసులు విజ్ఞప్తి చేశారు. సమస్యలన్నిటిని సావధానంగా విన్న ఎమ్మెల్యే శ్రీగణేష్ వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి తగిన చర్యలు చేపడుతానని స్థానికులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తమ బస్తీకి వచ్చి తమ సమస్యలు తెలుసుకోవడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ బస్తీ పర్యటనలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, బస్తివాసులు పాల్గొన్నారు.

## ప్రపంచ సుందరీమణుల పర్యటన విజయవంతం చేసినందుకు అభినందనలు

– వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారద



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** 22 మంది ప్రపంచ సుందరిమణులు బుధవారం ఖిలా వరంగల్ పర్యటన కు వచ్చిన నేపథ్యంలో ఈ పర్యటన విజయవంతం చేసినందుకు కృషిచేసిన వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద పేర్కొన్నారు. ప్రపంచ సుందరిమణులు పర్యటన విజయవంతం అయ్యేలా కష్టపడి పనిచేసిన సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారులు, సహకరించిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఓరుగల్లు ఖ్యాతిని విశిష్టత ప్రపంచానికి సుందరిమణులు పరిచయం చేయబోతున్నారని ఆంధ్ర దేశాన్ని ఏక చక్రాధిపత్యం గా పాలించిన కాకతీయుల చరిత్రను దక్షిణ భారత దేశం లో తొలి మహిళా పాలకురాలిగా విశిష్టత గడించిన రాణి రుద్రమ దేవి పరాక్రమాన్ని పేరిని నృత్య ప్రముఖాన్ని కళ్ళకు కట్టినట్లుగా ప్రదర్శించారని కలెక్టర్ కొనియాడారు.

## రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమం విద్యా ప్రగతి పై పెద్దపీట



**మెదక్ జిల్లా ప్రతినిధి 15 మే సాక్ష్యం న్యూస్** తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ మిస్టర్ తారిఖ్ అన్సారీ సాహబ్ తెలిపారు. గురువారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేసిన మైనారిటీ కమిషన్ చైర్మన్ మిస్టర్ తారిఖ్ అన్సారీ సాహబ్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో మైనారిటీ సంక్షేమం, విద్యా ప్రగతిని కమిషన్ సభ్యులు కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మైనారిటీ సంక్షేమ శాఖ కళాశాలలు, పాఠశాలల్లో పదవ తరగతి ఇంటర్మీడియట్ ఉత్తమ ఫలితాలు సాధించిన పోస్టర్స్ ను తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ మిస్టర్ తారిఖ్ అన్సారీ, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్ తో కలిసి ఆవిష్కరించారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**అల్వాల్ సర్కిల్ మే 15 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని వెంకటాపురం 135 డివిజన్ కానాజీ గూడ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్, నంది కంటి శ్రీధర్ లతో కలిసి ప్రారంభించారు. కానాజిగూడ సర్కిల్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరేష్, సదానంద్, కన్నా, శ్రీనివాస్, పవన్, రామకృష్ణ, ప్రభాకర్, డేవిడ్, జమందర్, సురేష్, రాము, రాజు, ప్రశాంత్ రెడ్డి, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం ఎగుమతిలో లారీల సంఖ్య పెంచి రైతులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశం



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 15 మే** గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి సురేష్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ జగదీష్, లారీ కాంట్రాక్టర్లతో ధాన్యం ఎగుమతి లారీలు సంఖ్య పెంపుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటకు మద్దతు ధరను కల్పిస్తూ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తుందని , లారీ కాంట్రాక్టర్లు ఎక్కువ లారీలను పంపి కొనుగోలు కేంద్రాల ధాన్యాన్ని లోడింగ్ చేసుకుని మిల్లులకు తరలించాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు,రైతులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సీబీఎస్సీ తరగతి బోర్డు పరీక్షలలో ఇండస్ యూనివర్సల్ స్కూల్ విద్యార్థిని హవా



**సికింద్రాబాద్, సాక్ష్యం మే 15...** హైదరాబాద్ లోని ఇండస్ యూనివర్సల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న నిషికా చక్రవర్తి, సీబీఎస్సీ బోర్డు పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించింది. ఆమె ఫలితాల్లో 98.6 శాతం సాధించింది. నిషికా ఇంగ్లీష్, గణితం, సైన్స్‌లో 100 శాతం మార్కులు సాధించగా, హిందీలో 99శాతం, సాంఘిక శాస్త్రంలో 94 శాతం మార్కులు సాధించింది. ఈ సందర్భంగా నిషికా మాట్లడుతూ గురువుల నిరంతర మార్గదర్శకత్వం, ప్రోత్సాహానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

## సంస్కృతి పేరుతో విదేశీయుల కాళ్ళు కడగడం సిగ్గుచేటు

– బిజెపి మానుకోట జిల్లా
మాజీ ప్రధాన కార్యదర్శి..చీకటి మహేష్ గౌడ్

**సాక్ష్యం న్యూస్ మే 15 దంతాలపల్లి ప్రతినిధి** సంస్కృతి పేరుతో విదేశీయుల కాళ్ళు కడగడం సిగ్గుచేటు తెలంగాణ మహిళల



ఆత్మగౌరవానికి జరిగిన ఘోరమైన అవమానం సిగ్గుచేటు అని బిజెపి మానుకోట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి..చీకటి మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ మహిళలతో ప్రపంచ అందగత్తెల పోటీదారుల కాళ్ళు కడిగించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కొండా సురేఖ, సీతక్క స్థానిక మంత్రులుగా ఉన్న ఓరుగల్లులో విదేశీ మహిళల కాళ్లు కడిగి తెలంగాణ పరువు తీసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తర్వాత టవల్స్‌తో వారి కాళ్ళు తుడిపించిన వైనం రాణి రుద్రమదేవి, సమ్మక్క సారక్కలు, చాకలి ఐలమ్మ లాంటి వీరవనితలు పుట్టిన నెల మా ఓరుగల్లు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మహిళతో పాటు, దేశంలోని మహిళాలోకాన్ని ప్రపంచం ముందు అవమాన పరిచిందని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిందని తెలంగాణ ఆడపడుచులతో మిస్ వరల్డ్ పోటీదారుల కాళ్లు కడిగించడం తూవ్వాలతో తుడిపించడం అవమానకరమైన దుర్మార్గమైన అత్యంత హేయమైన చర్యగా భావించి యావత్ తెలంగాణ మహిళా లోకానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే క్షమాపణలు చెప్పాలని మహిళలను కోటీశ్వరులను చేస్తామని తమ కాళ్ళ మీద తాము నిలబడేలా మహిళల ఆత్మగౌరవాన్ని పెంచుతామని గొప్పగా చెప్పే ప్రభుత్వం విదేశీయుల కాళ్లు కడిగించడం ద్వారా ఈ సమాజానికి ఏం సంకేతాలు ఇచ్చారు దీనిని యావత్తు సమాజం ఖండిస్తుందని పేర్కొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి కొండ సురేఖ



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ పట్టణంలోని కృష్ణ కాలనీ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ,నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద లతో కలసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సుమారు ఏడు దశాబ్దాల క్రితం బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రభుత్వ మహిళా కళాశాలగా మంచి గుర్తింపు ఉన్న కృష్ణ కాలేజీ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవన నిర్మాణానికి అరబిందో ఫార్మా కంపెనీ ముందుకు వచ్చి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద సుమారు 5 కోట్ల రూపాయలతో మూడు అంతస్తుల్లో 15 తరగతి గతులతో పాటు 60 టాయిలెట్లను నిర్మిస్తున్నందుకు వారిని మంత్రి అభినందించారు. దీనితోపాటు ప్రభుత్వ పాఠశాలను సుమారు కోటిన్నర రూపాయల వ్యయంతో సీఎస్ ఆర్ క్రింద ప్రభుత్వ పాఠశాల నిర్మాణం త్వరలో చేపడతామని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల భవనానికి అవసరమగు మరమ్మత్తుల కొరకు తన నిధులు కేటాయిస్తానని, అందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో వరంగల్ ను రెండవ రాజధానిగా చేయుటకు గాను కృత నిశ్చయంతో ముందుకెళు తున్నట్టు తెలిపారు.

బల్దియా ఆధ్వర్యంలో శాశ్వతంగా డ్రైన్ నిర్మాణం చేపడతామని నగర మేయర్ ప్రకటించడం పట్ల మంత్రి అభినందించారు. భవిష్యత్తులో కృష్ణా కళాశాల వరద నీటి ముంపుకు గురికాకుండా శాశ్వత చర్యల్లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో రైల్వే ట్రాక్ క్రింద నుండి డ్రైన్ నిర్మాణానికి డి పి ఆర్ సిద్ధం చేయాలని, రైల్వే అధికారులతో సంప్రదించి పరిష్కారం చేస్తామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో కృష్ణా కళాశాల వరద నీటి ముంపుకు గురికాకుండా శాశ్వత చర్యల్లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో రైల్వే ట్రాక్ క్రింద నుండి డ్రైన్ నిర్మాణానికి డి పి ఆర్ సిద్ధం చేయాలని, రైల్వే అధికారులతో సంప్రదించి పరిష్కారం చేస్తామని మంత్రి తెలిపారు.

**నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ**

కృష్ణా కాలనీ కళాశాల పునర్ వైభవానికి కృషి చేస్తున్న మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.జీ డబ్ల్యూ ఏం సి తరపున డ్రైన్ నిర్మానణానికి సహకారం అందిస్తామని,

తాను కూడా 1982 క్కడే ఇంటర్ చదువుకోన్నానని గుర్తు చేసిన మేయర్ గతం లో ఆడపిల్లల చదువుకు ఇదే కళాశాల దిక్సూచిగా ఉండేదని సైన్స్ విద్యార్థులకు చక్కని ల్యాబ్ సౌకర్యం ఈ కళాశాల సొంతం అని తెలిపారు.

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ..**

మంత్రి కొండ సురేఖ ప్రత్యేక చొరవ చూపి అరవిందో ఫార్మా వారితో పలుమార్లు సంప్రదించడం వల్ల ఈరోజు సిఎస్ఆర్ కింద ఐదు కోట్ల రూపాయల తో కళాశాల భవనం నిర్మించడం సాధ్యమైందని అన్నారు. ఇతర కార్పొరేట్ సంస్థలతో సంప్రదించి త్వరలో ప్రభుత్వ పాఠశాలను కూడా సిఎస్ఆర్ క్రింద పునర్నిర్మానం చేయుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవన నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా షిఫ్టులవారీగా తరగతుల నిర్వహణకు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోనున్నట్లు తెలిపారు. కళాశాల భవన నిర్మాణాన్ని వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా అరబిందో ఫార్మా ప్రతినిధులను ను కలెక్టర్ కోరారు. భవన నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా షిఫ్టులవారీగా తరగతుల నిర్వహణకు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోనున్నట్లు తెలిపారు. కళాశాల భవన నిర్మాణాన్ని వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా అరబిందో ఫార్మా ప్రతినిధులను ను కలెక్టర్ కోరారు.అనంతరం పదవ తరగతిలో రాష్ట్రంలో ద్వితీయ ర్యాంక్ సాధించిన విద్యార్థిని మంత్రి, మేయర్, కలెక్టర్లు సన్మానించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ లు చింతాకుల అనిల్ కుమార్ కావేటి కవిత బస్వరాజు కుమార స్వామి సురేష్ జోషి, అరబిందో ఫార్మా డైరెక్టర్ సదానంద రెడ్డి, జిల్లావిద్యాధికారి జ్ఞానేశ్వర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, కళాశాల ప్రిన్సిపల్ శరదృతి, తదితరులు పాల్గొన్నారు.




# ఆమె లక్ష్యం, గమ్యం...
# ఏడు ఖండాల్లో ఏడు శిఖరాలు




**సామాన్య కుటుంబంలో పుట్టిన ఆమె అసాధారణమైన మార్గాన్ని ఎంచుకున్నారు. ఏడు ఖండాల్లోని ఏడు పర్వతాల ఆరోహణ లక్ష్యంగా సాగుతున్న ఆమె ప్రయాణం... ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నాడు అయిదో శిఖరాగ్రాన్ని చేరుకుంది. అర్జెంటీనాలోని అకాంగోవా పర్వతంపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి... 'భారత్‌మాతాకీ జైసామాన్య కుటుంబంలో పుట్టిన ఆమె అసాధారణమైన మార్గాన్ని ఎంచుకున్నారు. ఏడు ఖండాల్లోని ఏడు పర్వతాల ఆరోహణ లక్ష్యంగా సాగుతున్న ఆమె ప్రయాణం... ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నాడు అయిదో శిఖరాగ్రాన్ని చేరుకుంది. అర్జెంటీనాలోని అకాంగోవా పర్వతంపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి... 'భారత్‌మాతాకీ జై**

ఆమె లక్ష్యం, గమ్యం... ఏడు ఖండాల్లో ఏడు శిఖరాలు: సామాన్య కుటుంబంలో పుట్టిన ఆమె అసాధారణమైన మార్గాన్ని ఎంచుకున్నారు. ఏడు ఖండాల్లోని ఏడు పర్వతాల ఆరోహణ లక్ష్యంగా సాగుతున్న ఆమె ప్రయాణం... ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం నాడు అయిదో శిఖరాగ్రాన్ని చేరుకుంది. అర్జెంటీనాలోని అకాంగోవా పర్వతంపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి... 'భారత్‌మాతాకీ జై' అంటూ ఆమె చేసిన నినాదం కొండ కోనల్లో ప్రతిధ్వనించింది. రెట్టించిన ఉత్సాహంతో మరో రెండు పర్వతాల అధిరోహణకు సిద్ధమవుతున్న తెలుగు యువతి పడమటి అన్విత సాహసోపేతమైన కథ ఇది...

''పర్వతారోహణకు ధైర్య సాహసాలతోపాటు వాతావరణ పరిస్థితులను తట్టుకొనే దారుఢ్యం, ఓర్పు, సమయస్ఫూర్తి ఉండాలి. దాని కోసం నిరంతరమైన సాధన అవసరం అవుతుంది. దక్షిణ అమెరికాలోని అర్జెంటీనాలో ఉన్న అకాంగోవా పర్వతారోహణ కూడా ఎన్నో సవాళ్ళు విసిరింది. ఈ నెల (2025 జనవరి) 10వ తేదీన మన దేశంలో బయలుదేరి... 12వ తేదీన అర్జెంటీనా చేరుకున్నాను. సముద్ర మట్టానికి 6,961 మీటర్ల ఎత్తులో ఉన్న అంకాగోవా పర్వతాన్ని ఎక్కడానికి అవసరమైన డాక్యుమెంటేషన్ పూర్తి చేశాను. మా బృందంలో మొత్తం తొమ్మిదిమంది ఉన్నాం. అయిదుగురు మహిళలం, నలుగురు పురుషులు. మేము 13వ తేదీన బేస్‌క్యాంప్ నుంచి పర్వతారోహణ ప్రారంభించాం. మైనస్ 25 నుంచి మైనస్ 30 డిగ్రీల అతి శీతలమైన వాతావరణంలో, తీవ్రమైన చలిగాలుల మధ్య మా యాత్ర సాగింది. బేస్‌క్యాంపనకు, గమ్యానికి మధ్య 70 శాతం భాగం మంచుతో కప్పేసి ఉంది. మిగిలిన భాగమంతా జారుడుగా ఉన్న రాళ్ళ మార్గం. దాదాపు 6 వేల మీటర్ల ఎత్తుకు చేరుకొనేసరికి... పరిస్థితులను భరించలేక ఆరుగురు వెనుతిరిగారు. ఇద్దరు పురుషులు, నేను మాత్రమే గమ్యాన్ని చేరుకోగలిగాం. 13 రోజులపాటు సాగిన మా ఆరోహణ.... మన గణతంత్ర దినమైన జనవరి 26వ తేదీ ఉదయంఅకాంగోవా శిఖరాగ్రం దగ్గర ముగిసింది. అక్కడ మన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశాను. 'భారత్ మాతాకీ జై' అని నినదిస్తూ మన దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపాను. ఆ క్షణంలో... నాలో ఏదో మహత్తరమైన భావోద్వేగం.

భువనగిరి ఖిల్లా మీద...

మాది తెలంగాణలోని యాదాద్రి-భువనగిరి జిల్లా భువనగిరి. నాన్న పడమటి మధుసూదన్‌రెడ్డి వ్యవసాయం చేస్తారు. అమ్మ చంద్రకళ అంగన్వాడీ టీచర్. నాలుగేళ్ళ క్రితం ఎంబీయే పూర్తి చేశాను. పర్వతారోహణ పట్ల నా ఆసక్తిని గమనించిన ట్రాన్సెండ్ అడ్వంచర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎం.డి. ఎవరెస్టర్ శేఖర్‌బాబు ఆ దిశగా ప్రోత్సహించారు. ఆయన పర్యవేక్షణలో భువనగిరి ఖిల్లా మీద నా ప్రాథమిక శిక్షణ సాగింది. అప్పుడే ఏడు ఖండాల్లోని ఏడు ఎత్తైన పర్వతాలను అధిరోహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. దేశ, విదేశాల్లోని అనేక పర్వతాల ఆరోహణతో నా సామర్థ్యానికి మెరుగులు దిద్దుకున్నాను. ఆఫ్రికా ఖండంలో... సముద్రమట్టానికి 5,896 మీటర్ల ఎత్తులో ఉన్న ఖిలిమంజారోను 2020 జనవరిలో అధిరోహించడంతో నా సప్త ఖండాల పర్వతారోహణ మొదలయింది. 2021 డిసెంబరు 7న 5,642 మీటర్ల ఎత్తైన ఎల్‌బ్రస్ (యూరప్), 2022 మే 16న ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 8,848.86 మీటర్ల ఎవరెస్ట్ శిఖరం (ఆసియా ఖండం), 2022 డిసెంబరు 17న సముద్రమట్టానికి 4,892 మీటర్ల ఎత్తులో ఉన్న విన్సన్ (అంటార్కిటికా) పర్వతాలను అధిరోహించాను. అయిదవదిగా... దక్షిణ అమెరికా ఖండంలోని అకాంగోవా కూడా పూర్తయింది. దీనికి హైదరాబాద్‌కు చెందిన అన్విత కన్‌స్ట్రక్షన్స్ ఆర్థిక సాయం చేసింది. ట్రాన్సెండ్ అడ్వెంచర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రమోటర్‌గా వ్యవహరించింది. ప్రస్తుతం అన్విత ట్రాన్సెండ్ అకాడమీ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్‌గా పని చేస్తున్నాను. ఇంకా... ఉత్తర అమెరికా ఖండంలోని అలస్కాలో... సముద్ర మట్టానికి 6,990 మీటర్ల ఎత్తులో ఉన్న డెనాలీ పర్వతాన్ని, ఆస్ట్రేలియాలో సముద్రమట్టానికి 2,228 మీటర్ల ఎత్తైన ఖోజిస్కో పర్వతాన్ని అధిరోహించాలి. త్వరలోనే వాటిని కూడా ఎక్కి... నా లక్ష్యాన్ని నెరవేర్చుకుంటాను.''



# బాల్యంలోకి తొంగిచూద్దామా!

కార్పొరేట్ ప్రపంచంలో 'పని ఒత్తిడి' కామన్ అయిపోయింది. ఉద్యోగుల మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఈ క్రమంలో.. 'కిడల్టింగ్' వారికి భరోసా ఇస్తున్నది. పాశ్చాత్య దేశాల్లో ఎప్పటినుంచో ఉన్న ఈ ట్రెండ్.. మన దగ్గర ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్నది. పెద్దవాళ్లను బాల్యంలోకి తీసుకెళ్లే ఈ నయా ట్రెండ్ సంగతులివి..పార్క్‌లో వాకింగ్ చేస్తున్నప్పుడు.. పిల్లల ప్లేగ్రౌండ్‌లో ఒకరిద్దరు పెద్దవాళ్లు కనిపిస్తుంటారు. ఊయల ఊగుతూ..స్లైడింగ్‌పై నుంచి జారుతూ.. పిల్లల్లో చిన్నపిల్లల్లా కలిసిపోయి.. ఆడుకుంటూ ఉంటారు. ఆ క్షణం.. తమకున్న అన్ని టెన్షన్లనూ పక్కన పెట్టేస్తారు. మనస్తత్వ నిపుణులు చెబుతున్న 'కిడల్టింగ్ ట్రెండ్' అదే! పిల్లలతో కలిసి సైకిల్ తొక్కడం, బొమ్మలు గీయడం, క్యారమ్స్ ఆడటం, లెగోస్‌తో బొమ్మలు చేయడం.. ఇలాంటి చిన్ననాటి ఆటలు, పెద్దవాళ్ల గతాన్ని తవ్వితీస్తాయి. తాము స్వేచ్ఛగా, ఆనందంగా గడిపిన సమయంలోకి తీసుకెళ్తాయి. బాల్య జ్ఞాపకాల్ని తట్టిలేపుతాయి.ముఖ్యంగా నెలవారీ టార్గెట్‌లు, ఆడిట్ లాంటి ఒత్తిడిని పెంచే పనులు ఉన్నప్పుడు.. 'కిడల్టింగ్' ఉపశమనం ఇస్తుందని మానసిక నిపుణులు అంటున్నారు. వాకింగ్ తర్వాత కాసేపు పార్కులోనే ఆడుకోవడం, బోర్డ్ గేమ్‌లలో మునిగిపోవడం వంటి ఏ రకమైన చర్య అయినా.. మిమ్మల్ని ఉత్సాహపరుస్తుంది. అంతేకాకుండా.. చిన్నపిల్లల్లా ఆనందించడం వల్ల వారిలో 'నోస్టాల్జియా' భావాలు పెరుగుతాయి. ఇవి గతానికి-వర్తమానానికి మధ్య బలమైన సంబంధాన్ని ఏర్పరుస్తాయి. బాధలో ఉన్నవారికి ఓదార్పునిస్తాయి. భరోసానిస్తాయి. మానసిక ఆరోగ్యానికీ ఎంతో మేలుచేస్తాయి. కిడల్టింగ్.. శరీరంలో డోపమైన్ ఉత్పత్తిని పెంచుతుందట. ఇది.. మనిషిలో ఒత్తిడి, విచారం, కోపం, ఆందోళనను తగ్గిస్తుందట.



**సంస్థల ప్రోత్సాహం కూడా..**

కొన్ని కార్పొరేట్ సంస్థలు కూడా పెద్దవాళ్లను కిడల్టింగ్ దిశగా ప్రోత్సహిస్తున్నాయి. అమెరికాలో టాయ్ అసోసియేషన్ ఓ సర్వే నిర్వహించింది. అక్కడ పిల్లల బొమ్మలు, ఆట వస్తువులను కొనుగోలు చేసిన 2,000 మంది తల్లిదండ్రుల నుంచి వివరాలు సేకరించింది. వారిలో 58 శాతం మంది.. పిల్లల కోసం కాకుండా, తమ కోసమే బొమ్మలు, ఆట వస్తువులు కొనుగోలు చేశారని నివేదించింది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ప్రధాన నగరాల్లో పెద్దలు ఆడుకునేలా 'బల్లీ బాలర్సన్' కేంద్రాలను ఏర్పాటుచేశారు. వీటిని ప్రతినెలా వేలాదిమంది సందర్శిస్తున్నారు కూడా! మరెందుకు ఆలస్యం.. ఆఫీస్, ఆర్థిక, కుటుంబ సమస్యలన్నీ మరిచిపోండి. రోజులో కొంత సమయమైనా చిన్నపిల్లల్లా గడపండి. మళ్లీ బాల్యంలోకి వెళ్లండి.. ఒత్తిడిని జయించండి.


# చెప్పుల్లో సేఫ్టీ ఫీచర్!



**ఎన్ని చట్టాలు వచ్చినా, ఎన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నా.. ఇప్పటికీ 'మహిళల భద్రత' గాలిలో దీపమే! దేశంలో రోజురోజుకూ మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతుండటం.. ఆందోళన కలిగించే అంశమే! ఈ క్రమంలో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఇద్దరు పాఠశాల విద్యార్థులు.. మహిళల భద్రతకు భరోసా ఇచ్చే లక్ష్యంతో ఒక ప్రత్యేకమైన ఆవిష్కరణ చేశారు. ఇంటిగ్రేటెడ్ ఎస్ఓఎస్ (సేవ్ అవర్ సోల్) సేఫ్టీ ఫీచర్‌తో.. సరికొత్త చెప్పులకు రూపకల్పన చేశారు.ఇవి ఆపదలో ఉన్న ఆడవాళ్లకు అండగా నిలుస్తాయని ఆవిష్కర్తలు అమృత్ తివారీ, కోమల్ జైస్వాల్ అంటున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన ఈ చెప్పుల్లో.. కాలికింద ఎస్ఓఎస్ బటన్‌ను ఏర్పాటుచేశారు. ఈ బటన్‌ను ప్రత్యేక యాప్‌ద్వారా ఫోన్‌కు కనెక్ట్ చేస్తారు.మహిళలు తమకు ఏదైనా ఆపద పొంచి ఉన్నట్టు భావిస్తే.. వెంటనే ఈ బటన్‌ను ప్రెస్ చేస్తే చాలు. యాప్‌లో అప్పటికే సేవ్ చేసి ఉన్న కుటుంబసభ్యులు, స్నేహితుల నెంబర్లకు హెచ్చరిక మెసేజ్‌లు వెళ్తాయి. సందేశం అందుకున్నవాళ్లు వెంటనే అప్రమత్తం అవుతారు. అంతేకాదు.. వారు ఉన్న లొకేషన్‌తోపాటు ఆడియోను రికార్డ్ చేసి మరీ పంపిస్తుంది. అలా.. ఆపదలో ఉన్నవారు ఎక్కడ ఉన్నారో? వారి చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకునే అవకాశం ఉంటుంది.ఇందులో మరో సేఫ్టీ ఫీచర్.. ఈ చెప్పులు 'స్టన్ గన్' మాదిరిగానూ పనిచేస్తాయి. దాడిచేసే వ్యక్తిని అడ్డుకోవడానికి చిన్న విద్యుత్ షాక్‌ను ఇస్తాయన్నమాట. భవిష్యత్తులో.. ఈ చెప్పుల్లో కెమెరాను ఇన్‌స్టాల్ చేయాలని భావిస్తున్నట్లు ఆవిష్కర్తలు చెబుతున్నారు. తద్వారా బాధితుల చుట్టుపక్కల ఏం జరుగుతున్నదో చూడొచ్చు.**

# బడ్జెట్ లైఫ్

**'కాదేదీ కవితకు అనర్హం' కవి మాట. 'లేదేదీ పన్నుకు అనర్హం' విత్తమంత్రి పాట. బడ్జెట్ ఘడియలు సమీపిస్తున్న కొద్దీ.. దలాల్ స్ట్రీట్‌లో బుల్, బేర్‌లు రేసుకు సిద్ధమవుతుంటాయి. కనీవినీ ఎరుగని బడ్జెట్ అని సమర్థించుకోవడానికి అధికార పక్ష సభ్యులు లెక్చర్లు ప్రిపేర్ అవుతుంటారు. పసలేని నస అని కొట్టిపారేయడానికి విపక్షాలూ కత్తులు నూరుతుంటాయి. ఇక సగటు ఉద్యోగి దగ్గరికి వచ్చేసరికి పుచ్చుపట్టిన తన ఆదాయానికి ఈసారైనా పన్ను పోటు తగ్గుతుందేమో అని ఆశగా ఎదురుచూస్తుంటాడు. ఇంటిని నడిపే ఇల్లాలైనా, ఉద్యోగం చేస్తున్న అతివైనా.. బడ్జెట్ సమీపిస్తున్నప్పుడు ఏదో ఆశిస్తుంది. ఎందుకంటే.. బడ్జెట్ ప్రభావాన్ని పరోక్షంగా అందరికన్నా ఎక్కువగా ఫేస్ చేసేది వీళ్లే. కొద్ది గంటల్లో నయా బడ్జెట్ ప్రవేశిస్తున్న వేళ ఆమె మనసులో ఏముందో తెలుసుకుందాం..**



బడ్జెట్ మరుసటి రోజు నుంచీ.. ఆమెకు సవాళ్లు ఎదురవుతాయి. ప్రతి ఉదయం ఆప్యాయంగా పలకరించే పాలవాడు.. ఎందుకో ఆ పూట పాలివాడిగా కనిపిస్తాడు. ఆ ఇల్లాలి అనుమానాలను నిజం చేస్తూ.. 'ఇవాళ్టి నుంచి లీటరుకు రెండు రూపాయలు ఎక్కువగా ఇవ్వాలమ్మా!' అని అడిగేస్తాడు. అన్నీ తెలిసినా 'ఏ.. ఎందుకు?' అని ప్రశ్నిస్తే.. 'బడ్జెట్' అంటాడంతే! లీటరుకు రెండు రూపాయలు.. రోజుకు లీటరున్నర.. నెలకు 90 రూపాయలు కృష్ణార్పణం అనుకుంటుంది. పాలవాడితో పేచీ పెట్టుకోవడం పెద్ద విషయం కాదామెకు. డిస్కషన్స్‌లో పడితే ఆఫీసుకు ఆలస్యం అవుతుంది. అందుకే, 'సర్లే చూద్దాం' అనేస్తుంది. ఎంతైనా మధ్యతరగతి గృహిణి, అందులోనూ ప్రైవేట్ ఉద్యోగిని ఇంతకన్నా ఏం చెప్పగలుగుతుంది?

పాలు గిన్నెలో పుచ్చుకొని వంటింట్లో ప్రవేశించడంతోనే.. నిండుకుంటున్న పప్పు దినుసులు, డబ్బాలో ఆఖరికొచ్చిన చాయపత్తా వెటకారంగా చూస్తాయి. తిరగమోత వేళ కాకముందే.. పోపులపెట్టెలో దాచుకున్న చిల్లర అల్లరి మొదలవుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లడమే తమ లక్ష్యం అన్న విత్తమంత్రి మాటలకు కోరస్‌లా వినిపిస్తాయా నవ్వులు! ఎం.కామ్ చదివిన ఆ ఇల్లాలికి.. ఒక దేశం ఆర్థికంగా బలపడటానికి పాలకులు ఎంచుకునే వ్యూహం పన్ను అని తెలియనిది కాదు. కానీ, ఆ క్షణం మర్చిపోయినట్టు నటిస్తుంది. గుర్తుంటే గుండె బరువెక్కడం తప్ప ఏం చేయలేని పరిస్థితి.

పొయ్యి మీద టీ పొంగే సమయానికి వరండాలో ఆయనగారి పొగలు రింగులు చుడుతుంటాయి. సిగరెట్ల మీద ఏటా పన్నులు పెంచుతున్నా తాగేవాడు మానడే అని ఆమె ఫీలింగ్. ధరలు పెరిగాయని ధూమపానం మానేస్తారని అనుకోవడం హాస్యాస్పదం. బొక్కసం ఆదాయం పెంచుకునేందుకు సిగరెట్ల మీద ట్యాక్సు పెంచడం రివాజు. ధూమపానం అతనికే కాదు.. ఆ ఇంటి నెలసరి బడ్జెట్‌కు కూడా హానికరమే అని నిట్టూర్పు విడుస్తుంది! ఇక మద్యపాన ప్రియుల సంగతి సరేసరి! ఏటేటా పెరుగుతున్న పన్ను కడుతూ తామే సంక్షేమ సారథులని కాలరెగరేస్తున్న వారిని ఏమనగలం? ప్రజలను బలహీనతల నుంచి బయటపడేయకుండా.. పన్నులు పెంచి ఇదే కట్టడి మంత్రమని తరతరాలుగా విత్తమంత్రులు ప్రవచిస్తుండటం ఆ ఇల్లాలికే కాదు.. ఏ ఇంతికైనా కష్టమే అనిపిస్తుంది.

చదువుకున్నా, అక్షరం రాకున్నా.. పొదుపు సూత్రాలు అతివకు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మదుపులోనూ ఆమె సిద్ధహస్తురాలు. చిన్న మొత్తాలు పోగేసి.. భవితను బంగారం చేయడంలో మహిళది అందవేసిన చేయి. ఆ ఆశతోనే కొద్దికొద్దిగా కూడబెట్టి బంగారం కొనాలని ఆశపడని తల్లి ఉండదు. కానీ, ప్రతినెలా పద్దుల పుస్తకం చూసుకుంటే.. లోటు బడ్జెట్ వెక్కిరిస్తూ కనిపిస్తుంది. నిత్యావసర సరుకుల మీద 5-18 శాతం ఉండే జీఎస్టీ.. బంగారం మీద మూడు శాతంగా ఎందుకుందో సామాన్యులకైతే అర్థం కాదు. పైగా రోజురోజుకూ ధర పెరుగుతున్న బంగారంపై మోజు చంపుకొని ఇమిటేషన్ ఆభరణాలు కొందామంటే వాటిపై జీఎస్టీ 12 శాతం. ఈ నేపథ్యంలో ఆభరణాల విషయంలో ఆమెకు పెద్ద సంతృప్తి మిగలదు.

గుండె ధైర్యం చేసుకుని బతుకుతున్న ట్యాక్స్ పేయర్స్ గుండెల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఆదాయ పన్ను పరిమితుల్లో మార్పులు, పన్నుల తగ్గింపులు కోరుకుంటున్నారు. ఈసారి బడ్జెట్‌లో ఆ ఆశలేమన్నా తీరతాయేమోనని ఇల్లాలు ఆశపడుతూనే ఉంటుంది. హెల్త్ ఇన్సూరెన్స్‌తో ఖర్చులు తగ్గించుకోవాలని చూస్తుంటే ఆ ఇన్సూరెన్స్ మీదా ట్యాక్స్ ఉంది. అదన్నా తగ్గిస్తే మేలని సాధారణ గృహిణే కాదు ఉద్యోగాలు చేసే ఆడవాళ్లూ ఆశపడుతున్నారు. నిత్యావసర సరుకులపై విధించిన పన్నులు సడలించాలని ఆశగా ఎదురు చూస్తున్నారు.

భార్యాభర్తలు ఉద్యోగాలు చేస్తున్న ఇళ్లల్లో ఆర్థిక వ్యవహారాలు కాస్త అనుకూలంగానే ఉంటాయి. ఈ పన్నుల విధానంపై వారికి అంత కోపతాపాలు ఉండవని అనుకుంటే పొరపాటే. చింతల్లేని చిన్న కుటుంబం ఓ చిన్న కారు కొనుక్కుందామని వెళ్తే అక్కడ లగ్జరీ కారుకు, చిన్న కారుకు ఒకే ట్యాక్స్! సంపన్నులపై ఎందుకంత ప్రీతో అర్థం కాదు.

ఉద్యోగులపై మరో పిడుగు పన్నుపోటు. ఉద్యోగి ఆశించిన స్థాయిలో పన్ను పరిమితి పెరిగిన దాఖలాలు బడ్జెట్ చరిత్రలో లేదు. ఏటా పెంచే పరిమితి బెత్తెడైతే.. పెరిగే ద్రవ్యోల్బణం బారెడు. ఇన్నిట్లో ఏం మిగులుతుంది? ఇన్ని సంగతులు ఆలోచిస్తున్న ఆమెకు మర్నాడు దిన పత్రికల్లో విత్తమంత్రి కట్టుకున్న చీర రంగు, రకం వివరాలు ప్రత్యేకంగా ఇవ్వడం అదనపు క్షోభకు గురిచేస్తాయి అనడంలో సందేహం లేదు.

## నాలుగవ స్థానాన్ని ఎవరు భర్తీ చేస్తారు?

భారత దిగ్గజ క్రికెటర్ టెస్టు క్రికెట్ కు రిటైర్మెంట్ పలకడంతో అతని స్థానం నెం.4ను ఎవరు భర్తీ చేస్తారనేదానిపై సందేహాలు నెలకొన్నాయి. క్లాసిక్ ఫార్మాట్ లో ఈ నెంబర్లో గతంలో దిగ్గజాలు అయిన సచిన్ టెండూల్కర్, కోహ్లీ బ్యాటింగ్ చేశారు. ఇప్పుడు వీరిని మరిపించేలా ప్రదర్శన చేయాలి, లేకపోతే తప్పకుండా పోలిక వస్తుంది. అలాగే ఈ నెంబర్లో బ్యాటింగ్ చేయాలంటే అటు టెక్నిక్ తోపాటు ఇటు క్లాస్ కూడా ఉండాలి. ఈ నేపథ్యంలో ఈ నెంబర్లో బ్యాటింగ్ చేయగల ఆటగాడిని మాజీ ఓపెనర్ వసీం జాఫర్ సూచించాడు. టెస్టు కెప్టెన్ గా అందరూ భావిస్తున్న శుభమాన్ గిలే ఈ బాధ్యత తీసుకోవాలని సూచించాడు. ఇప్పుడు ఇరవైల్లోనే ఉన్న గిల్.. దీర్ఘకాలంలో ఈ స్థానంలో రాణిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఇక ఇప్పటివరకు వివిధ స్థానాల్లో 32 టెస్టులాడిన గిల్.. కేవలం 35 సగటుతో విమర్శల పాలయ్యాడు. ఈ స్థానంలో కుదురుకుంటే, తన కెరీర్ లో పరుగుల వరదకు ఢోకా ఉండదని విశ్వాసం వ్యక్తం చేశాడు. అతనికంటే సీనియర్ అయిన కేఎల్ రాహుల్ ఈ స్థానానికి బదులు మరో స్థానంలో ఆడాలని సూచించాడు. టెస్టుల్లో యశస్వి జైస్వాల్ తో కలిసి ఓపెనింగ్ లోనే కేఎల్ రాహుల్ బ్యాటింగ్ చేయాలని జాఫర్ సూచించాడు. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ఈ జోడీ అద్భుతంగా రాణించిన విషయాన్ని గుర్తు చేశాడు. మంచి బ్యాటింగ్ పెయిర్ ను విడగొట్టడం దేనికని, అనవసర ప్రయోగాలు చేయడం అవసరం లేదని పేర్కొన్నాడు. ఇక 33 ఏళ్ల రాహుల్ కంటే కూడా కేవలం 26 ఏళ్ల గిల్ నే నెంబర్ 4లో ఆడించడం కరెక్టని అభిప్రాయపడ్డాడు. ఇక గతంలో ఓపెనర్ గా ఆడిన గిల్.. చటేశ్వర్ పుజారా నుంచి నెం.3 స్థానాన్ని తన సొంతం చేసుకున్నాడు. అయితే ఈ స్థానంలో ఎవరు ఆడాలనే దానిపై జాఫర్ జవాబిచ్చాడు. గుజరాత్ టైటాన్స్ తరపున పరుగుల వరద పారిస్తున్న సాయి సుదర్శన్ నెం.3 స్థానానికి అతికినట్లు సరిపోతాడని జాఫర్ విశ్వాసం వ్యక్తం చేశాడు. మంచి టైమింగ్, టెంపర్మెంట్ తన సొంతమని, ఈ ఐపీఎల్లో తను సత్తా చాటాడని గుర్తు చేశాడు. గిల్ స్థానంలో నెం.3లో సుదర్శన్ ను ఆడిస్తే, ఓపెనర్లుగా రాహుల్- జైస్వాల్ జోడీ, సుదర్శన్, గిల్ తో టాప్-4 పటిష్టంగా ఉంటుందని పేర్కొన్నాడు. అయితే టీమ్ మేనేజ్మెంట్ దీనిపై నిర్ణయం తీసుకోవాలి. ఇంగ్లాండ్ లో తొలి టెస్టు సందర్భంగా దీనిపై స్పష్టత వస్తుంది. మరోవైపు నెంబర్ ఫోర్ లో ఆడటానికి చాలామంది బ్యాటర్లు తహతహలాడుతున్నారు. సర్ఫరాజ్ ఖాన్, రజత్ పతిదార్‌తోపాటు శ్రేయస్ అయ్యర్ కూడా ఈ స్థానంపై కన్నేశాడు. వీరిలో తుదిజట్టులో ఎంతమంది ఉంటారో అనే దానిపై సందేహాలు నెలకొన్నాయి. అయితే ప్లేయింగ్ లెవన్ ఎలా ఉండబోతోందో, కొత్త సారథి, హెడ్ కోచ్ గౌతం గంభీర్ ప్రణాళికలు ఏవిధంగా ఉంటాయో చూడటానికి మరో నెలరోజులు ఆగాల్సిందేనని విశ్లేషకులు పేర్కొంటున్నారు.



## యువ ఆటగాడికి స్థానం కోసమే కోహ్లీ రిటైర్మెంట్!!

దిగ్గజ క్రికెటర్లు విరాట కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడం వెనకాల చాలా పెద్ద కథే నడిచిందని తాజాగా కొన్ని కథనాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా కోహ్లీ సడెన్ రిటైర్మెంట్ నిర్ణయం వెనకాల ఒక ఉద్దేశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే సీనియర్ ఆటగాళ్లు రిటైర్మెంట్ కు దగ్గర పడిన స్థితిలో జట్టు సంధి కాలంలో కెప్టెన్ గా ఉండాలని కోహ్లీ భావించాడని తెలుస్తోంది. అందుకే ఇంగ్లాండ్ పర్యటనకు తనను సారథిగా ఎంపిక చేయాలని బోర్డును కోరాడని సమాచారం. అయితే ఈ నిర్ణయాన్ని బోర్డు సున్నితంగా తిరస్కరించి, యువ ఆటగాడికి ఇవ్వనున్నామని చెప్పడంతో కోహ్లీ ఇలా సడెన్ గా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు గత రెండేళ్లుగా ఫామ్ లేమితో సతమతమవుతున్న కోహ్లీ.. తన వీడ్కోలు సిరీస్ లాగా ఇంగ్లాండ్ సిరీస్ ఆడాలని, అందులో సత్తా చాటి, తనకెంతో ఇష్టమైన రెడ్ బాల్ ఫార్మాట్ కు టాటా చెప్పాలని భావించినట్లు తెలుస్తోంది. బీసీసీఐ నిర్ణయంతో అసంతృప్తికి లోనయిన కోహ్లీ.. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రితో పంచుకున్నాడని సమచారం. అలాగే తన డియరెస్ట్ ఫ్రెండ్ తోపాటు బోర్డులోనే చాలా ఇన్ఫ్లుయెన్స్ ఉన్న రాజీవ్ శుక్లాతో పలు దఫాలుగా ఈ నిర్ణయంపై చర్చలు జరిగాయని తెలుస్తోంది. అయితే ఇవేమీ కోహ్లీ రిటైర్మెంట్ నిర్ణయాన్ని మార్చలేక పోయాయని, దీంతో ఆటకు అల్విదా పలికినట్లు సమాచారం. అలాగే నిర్ణయాన్ని ప్రకటించేముందు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తోనూ రెండుసార్లు మాట్లాడాడని, ఐపీఎల్ కు స్మాల్ బ్రేక్ రావడంతో, ఈ చర్చలు ముమ్మరంగా సాగినట్లు తెలుస్తోంది.గతంలో ఉన్నట్లుగా డ్రెస్సింగ్ రూం.. ప్రస్తుతం లేదని, తనకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వడం లేదని కోహ్లీ కంప్లయింట్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే మునుపటిలాగా సీనియర్లకు ఉన్న సౌకర్యాలు కరువైనట్లు తెలుస్తోంది. ఈ విషయమై బోర్డు పెద్దలతో మాట్లాడినా పెద్దగా ఫలితం లేదని సమాచారం. నిజానికి ఇంగ్లాండ్ టూర్ తర్వాత రోహిత్, కోహ్లీ రెడ్ బాల్ కు దూరమవ్వాలని భావించారని, అయితే పరిస్థితులు అనుకూలించక అంతకుముందు గానే అల్విదా చెప్పినట్లు తెలుస్తోంది. ఇక రెడ్ బాల్ క్రికెట్లో పది వేల పరుగులను సాధించాలని కోహ్లీ ఎన్నోసార్లు చెప్పాడు. అయితే ఆ కోరిక తీరకుండానే తను టెస్టు ఫార్మాట్ కు వీడ్కోలు పలికాడు. అలాగే కేవలం వన్డేలకే పరిమితమవడంతో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ నెలకొల్పిన అంతర్ జాతీయ వంద సెంచరీల రికార్డును కూడా విరాట్ కోహ్లీ చేరే అవకాశం లేదని తెలుస్తోంది.



## వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు భారీ ప్రైజ్‌మనీ

2025 వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు ఆస్ట్రేలియా- సౌతాఫ్రికా సిద్ధం అవుతున్నాయి. ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానం వేదికగా జూన్ 11 నుంచి 14 దాకా ఈ ఫైనల్ జరగనుంది. ఇరుజట్లు ఇప్పటికే తమతమ జట్లను ప్రకటించేశాయి. ఈ క్రమంలో ఐసీసీ ఛైర్మన్ జై షా డబ్ల్యూటీసీ 2025 ప్రైజ్ మనీని గురువారం ప్రకటించారు. గతంలో కంటే ఈసారి ఐసీసీ భారీగా ప్రైజ్‌మనీ అందించనుంది. మొత్తం ఫైనల్‌లో ఇరుజట్లకు %వి%5.7 మిలియన్ డాలర్లు (సుమారు రూ.48 కోట్లు) ఇవ్వనుంది. వరల్డ్‌టెస్టు ఛాంపియన్‌గా నిలిచిన జట్టు భారీ మొత్తంలో ప్రైజ్‌మనీ అందుకోనుంది. ఫైనల్‌లో విజయం సాధించిన జట్టుకు %వి%3.6 మిలియన్ డాలర్లు (సుమారు రూ.31 కోట్లు) భారీ నజరానా అందనుంది. గత రెండు సీజన్ (2021, 2023)కంటే ఇది దాదాపు రెండింతలు. గతంలో 2021, 2023 డబ్ల్యూటీసీ టోర్నీల్లో ఛాంపియన్ జట్లకు రూ.14 కోట్లు ఇచ్చారు.రన్నరప్ ప్రైజ్‌మనీ కూడా భారీగానే పెంచారు. ఈసారి ఫైనల్‌లో ఓడిన జట్టు రన్నరప్‌గా %వి%2.16 మిలియన్ డాలర్లు (సుమారు రూ.18 కోట్లు) అందుకోనుంది. గతంలో కంటే ఇది 162 శాతం ఎక్కువ. 2021, 2023 డబ్ల్యూటీసీ టోర్నీల్లో రన్నపర్ జట్లకు రూ.8 కోట్లే అందించారు.అయితే ఛైర్మన్ జై షా ఎక్స్‌లో ప్రైజ్‌మనీ అనౌన్స్ చేశారు. భారీగా నజరాన పెంచేందుకు గల కారణాన్ని ఇందులో క్లారిటీగా రాసుకొచ్చారు. '%ఔజ% 25 ఫైనల్ ప్రైజ్‌మనీ హ్యాపీగా అనౌన్స్ చేస్తున్నా. ఆస్ట్రేలియా- సౌతాఫ్రికా మధ్య ఫైనల్‌లో ఛాంపియన్ జట్టుకు %వి%3.6 మిలియన్ డాలర్లు దక్కుతాయి. అలాగే రన్నరప్‌కు %వి%2.1 మిలియన్ అందుతాయి. అయితే టెస్టు క్రికెట్‌కు ప్రాధాన్యత ఇస్తూ, %ఔజ% సైకిల్ (టోర్నీ) ప్రోత్సహించడానికి ప్రైజ్‌మనీ పెంచాము' అని జై షా రాసుకొచ్చారు.




**జట్లు ఇవే**


**ఆస్ట్రేలియా :** ఉస్మాన్ ఖవాజా, సామ్ కాన్‌స్టాస్, మార్నస్ లాబుషేన్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, అలెక్స్ కేరీ, జోష్ ఇంగ్లిస్, కామెరాన్ గ్రీన్, వెబ్‌స్టర్, పాట్ కమ్మిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, స్కాట్ బోలాండ్, నాథన్ లియాన్, మాట్ కుహ్నెమాన్. ట్రావెలింగ్

**రిజర్వ్ :** బ్రెండన్ డాగెట్

**సౌతాఫ్రికా :** టోనీ డి జోర్జి, ర్యాన్ రికెల్టన్, ఎయిడెన్ మార్‌క్రమ్, టెంబా బావుమా (కెప్టెన్), డేవిడ్ బెడింగ్‌హామ్, ట్రిస్టన్ స్టబ్స్, కైల్ వెర్రెయిన్, వియాన్ ముల్దార్, మార్కో జాన్సెన్, కార్బిన్ బాష్, కగిసో రబాడా, లుంగి ఎంగ్డి, డేన్ ప్యాటర్సన్, కేశవ్ మహరాజ్, సెనురన్ ముత్తుసం

## పీఎస్‌ఎల్‌ను వదిలి ఐపీఎల్‌లోకి!!

భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత ఇప్పుడు ముగిసింది. సరిహద్దులో ఇప్పుడు పూర్తి ప్రశాంత వాతావరణం నెలకొంది. అయితే ఈ ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్, పీఎస్ఎల్(పాకిస్తాన్ సూపర్ లీగ్)లను మధ్యలో వాయిదా వేయాలని నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. ఐపీఎల్ 2025 మిగిలిన మ్యాచ్‌లు మే 17 నుంచి ప్రారంభం కానున్నాయి. అదే సమయంలో పాకిస్థాన్ సూపర్ లీగ్ 10వ సీజన్ మ్యాచ్‌లు కూడా ఈ తేదీ నుంచి జరుగుతాయి.భద్రతా కారణాల దృష్ట్యా విదేశీ ఆటగాళ్లందరూ రెండు టోర్నమెంట్ల నుంచి నిష్క్రమించి తిరిగి ప్రారంభమవుతుందనే సమయంలో మళ్లీ తిరిగి వచ్చారు. ఇప్పుడు ఒక ఆస్ట్రేలియన్ ఆటగాడు పీఎస్ఎల్ 2025 టోర్నీలో పాల్గొనడానికి పాకిస్థాన్ చేరుకోవలసి ఉంది. కానీ ఈ ఆటగాడు పాకిస్థాన్ సూపర్ లీగ్‌ను విడిచిపెట్టి ఐపీఎల్‌లో ఆడటానికి



వచ్చాడు. ఆ విధ్వంసక ఆసీస్ బ్యాటర్ పంజాబ్ కింగ్స్ జట్టులో చేరాడు.ఐపీఎల్ ఆడటానికి పాకిస్థాన్ సూపర్ లీగ్‌ను మధ్యలో వదిలిపెట్టిన ఆటగాడి పేరు మిచెల్ ఓవెన్. గ్లెన్ మ్యాక్స్‌వెల్ టోర్నమెంట్ నుంచి తప్పుకున్న తర్వాత అతని స్థానంలో పంజాబ్ కింగ్స్ మిచెల్ ఓవెన్‌ను జట్టులోకి తీసుకుంది. పీఎస్‌ఎల్‌లో బాబర్ ఆజం కెప్టెన్సీలో పెషావర్ జల్మీ తరపున ఆడిన తర్వాత మిచెల్ ఓవెన్ పాకిస్థాన్ సూపర్ లీగ్‌లోనే మళ్లీ ఆడతాడని భావించారు. కానీ మిచెల్ ఓవెన్ పాకిస్థాన్ సూపర్ లీగ్‌ను విడిచిపెట్టి ఐపీఎల్‌లో పాల్గొనడానికి భారత్‌కు చేరుకున్నాడు. పంజాబ్ కింగ్స్ తమ ఎక్స్ ఖాతాలో మిచెల్ ఓవెన్ ఫోటోను కూడా షేర్ చేసింది.ఆసీస్ క్రికెటర్ మిచెల్ ఓవెన్ తన విస్ఫోటక బ్యాటింగ్‌కు ప్రసిద్ధి చెందాడు. బిగ్ బాష్ లీగ్‌లో తన బ్యాటింగ్‌తో మిచెల్ ఓవెన్ సంచలనం సృష్టించాడు. చివరి మ్యాచ్‌లో హెూబర్ట్ హరికేన్స్ తరపున ఆడుతూ మిచెల్ ఓవెన్ తన జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాడు. మిచెల్ ఓవెన్ 42 బంతుల్లో 108 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. 257 స్ట్రైక్ రేట్‌తో ఆడిన ఈ ఆసీస్ క్రికెటర్ 11 అద్భుతమైన సిక్సర్లు కొట్టి చివరి మ్యాచ్‌ను పూర్తిగా ఏకపక్షంగా మార్చేశాడు. ఐపీఎల్‌లోని మిగిలిన మ్యాచ్‌లలో మిచెల్ ఓవెన్ నుంచి పంజాబ్ జట్టు అలాంటి ప్రదర్శనను ఆశిస్తుంది.

## 2025 ఐపీఎల్ మే 17న రీస్టార్ట్

### హంగు, ఆర్భాటాలు లేకుండా నిర్వహణ!!

2025 ఐపీఎల్ మే 17న రీస్టార్ట్ కానుంది. ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న జట్లన్నీ టోర్నీకి రెడీ అవుతున్నాయి. ఆటగాళ్లు ఇప్పటికే తమతమ ఫ్రాంచైజీ క్యాంపుల్లో చేరి ప్రాక్టీస్ మొదలు పెట్టేశారు. మే 17న ఆర్సీబీ- కేకేఆర్ మ్యాచ్‌తో టోర్నీ పునః ప్రారంభం కానుంది. అయితే మిగిలిన మ్యాచ్‌లను ఎలాంటి హంగు, ఆర్భాటాలు లేకుండా నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుత ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్ సహా 17 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. అయితే ఈ మ్యాచ్‌లను సింపుల్‌గానే నిర్వహించాలని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ బీసీసీకి సూచించాడు. గ్రౌండ్‌లో చీర్ లీడర్స్, డీజే హడావుడి లేకుండా టోర్నీ జరపాలని బోర్డుకు చెప్పాడట. గతనెల కశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో కుటుంబాల గౌరవార్థం ఈ నిర్ణయం తీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది. అయితే గావస్కర్ ప్రస్తావించిన అంశాన్ని బీసీసీఐ కూడా పరిగణలోకి తీసుకున్నట్లు సమాచారం. అందుకు సమ్మతిస్తూ హంగు, ఆర్భాటాలు లేకుండా మిగతా మ్యాచ్‌లు నిర్వహించేందుకు బీసీసీఐ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.కాగా, పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో మే 08న టోర్నీ తాత్కాలిక వాయిదా పడింది. ధర్మశాల వేదికగా జరిగిన దిల్లీ- పంజాబ్ మ్యాచ్‌ను మధ్యలోనే రద్దు చేశారు. దేశంలో నెలకొన్ని టెన్షన్ వాతావరణం దృష్ట్యా టోర్నీకి బ్రేక్ ఇచ్చారు. తాజాగా భారత్- పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడం వల్ల టోర్నమెంట్‌ను మళ్లీ ప్రారంభిస్తున్నారు. అయితే భద్రతా కారణాల వల్ల మిగిలిన టోర్నీని ఆరు వేదికల్లో నిర్వహిస్తున్నారు. మే 17న పునః ప్రారంభం కానున్న టోర్నీ జూన్ 03న ముగుస్తుంది. అయితే ఈసారి ఐపీఎల్‌లో ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా సాగేలా కనిపిస్తోంది. టోర్నీలో ఇప్పటికే 57 మ్యాచ్‌లు పూర్తైనా అధికారికంగా ఏ జట్టు కూడా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించలేదు. మూడు (సన్‌రైజర్స్, రాజస్థాన్, చెన్నై) జట్లకు మినహా ఏడు టీమ్స్‌కు ప్లేఆఫ్స్ అవకాశాలు సజీవంగా ఉన్నాయి. దీంతో మిగిలిన టోర్నీ ఫుల్ మజా అందించడం పక్కా.




## 10వ తరగతి పరీక్షల్లో ఫెయిలైన వైభవ్ సూర్యవంశీ?

యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి వార్తల్లోకెక్కాడు. ఇటీవల వైభవ్ ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డ్ కొట్టాడు. ఆ తర్వాత కెరీర్ లో ఆడిన మూడో మ్యాచ్‌లోనే విధ్వంసం సృష్టించాడు. కేవలం 35 బంతుల్లోనే సెంచరీ బాది యావత్ క్రికెట్ ప్రపంచం దృష్టిని తన వైపునకు తిప్పుకున్నాడు. ఇవన్నీ అటుంచితే తాజాగా మరోసారి వైభవ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాడు.

అతడు 10వ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయ్యాడంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ఇటీవల 10వ తరగతి పరీక్ష ఫలితాలు వెల్లడించింది. ఈ ఫలితాల్లో ఐపీఎల్ సంచలనం వైభవ్ ఫెయిల్ అయ్యాడంటూ సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. అతడి పరీక్షా పేపర్లను బీసీసీఐ డీఆర్ఎస్ పద్ధతిలో రివ్యూ చేయాలంటూ ఓ పోస్ట్ వైరల్ అవుతోంది. అయితే అది 'సెటైరికల్ పోస్ట్'. వైభవ్ 10వ తరగతి ఫెయిల్ అయ్యాడంటూ వస్తున్న వార్తల్లో ఏ మాత్రం నిజం లేదు.'ఫెయిల్ అయ్యాడనే దాంట్లో నిజం లేదు. మరి పాసయ్యాడా?' అంటూ ఫ్యాన్స్ గూగుల్‌లో తెగ వెతికేస్తున్నారు. అయితే వైభవ్ పాస్ కూడా కాలేదు. అదేంటి అనుకుంటున్నారా? అసలు పరీక్ష రాస్తేనే కదా, ఫెయిల్ లేదా పాస్ అయ్యేది. వాస్తవానికి వైభవ్ ఈ ఏడాది ఎలాంటి %జదీూజు 10ష్ట్ర% పరీక్షలు రాయలేదు. సోషల్ మీడియా పోస్టులన్నీ ఉత్తుత్తి ప్రచారమే!అయితే వైభవ్ ఐపీఎల్ కారణంగానే పది పరీక్షలు రాయలేదని కథనాలు వస్తున్నాయి. అవి కూడా రూమర్సే. ఎందుకంటే వైభవ్ ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన మనోడు 10వ పరీక్షలకు ఇంకో ఏడాది సమయం ఉందన్న మాట!ఇక వైభవ్ క్రికెట్ కెరీర్ విషయానికొస్తే, గతనెల లఖ్‌నవూ మ్యాచ్‌తో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఈ సీజన్‌లో 5 మ్యాచ్ ల్లో వైభవ్ 155 పరుగులు చేశాడు. ఇందులో గుజరాత్‌పై 35 బంతుల్లో సెంచరీ బాది, ఐపీఎల్‌లో అత్యంత వేగంగా శతరం నమోదు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఇక గతేడాది జరిగిన మెగా వేలంలో రాజస్థాన్ ఫ్రాంచైజీ అతడిని రూ. 1.10 కోట్లకు దక్కించుకుంది.




## విరాట్ కోహ్లీ దగ్గర శిక్షణ పొందా

### సంజయ్ బంగర్ కుమార్తె అనయ బంగర్

భారత మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ కుమార్తె అనయ బంగర్ విరాట్ కోహ్లీతో తన సంభాషణను గుర్తు చేసుకుంది. తన తండ్రితో పాటు విరాట్ కోహ్లీ దగ్గర శిక్షణ పొందానని చెప్పింది. ఆ సమయంలో విరాట్ కోహ్లీ అనయ బంగర్‌కు బ్యాటింగ్ చిట్కాలు కూడా ఇచ్చినట్లు తాను చెప్పుకొచ్చింది. గతేడాది తన హార్మోన్ల మార్పుల కారణంగా వార్తల్లో నిలిచిన అనయ బంగర్.. విరాట్ కోహ్లీ నుంచి సలహాలు తీసుకున్నానని.. కోహ్లీ తన బలాలపై దృష్టి పెట్టమని ప్రోత్సహించినట్లు చెప్పింది.అనయ బంగర్ మాట్లాడుతూ.. "నేను విరాట్ కోహ్లీని చాలా సార్లు కలిశాను. నా తండ్రితో పాటు విరాట్ కోహ్లీ దగ్గర శిక్షణ కూడా పొందాడు. కోహ్లీ నాకు కొన్ని సలహాలు ఇచ్చాడు. నేను బ్యాటింగ్ చేయడం చూశాడు. కోహ్లీ బ్యాటింగ్ చేయడాన్ని దగ్గరగా చూసే అవకాశం నాకు లభించింది" అంటూ అనయ బంగర్ చెప్పుకొచ్చింది.మ్యాచ్ ఒత్తిడిని ఎలా ఎదుర్కొంటారని విరాట్ ను ఒకసారి అడిసారి అడిగినట్లు అనయ బంగర్ తెలిపింది. తమ సొంత బలాలను పూర్తిగా అర్థం చేసుకుని నమ్మే స్థాయి వరకు ప్రాక్టీస్ చేస్తామని విరాట్ కోహ్లీ తనకు చెప్పారని ఆమె వెల్లడించింది. మైదానంల తాము ఏం చేయగలరో వారికి తెలుసన్నారు. వారు దానిని నమ్ముతారని అనయ బంగర్ పేర్కొంది.బుధవారం మే 14న అనయ బంగర్ సోషల్ మీడియాలో ఒక వీడియోను పోస్ట్ చేసింది. అందులో ఆమె క్రికెట్ ఆడుతున్నట్లు కనిపించింది. ఆమె ఫ్రంట్ ఫుట్ ఆడుతున్నట్లు కనిపించింది. ఆ క్లిప్‌కు క్యాప్షన్ ఇస్తూ ఆమె ఇలా రాసుకొచ్చింది. "నా వద్ద నుంచి ఏదో పెద్ద విషయం రాబోతోందని మీకు తెలియజేస్తున్నాను" అంటూ రాసుకొచ్చింది.టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ విషయానికొస్తే.. కోహ్లీ మే 12న టెస్ట్ క్రికెట్ కు వీడ్కోలు పలికాడు. టెస్ట్ క్రికెట్ లో భారత్ తరపున అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో కోహ్లీ నాల్గవ స్థానంలో ఉన్నాడు. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ లో 2011లో అరంగేట్రం చేశాడు.



# రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ వాయిస్ ఓవర్ తో హీరో అశ్విన్ బాబు, మామిడాల ఎం .ఆర్. కృష్ణ, టి. గణపతి రెడ్డి, అరుణశ్రీ ఎంటర్టైన్మెంట్స్ 'వచ్చిన వాడు గౌతమ్' యాక్షన్ ప్యాక్డ్ టీజర్ లాంచ్

'వచ్చిన వాడు గౌతమ్' టీజర్ చాలా బావుంది. ఆడియన్స్ ని థియేటర్స్ లోకి తీసుకొచ్చే వావ్ ఫ్యాక్టర్ సినిమాలో ఉంది: టీజర్ లాంచ్ ఈవెంట్ లో హిట్ డైరెక్టర్ శైలేష్ కొలను

డిఫరెంట్ సబ్జెక్ట్స్ తో ప్రేక్షకులని అలరిస్తున్న యంగ్ ట్యాలెంటెడ్ హీరో అశ్విన్ బాబు మరో ఎక్సయిటింగ్ మూవీ 'వచ్చినవాడు గౌతమ్' రాబోతున్నారు. మెడికో థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మామిడాల ఎం .ఆర్. కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3 గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని నిర్మాత టి. గణపతి రెడ్డి లావిష్ గా నిర్మిస్తున్నారు. ప్రవల్లిక యోగి కో – ప్రొడ్యూసర్. ఇప్పటికే విడుదలైన పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్ఎస్ తమన్, హిట్ డైరెక్టర్ శైలేష్ కొలను ఈ సినిమా టీజర్ ని లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారతదేశం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని పాక్–ఆక్రమిత కాశ్మీరులో శత్రువులతో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబానికి నిర్మాత చెక్ అందించారు.

"ధర్మం దారి తప్పినప్పుడు... ఏ అవతారం రానప్పుడు... వచ్చినవాడు గౌతమ్"అంటూ హీరో మనోజ్ మంచు పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్ తో మొదలైన టీజర్ ఓ యాక్ష్ మూడ్‌ను సెట్ చేస్తుంది. మొదటి ఫ్రేమ్ నుంచే టీజర్ కట్టిపడేస్తుంది. గౌతమ్ పాత్రలో అశ్విన్ బాబు కనిపించిన తీరు పవర్‌ఫుల్, ఇంటెన్స్, మిస్టీరియస్ గా ఉంది. ఆయన బాడీ లాంగ్వేజ్, యాక్షన్ టైమింగ్ అన్నీ ఆడియన్స్‌ను థ్రిల్‌కు గురిచేస్తున్నాయి. టీజర్‌లో యాక్షన్ సీక్వెన్స్‌లు కొత్తదనాన్ని పంచుతుండగా, ఎమోషనల్ ఇంటెన్సిటీ కథలో ఉన్న డెప్త్‌ను తెలియజేస్తుంది.

దర్శకుడు మామిడాల ఎం.ఆర్. కృష్ణ ఈ చిత్రాన్ని ఓ రొటీన్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా కాకుండా, కొత్త కాన్సెప్ట్‌తో తెరపై తీసుకురావాలని టీజర్ నుంచే అనిపిస్తున్నారు. టీజర్ విజువల్స్‌ని మించిపోయేలా ఎం.ఎస్. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ యాక్షన్ థ్రిల్‌ని కలిపి చూపిస్తుంది. గౌర హరి అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ఇంటెన్స్ ని ఇచ్చింది. టెక్నికల్ స్టాండర్డ్స్ చూస్తేనే సినిమా నిర్మాణ విలువలు ఎంత ఉన్నతంగా ఉన్నాయో స్పష్టమవుతోంది. మొత్తనికి టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది.

టీజర్ లాంచ్ ఈవెంట్లో మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. అశ్విన్ నేను ప్రతిరోజు సాయంత్రం క్రికెట్ ఆడకపోతే ఆరోజు గడవదు. నిజానికి అశ్విన్ గ్రౌండ్ లోకి వస్తే నాకు చాలా అసలు నచ్చదు. తను బాదుడుకి బాలు పట్టుకుంటే చేతులు నొప్పిపుడతాయి( నవ్వుతూ) మేము ఎమోషనల్ గా చాలా బాండ్ అయ్యాం. తను పాజిటివ్ గా ఉంటాడు. ఈ సినిమా టీజర్ చాలాసార్లు చూశాను. హరీ గౌర హనుమాన్ తో చాలా మంచి పేరు తెచ్చుకున్నాడు.
ఈ రోజుల్లో పేరు రావడం అంత ఈజీ కాదు. ఈ సినిమా కూడా మంచి మ్యూజిక్ ఇచ్చాడు. కృష్ణ గారి ఫ్రేమ్స్ చూస్తుంటే ఫస్ట్ సినిమా డైరెక్టర్ల అనిపించలేదు. బాల్ రెడ్డి గారు బ్యూటిఫుల్ విజువల్స్ ఇచ్చారు. నిర్మాత ఎక్కడా రాజీపడకుండా ఈ సినిమాని తీశారు. తప్పకుండా ఈ సినిమా చాలా మంచి విజయం సాధిస్తుందని నమ్మకం ఉంది'అన్నారు

హీరో అశ్విన్ బాబు మాట్లాడుతూ.. టీజర్ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. డైరెక్టర్ కృష్ణ కథ చెప్పగానే నాకు చాలా నచ్చింది. డెఫినెట్ చాలా కొత్త పాయింట్. మీరు ఊహించలేని పాయింటు. అది మిమ్మల్ని మెస్మరైజ్ చేస్తుందని భావిస్తున్నాను. మంచు మనోజ్ అన్నకి థాంక్యూ సో మచ్. ఆయన వాయిస్ టీజర్ కి ప్రాణం పోసి మరో స్థాయికి తీసుకెళ్ళింది. నిర్మాత గణపతి రెడ్డి గారి పేరు ఇండస్ట్రీలో చాలా గట్టిగా వినిపిస్తుంది. ఆయనతో ఈ సినిమా చేయడం నేను చాలా హ్యాపీగా ఫీల్ అవుతున్నాను. ఈ సినిమా ఇంత గ్రాండ్ గా రావడానికి కారణం ఆయన సపోర్టు. బాల్ రెడ్డి గారి అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. టెక్నికల్ టీం అందరికీ థాంక్యు. ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలకు మించి ఉంటుంది. ఈ టీజర్ హిట్ డైరెక్టర్ శైలేష్ కోలను గారి చేతుల మీద లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. తమన్ అందరికీ మ్యూజిక్ డైరెక్టర్ కావచ్చు. నాకు మాత్రం తను ఒక ఎమోషన్. తను నాకు గాడ్ గిఫ్ట్. తను నా జీవితంలో ఉండడం వెరీ లక్కీ. మా టీజర్ ని సక్సెస్ చేసినందుకు అందరికీ థాంక్యూ'అన్నారు

డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ.. టీజర్ కట్ చాలా బాగుంది. అశ్విన్ వెరీ నైస్ హ్యూమన్ బీయింగ్. తనతో కలిసి వర్క్ చేయాలనే ఉంది. నిర్మాత గణపతి గారి పాజిటివ్ ఎనర్జీ నాకు చాలా నచ్చింది. అందుకే ఈవెంట్ కి వచ్చాను. మెడికల్ థ్రిల్లర్ ఎప్పుడు కూడా గ్రేట్ కాంబినేషన్. ఈ కథ కూడా నాకు అలాగే అనిపిస్తుంది. బాల్ రెడ్డి గారు అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. హరి గౌర మ్యూజిక్ చాలా బావుంది. డైరెక్టర్ కృష్ణ కి ఆల్ ద వెరీ బెస్ట్. ఏదో ఒక వావ్ ఫ్యాక్టరీ ఉంటేనే ఆడియన్స్ థియేటర్స్ కి వస్తున్నారు. ఈ సినిమాలో అలాంటి వావ్ ఫ్యాక్టర్ వుంది అనిపించింది. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. ఈ సినిమా థియేటర్స్ లో చూడడానికి ఎదురుచూస్తున్నాను. మీ అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను'అన్నారు.



హీరోయిన్ రియా మాట్లాడుతూ..అందరికీ నమస్కారం. చాలా మంచి కాన్సెప్ట్ థ్రిల్లర్ వున్న సినిమా ఇది. నిర్మాత చాలా మంచి ప్రొడక్షన్ వాల్యూస్ తో సినిమా తీశారు. ఈ సినిమాలో పని చేసిన అందరికీ థాంక్ యూ. అశ్విన్ బెస్ట్ కో స్టార్. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది'అన్నారు.

డైరెక్టర్ కృష్ణ మాట్లాడుతూ... టీజర్ ఇంత అద్భుతంగా రావడానికి కారణం హీరో అశ్విన్ బాబు గారు. నన్ను నమ్మి ట్రావెల్ చేశారు. అలాగే డీవోపీ బాల్ రెడ్డి గారు, మ్యూజిక్ హరి గౌర గారు, మా టీం అంత అద్భుతమైన వర్క్ ఇచ్చారు అందుకే ఇంత మంచి టీజర్ వచ్చింది'అన్నారు

నిర్మాత గణపతి రెడ్డి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. హిట్ దర్శకులు శైలేస్ గారికి, మ్యూజిక్ డైరెక్టర్ తమన్ గారికి థాంక్ యూ. టీజర్ చూసిన తర్వాత గూస్బంప్స్ వచ్చాయి. అశ్విన్ గారు సినిమా కోసం చాలా కష్టపడ్డారు. దర్శకుడు కృష్ణ విజువల్స్ టేకింగ్ అదరగొట్టారు. హరి గారి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమాని ఎక్కడా రాజీపడకుండా నిర్మించాం. చాలా మంచి టీంతో పని చేశాం. ఈ సినిమాకి మీ అందరి సపోర్ట్ కావాలని కోరుకుంటున్నాను.

మ్యూజిక్ డైరెక్టర్ హరి గౌర మాట్లాడుతూ.. టీజర్ సౌండ్ చాలా బావుందని అనే కాంప్లిమెంట్స్ రావడం చాలా ఆనందాన్ని ఇస్తోంది. తమన్ గారి బాటలోనూ నేను వెళ్తున్నాను. ఈ వేడుకకు ఆయన రావడం చాలా హ్యాపీగా వుంది.
నిర్మాత కేఎస్ రామారావు మాట్లాడుతూ.. టీజర్ డైనమిక్ అండ్ ఫెంటాస్టిక్ గా వున్నాయి. అశ్విన్ యాక్షన్ అద్భుతంగా చేశాడు. నిర్మాత గణపతి రెడ్డి గారి శుభాకాంక్షలు. టీజర్ చూస్తుంటే సినిమా చాలా బావుంటుందనే నమ్మకం కలిగింది. ఈ సినిమాని తప్పకుండా జనాల్లోకి వెళ్ళాలని కోరుకుంటున్నాను. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూడాలని కోరుకుంటున్నాను.'అన్నారు. కేఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. టీజర్ చాలా ఎక్సయిటింగ్ గా వుంది. అశ్విన్ బాబు, డైరెక్టర్ కృష్ణ, టీం అంతా అద్భుతంగా చేశారు. టీం అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్'అన్నారు



## 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' మేగజైన్ కవర్ పేజీపై విజయ్ దేవరకొండ

సెన్సేషనల్ హీరో విజయ్ దేవరకొండ క్రేజ్ ను హాలీవుడ్ మేగజైన్స్ సైతం క్యాప్చర్ చేస్తున్నాయి. 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' మేగజైన్ విజయ్ దేవరకొండను తన కవర్ పేజీగా పబ్లిష్ చేసింది. 'విజయ్ దేవరకొండ ది మ్యాన్ ఆన్ ఎ మిషన్' అనే టైటిల్ తో వచ్చిన ఈ మేగజైన్ ఆకట్టుకుంటోంది. 'ఆత్మవిశ్వాసం, ఆకర్షణ ఉట్టిపడే విజయ్ దేవరకొండను మేము క్యాప్చర్ చేశాం. తన కొత్త సినిమా కింగ్డమ్ తో విజయ్ ఒక లక్ష్యంతో సాగుతున్నారు..' అంటూ ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా మేగజైన్ సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొంది. తన కొత్త సినిమా "కింగ్డమ్"తో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని అలరించేందుకు విజయ్ దేవరకొండ రెడీ అవుతున్నారు. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్ టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీగా రూపొందిస్తున్నారు. ఈ సినిమా మీద పాన్ ఇండియా స్థాయిలో ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. "కింగ్డమ్" సినిమా జూలై 4వ తేదీన వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

## మే 29న వెంకటరమణ పసుపులేటి "జనం" మూవీ రీ-రిలీజ్

వీఆర్ పీ క్రియేషన్స్ పతాకంపై, పి.పద్మావతి సమర్పణలో సుమన్, అజయ్ ఘోష్, కిషోర్, వెంకటరమణ, ప్రగ్య నైనా నటించిన చిత్రం జనం. వెంకటరమణ పసుపులేటి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన "జనం" మూవీ మే 29న రీ-రిలీజ్ కాబోతుంది. రాజకీయాలను, రాజకీయ నాయకుల్ని ప్రజలు ఏ విధంగా తప్పుదోవ పట్టిస్తున్నారన్న ఘాటైన చర్చను రాజేసిన ఈ సినిమా గత ఏడాది నవంబర్ 10న థియేటర్లలో విడుదలై సంచలనం సృష్టించింది. సమాజంలోని పౌరులను పక్కదారి పట్టిస్తున్న ఘటనలను ఎత్తి చూపిస్తూ, అందరికి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో తీసిన ఈ సినిమా.. ప్రేక్షకులందరికి చేరాలనే మళ్లీ విడుదల చేస్తున్నారు.



ఈ సందర్భంగా రచన,దర్శక నిర్మాత వెంకటరమణ పసుపులేటి మాట్లాడుతూ.. "అదుపు తప్పుతున్న నేటి తరానికి అవగాహన కోసం చక్కటి సినిమా అందిస్తున్నాం. ఉత్తమ పౌరులుగా ఉండాల్సిన వారు స్మార్ట్‌ఫోన్‌కు, నాయకుల పంచే మందు, డబ్బులకు ఎలా బానిస అవుతున్నారో ఆలోచింపచేసేలా సినిమా తెరకెక్కించాము. ఒకప్పుడు సినిమాలు జనాన్ని ఆలోచింప చేసే విధంగా ఉండేవి. కంటి చూపుతో విమానం కూలటం, రక్త పాతం, హింస, బీపీలు పెరిగే సౌండ్ అర్ధం లేని సినిమాలు వేల కోట్ల కలెక్షన్స్. సమాజానికి,రేపటి తరానికిఎలాంటి నేపథ్యమో ఆలోచించండి.మీ కోసం.... ఈ నెలలో విడుదల అవుతున్నజనం సినిమా చూడండి.. ఓటీటీకి ప్లాన్ చేయడం లేదు. ఈ సినిమాకు సుమన్ గారే హీరో. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా నటించారు. ఇందులో కమర్షియల్ అంశాలు, సందేశం, సెంటిమెంట్ , థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయి. మే 29న థియేటర్లకు వెళ్లి ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అని అన్నారు.

## రామ్ పోతినేని, ఉపేంద్ర, మహేష్ బాబు పి, మైత్రి మూవీ మేకర్స్ #RAPO22 టైటిల్ 'ఆంధ్ర కింగ్ తాలూకా'- అదిరిపోయే టైటిల్ గ్లింప్స్ రిలీజ్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ మూవీ



#RAPO22తో అలరించబోతున్నారు. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి'తో సక్సెస్ అందుకున్న మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇందులో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నారు. కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఒక ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు.


రామ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, మేకర్స్ ఈ సినిమా టైటిల్‌ను అద్భుతమైన గ్లింప్స్ ద్వారా రిలీజ్ చేశారు. 2000లో ప్రారంభంలో సెట్ అయిన ఈ క్లిప్ హౌస్ ఫుల్ థియేటర్ వెలుపల అభిమానుల సందడితో ప్రారంభమవుతుంది. ఆ సమయంలో థియేటర్ యజమాని, ఆంధ్రా కింగ్ సూర్య కుమార్ లేటెస్ట్ సినిమాకు టికెట్ల కోసం వచ్చే కాల్స్‌తో బిజీగా ఉంటాడు. మొదటిగా అతను VIP రిఫరెన్స్ ఉన్నవారికి టికెట్లు కేటాయిస్తాడు. కానీ తర్వాత విసిగిపోయి ఫోన్‌ను పక్కన పెడతాడు.

అప్పుడే, రామ్ సూర్య కుమార్‌కు స్పెషల్ స్టయిల్ ని అనుసరిస్తూ, బైసికల్‌పై స్టైలిష్ ఎంట్రీ ఇస్తాడు. "ఆంధ్రా కింగ్ ఫ్యాన్స్ ' అంటూ ధైర్యంగా 50 టికెట్లు అడుగుతాడు. అతని ఆత్మవిశ్వాసాన్ని చూసి థియేటర్ యజమాని మాటలేకుండా టికెట్లు ఇస్తాడు. రామ్, ఫ్యాన్స్‌తో కలిసి సంబరంగా వేడుక చేసుకుంటాడు, తన అభిమాన హీరో భారీ కటౌట్ ముందు హీరోయిక్ పోజ్ ఇస్తాడు, పేలుతున్న పటాకులతో "ఆంధ్రా కింగ్ తాలూకా" టైటిల్ రివిల్ కావడం అదిరిపోయింది.

స్టార్ హీరో అయినప్పటికీ రామ్ ఈ ప్రత్యేక పాత్రలో ఒక గొప్ప అభిమాని పాత్రను పోషించడం విశేషం. అభిమాని పాత్రలో అతని స్టైల్, ఎమోషన్ గొప్పగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా అతను సైకిల్‌ను స్టైలిష్‌గా పార్క్ చేసే దృశ్యం ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ పాత్ర కోసం రామ్‌కు స్పెషల్ గా మేకోవర్ కూడా అయ్యారు. కథలో సూపర్‌స్టార్ కేవలం కటౌట్ రూపంలోనే కనిపించడమే కాక, ఉపేంద్రను స్క్రీన్‌పై ఐకాన్‌గా పరిచయం చేశారు.

మహేష్ బాబు పి తన స్పెషల్ హ్యూమర్ తో పాటు హృదయాన్ని హత్తుకునే కథనాన్ని అందించారు.
ఫస్ట్ డే ఫస్ట్ షోలో అభిమానులకు ఇచ్చే ప్రాధాన్యతను చూపించడంలో రైటింగ్ అదిరిపోయింది. ఇది ఓ నాస్టాల్జిక్ ఎక్స్‌పీరియన్స్, అభిమానుల మనసును తాకే ఎమోషన్ తో నిండిన జర్నీగా నిలుస్తుంది. సిద్దార్థ నూని తీసిన విజువల్స్ ప్రతి సన్నివేశానికి జీవం పోస్తాయి. వివేక్–మెర్విన్ అందించిన సంగీతం ఈ అనుభవాన్ని మరింత ఎక్సయిటింగ్ గా మార్చుతుంది. జాతీయ అవార్డు విజేత శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ లో తన నైపుణ్యాన్ని మరోసారి చూపించారు. అవినాష్ కొల్ల అందించిన ప్రొడక్షన్ డిజైన్ సినిమాకి సహజత్వాన్ని తీసుకొచ్చింది. మొత్తానికి, టైటిల్ గ్లింప్స్‌తో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఇది అభిమానుల మనసుని తాకేలా ఉండి, భావోద్వేగంతో పాటు పవర్‌ఫుల్ ఎక్స్ పీరియన్స్ అందించే చిత్రంగా ఉండబోతోంది. ఇది ప్రతి స్టార్ అభిమానికి తప్పకుండా డిలైట్ ఫుల్ ఎక్సపీరియన్స్ ని అందించబోతోంది.

## రాజ్‌తో సమంత..సతీమణి శ్యామాలి పోస్ట్ వైరల్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత వ్యాక్తిగత జీవితం గురించి రోజుకో వార్త వైరల్ అవుతూనే ఉంటోంది. ఎంతో ప్రేమించిన అక్కినేని నాగచైతన్యతో విడాకుల తర్వాత సింగిల్‌గా ఉంటుంది సమంత. నాగచైతన్య రెండో పెళ్లి చేసుకోని హ్యాపి లైఫ్ లీడ్ చేస్తున్నప్పటికి సమంత కూడా రెండో పెళ్లి చేసుకుంటే బాగుంటుందని అభిమానులు, సినీ ప్రియులు కోరుకుంటు-న్నారు. అయితే కొద్ది రోజులుగా దర్శకుడు రాజ్ నిడిమోదుతో తరచు కనిపిస్తోంది సామ్.. ఎక్కడికి వెళ్లిన సమంత పక్కన రాజ్ ఉంటున్నాడు. దీంతో ఆమె వైవాహిక జీవితం పై నెట్టింట రూమర్స్ గట్టిగానే ప్రచారం అవుతున్నాయి. అయితే రాజ్ నిడిమోరుకు ఇప్పటికే పెళ్లి అయ్యింది. ఇలాంటి టైం లో తాజాగా సమంత తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ షేర్ చేసింది. ఇందులో రాజ్‌పై సమంత వాలినట్టుగా కనిపిస్తుంది. దీంతో ఈ వార్తలు మరింత పుంజుకున్నాయి. వారి బాండింగ్ రోజు రోజుకి బలపడుతుందిగా అని కొందరు కామెంట్ చేస్తున్నారు. ఈ ఫోటో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. అయితే తాజాగా రాజ్ సతీమణి శ్యామాలి తాజాగా ఎక్స్ వేదికగా ఒక సందేశాత్మక పోస్ట్ పెట్టింది.. 'నా గురించి ఆలోచించి, విని, మాట్లాడేవారితోపాటు నన్ను కలిసి, నాతో మాట్లాడి నా గురించి రాసే వారందరికి ప్రేమ, ఆశీస్సులు పంపుతున్నా' అనే పోస్ట్ ను ఆమె షేర్ చేశారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్ గా మారింది. కొంతకాలంగా ఎలాంటి పోస్ట్ షేర్ చేయని ఆమె ఉన్నట్టుండి ఇలాంటి సందేశం ఎందుకు షేర్ చేశారా? అని, ఆమె కచ్చితంగా సమంతని ఉద్దేశించే మాట్లాడుతూంది అని కామెంట్ లు విపడుతున్నాయి.

## నా కథ సినిమాగా వస్తూ చూడాలని ఉంది: భజ్జీ

భారత క్రికెట్ చరిత్రలో అత్యంత గొప్ప బౌలర్లలో హర్భజన్ సింగ్ ఒకరు. తన స్పిన్ బౌలింగ్‌తో పాటు–, కీలక సమయాల్లో బ్యాటింగ్‌తోనూ ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించాడు. 'టర్బనేటర్'గా పిలువబడే హర్భజన్ క్రికెట్ కెరియర్ సినిమాటిక్ గా ఉంటుందని దాన్ని వెండితెరపై చూపిస్తే వర్కవుట్ అవుతుందని కొందరి ఒపీనియన్. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో భజ్జీ తన జీవిత కథ సినిమాగా వస్తే చూడాలని ఉందన్నాడు. అంతేకాకుండా తన రోల్ కు పాత్రకు న్యాయం చేయాలని భావిస్తున్న ఇద్దరు హీరోల పేర్లను వెల్లడించాడు. అందుల్లో ఒకరు విక్కీ కౌశల్ మరొకరు రణవీర్ సింగ్. తన పాత్రకు వీరైతేనే బాగుంటుందని చెబుతున్నాడు. ఇప్పటికే కపిల్ బయోపిక్ 83లో రణ్ వీర్ సింగ్ కపిల్ దేవ్ గా కనిపించాడు. బహుశా ఇదే రన్వీర్ తన పాత్ర కూడా చేస్తే బాగుంటుందని భజ్జీ భావిస్తున్నాడేమో. గతంలో రణవీర్ సింగ్ '83' చిత్రంలో కపిల్ దేవ్ పాత్రలో ఒదిగిపోయి, ఆ పాత్రను ఎంత అద్భుతంగా పోషించగలడో నిరూపించుకున్నాడు. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద పెద్దగా విజయం సాధించకపోయినా, రణవీర్ నటనకు మాత్రం ప్రశంసలు దక్కాయి. మరోవైపు, విక్కీ కౌశల్ 'ఛావా' చిత్రంలో తన పాత్రలో సీరియస్ నెస్ ను చూపించాడు. బాక్సాఫీస్ వద్ద రూ. 600 కోట్లకు పైగా వసూలు చేసాడు. హర్భజన్ సింగ్ బయోపిక్‌లో తన పాత్రను ఎవరు పోషిస్తారో, ఆ చిత్రం ఎలా రూపుదిద్దుకుంటు–ందో చూడాలి. విక్కీ కౌశల్ తన ఇంటెన్సిటీతో కాని రణవీర్ సింగ్ తన ఎనర్జీతో భజ్జీ పాత్రలో మెప్పిస్తారో లేరో చూడాలి.



## దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్‌లో ఎన్టీఆర్?

తాజా సమాచారం ప్రకారం సినీ పితామహుడిగా పరిశ్రమ కొనియాడే దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ లో నటించేందుకు తారక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ప్రచారం నడుస్తుంది. ఈ ప్రాజెక్టు వెనుక రాజమౌళి, కార్తికేయ, వరుణ్ గుప్తా ప్రమేయం కూడా ఉందని టాక్. అంతే కాదు.. ఇప్పటికే స్క్రిప్ట్ కూడా సిద్ధం కాగా, అది విన్న జూనియర్ ఎన్టీఆర్ చాలా ఎగ్జైట్ అయి ఓకే చేశారట. అయితే భారతీయ చలన చిత్ర పరిశ్రమ ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తూ రెండేళ్ల కిందటనే 'మేడ్ ఇన్ ఇండియా' అనే సినిమా అనౌన్స్ చేయగా, దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి సమర్పణలో నితిన్ కక్కర్ మూవీని తెరకెక్కించబోతున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, త్వరలో వెల్లడిస్తామని అప్పుడు చెప్పగా, ఆ తర్వాత దాని నోరు విప్పింది లేదు. కాని ఇప్పడు ఉన్నట్టుండి ఇందులో ఎన్టీఆర్ నటిస్తారని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. దాదాసాహెబ్ ఫాల్కే జీవితం చాలా పెద్దది. అలాంటి కథలను కచ్చితంగా ఇప్పటి తరానికి పరిచయం చేయాల్సిన అవసరం ఎంతైన ఉంది. అందుకే జూనియర్ ఎన్టీఆర్ లాంటి నటు-డు అయితేనే ఈ ప్రాజెక్ట్ భాగా చేయగలరు. మరి ఇండియన్ సినిమా పుట్టుక, పెరుగుదలను తెలియజేస్తూ.. సినిమాలకి బీజం ఎక్కడ పడింది, ఎదిగే క్రమంలో ఎలాంటి ఒడిదుడుకులు ఎదుర్కోవలసి వచ్చింది అనేది చిత్రంలో చూపించనున్నారట.



## కిరీటి రెడ్డి, శ్రీలీల, వారాహి చలన చిత్రం, రాధాకృష్ణ, పాన్ ఇండియా మూవీ 'జూనియర్' జూలై 18న రిలీజ్

ప్రసిద్ధ నిర్మాణ సంస్థ వారాహి చలన చిత్రం, కర్ణాటక మాజీ మంత్రి, ప్రముఖ పారిశ్రామికవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డిని "జూనియర్" అనే ఫన్, ఫ్యామిలీ, ఎమోషన్‌తో నిండిన ఎంటర్టైనర్ ద్వారా సినీ రంగంలోకి పరిచయం చేస్తోంది. రాధా కృష్ణ దర్శకత్వంలో, రజని కొర్రపాటి నిర్మించిన ఈ పాన్ ఇండియా చిత్రం ప్రోమోలకే మంచి స్పందన అందుకుంది. కిరీటి తన డైలాగ్ డెలివరీ, స్టైల్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నాడు. ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా కిరీటీకి జోడీగా కనిపించనుంది.
అలాగే జెనీలియా కీలక పాత్రలో వెండితెరకు కం బ్యాక్ ఇస్తుండగా, కన్నడ లెజెండ్ క్రేజీ స్టార్ డా. రవిచంద్ర వి కూడా ప్రధాన పాత్రలో నటిస్తున్నారు.ఈ రోజు మూవీ టీం విడుదల తేదీకి సంబంధించిన అప్‌డేట్‌ను రివిల్ చేసింది.
జూనియర్ చిత్రం ఈ ఏడాది జూలై 18న థియేటర్లలోకి రానుంది. జూనియర్ ఈ మాన్సూన్ లో కుటుంబంతో కలిసి సరదాగా, భావోద్వేగాలతో జర్నీని అదించబోతోంది. రిలీజ్ డేట్ పోస్టర్ లో ప్రధాన తారాగణం ఆనందంగా కనిపించగా, జెనీలియా మాత్రం సీరియస్ లుక్‌తో కనిపిస్తుంది.



త్వరలోనే ప్రొమోషన్స్ కిక్ స్టార్ట్ చేస్తారు.ఈ చిత్రానికి ప్రఖ్యాత సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. కె కె సెంటిల్ కుమార్ సినిమాటోగ్రఫీను అందించగా, సంగీతాన్ని దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్‌గా రవీందర్ పనిచేస్తుండగా, యాక్షన్ సీన్‌లను భారత్‌లోనే అగ్రశ్రేణి స్టంట్ మాస్టర్ పీటర్ హెయిన్ కొరియోగ్రాఫ్ చేస్తున్నారు. డైలాగ్స్‌ను కళ్యాణ్ చక్రవర్తి త్రిపురనేని రాయగా, నిరంజన్ దేవరమేనే ఎడిటర్

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756